ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-6-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 142 పేజీలు: 10+4 వెల: 6.50

37కు పెరిగిన కల్తీ మద్యం మృతులు

65% రిజర్వేషన్లు రద్దు చేసిన పాట్నా హైకోర్టు

5లో

## సింగరేణి బొగ్గు గనులను

# బొందపెట్టిన కెసిఆర్

### సన్నిహితుల సంస్థల కోసం గనుల వేలంలో పాల్గొనని మాజీ సిఎం

### అరబిందోకు కోయగూడెం, ప్రతిమకు సత్తుపల్లి అప్పగించారు

### ఆధారాలతో కేసీఆర్ కుట్రను నిరూపిస్తా

### మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల



ఖమ్మంలో గురువారం మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సింగరేణి సంస్థను బొందపెట్టిందే కేసీఆర్ అని డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క అన్నారు. తనకు సన్నిహితుల సంస్థలకు బొగ్గు గనులను అప్పగించేందుకే వేలంపాటలో పాల్గొనలేదని విమర్శించారు. లిక్కర్ స్కామ్‌లో ఉన్న అరబిందో కంపెనీకి చెందిన ఆరో మైనింగ్ సంస్థకు కోయగూడెం ఓపెన్‌కాస్ట్‌ను ప్రతిమ గ్రూప్‌కు చెందిన శ్రీ అవంతిక కాంట్రాక్టర్స్ సంస్థకు సత్తుపల్లి మూడో బ్లాక్ దక్కించుకునేందుకు కేసీఆర్ పరోక్షంగా సహకరించారని ఆరోపించారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్‌లో మంత్రితుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ2015 ఫిబ్రవరిలో >>2

## బొగ్గు బ్లాకులు

# నేడు వేలం



### పాల్గొననున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు

### బెల్లంపల్లిలోని శ్రావణపల్లి గని వేలానికి సిద్ధం

### సింగరేణి చరిత్రలో కీలక పరిణామం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాక్‌లను బహిరంగ వేలం వేయడానికి సిద్ధమైంది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన జి.కిషన్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో గనులు వేలం విషయంలో బొగ్గు గనుల శాఖ ఒక కీలక ప్రకటన చేసింది. వాణిజ్య అవసరాల కోసం ఉద్దేశించిన బొగ్గు గనుల వేలం కేంద్రం నిర్వహిస్తుంది. మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో పదో రౌండ్ కమర్షియల్ బొగ్గు గనుల వేలాన్ని నిర్వహిస్తారని తెలిపింది. అందులో 62బొగ్గు గనులను అమ్మకానికి పెడుతున్నట్లు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. శుక్రవారం >>2



### లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా

# మెహతాబ్

### నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,జూన్ 20:** లోక్‌సభ తాత్కాలిక స్పీకర్‌గా ఒడిశాకు చెందిన సీనియర్ పార్లమెంటు సభ్యుడు భర్తృహరి మెహతాబ్ నియమితులయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మెహతాబ్‌ను ప్రొటెమ్‌స్పీకర్‌గా నిమమిస్తున్నట్లు నోటిఫికేషన్ జారీచేయడం, ఆ తర్వాత మెహతాబ్‌తో ప్రొటెమ్ స్పీకర్‌గా ప్రమాణం చేయించారు. 18వ లోక్‌సభలో కొత్తగా ఎన్నికయిన పార్లమెంటు సభ్యులతో మెహతాబ్‌ప్రమాణం చేయిస్తారు. అనంతరం జరిగే స్పీకర్, డిప్యూటి స్పీకర్ ఎన్నికలకూడా ఆయన పర్యవేక్షణలోనే జరుగుతాయి. ఈనెల 24నుంచి జులై 3వరకూ జరిగే ప్రత్యేక సమావేశాలు ఆయనఅధ్యక్షతనే జరుగుతాయని అంచనా. >>2

హజ్ యాత్రలో 90 మంది భారతీయులు మృతి 5లో

### కేజ్రీవాల్‌కు

# బెయిలు



### లిక్కర్‌స్కామ్‌లో ఢిల్లీ సిఎంకు లక్ష పూచీకత్తుతో బెయిలిచ్చిన ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ, జూన్ 20:** మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ వెకేషన్ కోర్టు బెయిల్ మంజూరుచేసింది. కేజ్రీవాల్ తరపున వాదనలు వినిపించిన న్యాయవాది ఈడీ ఈ కేసులో ఆయన దోషి అని చెప్పేందుకు ఎటువంటి ఆధారాలను చూపించలేక పోయిందని తెలిపారు. కేజ్రీవాల్‌కు బెయిల్‌మంజూరు కావడంతో ఆప్‌శ్రేణుల్లో భారీ ఎత్తున సంబరాలు పెరిగాయి. శుక్రవారం ఆయన బెయిల్ ఉత్తర్వులు అందాక జైలునుంచి విడుదలవుతారు. లక్షరూపాయలు పూచీకత్తుతో బెయిల్ మంజూరుచేస్తున్నట్లు కోర్టు న్యాయమూర్తిప్రకటించారు. ఈ మొత్తంకేసులో ఈడీ ఆమ్ ఆద్మీపార్టీ చీఫ్‌ను కేంద్రంగా చేసుకుని కేసులో ఇరికించిందని, అందులోనూ ఈ కేసులో అప్రూవర్లుగా మారిన నిందితుల వాంగ్మూలాలను ఆధారంగాచేసుని ఈడీ ఈకేసును ముందుకు నడిపిందని కేజ్రీవాల్ న్యాయవాది ఆరోపించారు. ముందు నిందితులుగా నమోదయిన వ్యక్తులు తర్వాత అప్రూవర్లుగా మారి సాక్ష్యాలు చెప్పినంత మాత్రాను వారు సాధుపుంగవులు కాలేరని వాదించారు. ఎవరినైతే అరెస్టుచేసారో వారంతా అప్రూవర్లుగా మారితే వారికి బెయిల్ వస్తుందన్న ఆశలు చూపించి కేజ్రీవాల్ పేరును ఛార్జిషీటులో చేర్చారని కేజ్రీవాల్ న్యాయవాది వాదనలు వినిపించారు. అంతేకాకుండా ఈకేసునుంచి వారికి విముక్తి లభిస్తుందన్న హామీ కూడా ఇచ్చారన్నారు. వాదనలు విన్న తర్వాత కోర్టు బెయిల్ తీర్పును రిజర్వుచేసింది. చివరకు గురువారం రాత్రి ఎనిమిది గంటలప్రాంతంలో బెయిల్‌మంజూరుచేస్తున్నట్లు న్యాయమూర్తి నియాయ్ బిందు ప్రకటించారు. కొంతమంది >>2

# 'కారు' దిగుతారా!



### 10 మంది ఎమ్మెల్సీల రహస్య భేటీ

### మండలిలో ఆసక్తికర పరిణామాలు!

### బిఆర్ఎస్ ఎమ్మెల్సీలను లాగేందుకు కాంగ్రెస్, బిజెపి యత్నాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్20:** అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమిపాలైన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాష్ట్రంలో శాసనమండలిలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకోనున్నాయి. ప్రతిపక్ష బిఆర్ఎస్‌కు పెద్దల సభలో తిరుగులేని మెజారిటీ ఉన్నప్పటికీ ఆ పార్టీలో నుంచి 10 మంది బయటకు వచ్చే అవకాశం ఉంది. దాదాపు 10 మంది ఎమ్మెల్సీలు కారు దిగేందుకు రెడీ అయిపోయారని తెలుస్తోంది. ఇటీవలే గచ్చిబౌలిలోని ఓ ఎమ్మెల్సీ నివాసంలో రహస్యంగా భేటీ అయినట్లు తెలుస్తోంది.అనంతరం సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఓ విందుకు అంతా కలిసి హాజరయ్యారని ప్రచారం జరుగుతోంది. భేటీలో కీలక అంశాలపై మాట్లాడుకున్న ఎమ్మెల్సీలు పనులు కావాలన్నా, ఎమ్మెల్సీ పదవి రెన్యూవల్ కావాలన్నా పార్టీ మారాల్సిందేనని ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. రంగారెడ్డి జిల్లా నుంచి ఇద్దరు, హైదరాబాద్ నుంచి ముగ్గురు, వరంగల్ జిల్లా నుంచి ముగ్గురు, కరీంనగర్ నుంచి ఒకరితో పాటు మండలి చైర్మన్ కూడా కాంగ్రెస్‌లో చేరడం దాదాపుగా ఖాయమైందని తెలుస్తోంది. ఓ ఎమ్మెల్సీ నివాసంలో రహస్య భేటీకి హాజరైన వారంతా ఒకరితో ఒకరు తమ బాధలను చెప్పుకొన్నట్లు సమాచారం. రోజు రోజుకూ బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి దిగజారుతోందని, పార్టీ మనుగడ ఇబ్బందిగా మారుతోందని వారు మాట్లాడుకున్నట్లు సమాచారం. రోజుకో కుంభకోణం బయటికి వస్తుండటంతో బిఆర్ఎస్ నేతలు టెన్షన్‌లో పడ్డారు. ఈ నేపథ్యంలో పనులు జరగాలన్నా, పదవులు రెన్యూవల్ కావాలన్నా, పార్టీ మారడమే ఏకైక మార్గమనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. బిజెపి కూడా తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నట్లు సమాచారం.ఆ పార్టీ ముఖ్యనేతలు కొంత మంది బిఆర్ఎస్ ఎమ్మెల్సీలను సంప్రదించినట్లు తెలిసింది. కాంగ్రెస్‌లోకి పోతే పదవులు వచ్చే అవకాశం లేదని బిజెపిలోకి వస్తే భవిష్యత్ ఉంటుందని చెబుతున్నట్లు సమాచారం. వీటన్నింటి నేపథ్యంలో మండలి రాజకీయం ఆసక్తిగా మారే అవకాశం ఉంది. వచ్చే నెలలో బడ్జెట్ సమావేశాలు >>2

### మళ్లీ కదిలిన జగన్

# ఆస్తుల కేసు

### చార్జిషీట్ల వారీగా పునర్విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్20:** జగన్ అక్రమాస్తుల కేసులపై సిబిఐ కోర్టులో విచారణ మళ్లీ మొదటికొచ్చింది. డిశ్చార్జి పిటీషన్లపై వాదనలు పూర్తికాగా తీర్పు వెలువరించాల్సి ఉండగా సిబిఐ కోర్టు న్యాయమూర్తి బదిలీ అయ్యి వెళ్లిపోయారు. దీంతో డిశ్చార్జ్ పిటిషన్ల విచారణ మళ్లీ మొదటికి వచ్చింది. చార్జిషీట్ల వారిగే డిశ్చార్జి పిటీషన్లపై సిబిఐ కోర్టు శుక్రవారం నుంచి విచారణ జరుపనుంది. సిబిఐ,ఈడీ కేసుల్లో జగన్ సహా 130 పిటీషన్లు పదేళ్లుగా విచారణ కొనసాగుతోంది. సిబిఐ కోర్టులో పెండింగ్‌లో ఉన్న డిశ్చార్జి పిటీషన్లను పరిష్కరించేందుకు గతంలో గడువు విధించినా ప్రయోజనం లేకపోయింది. వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో పెండింగ్‌లో ఉన్న 130కు పైగా డిశ్చార్జి పిటీషన్లపై వాదనలు పూర్తి అయినా తీర్పు వెలువడలేదు. తీర్పు వెలువరించాల్సిన సమయంలో సిబిఐ కోర్టు న్యాయమూర్తి బదిలీ అయ్యారు. దీంతో డిశ్చార్జి పిటీషన్లపై విచారణ మళ్లీ మొదటికి వచ్చింది. గత ఏడాది నవంబరు నుంచి ఒక్కదానిలోనూ తీర్పు వెలువడలేదు. మరోవైపు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణఎందుకు జాప్యం అవుతోందంటూ గతంలో సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ క్రమంలో విచారణ ఎందుకు జాప్యం అవుతుందో కారణాలు చెప్పాలని సిబిఐని ఆదేశించింది. నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది. రాజకీయ కారణాలతో ట్రయల్ ఆలస్యం కాకూడదని >>2



గురువారం ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థిసంఘ నాయకులు

# 'నీట్' మంటలు

### ఢిల్లీ, మరికొన్ని రాష్ట్రాల్లో విద్యార్థుల నిరసన ప్రదర్శనలు

### మంత్రుల ఇళ్లు ముట్టడి

**న్యూఢిల్లీ, జూన్ 20:** నీట్‌పరీక్షల్లో అవకతవకలు బయటపడటం, యుసిజి నెట్ రద్దుకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలునిర్వహించాయి. విద్యామంత్రిత్వశాఖ కార్యాలయం వద్ద, మంత్రి ధర్మేంద్రప్రధాన్‌నివాసం వద్ద కూడా వివిధ వర్సిటీలకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలుచేస్తూ నిరసనప్రదర్శనలు నిర్వహించారు. దీనితో సుమారు 25 మందికిపైగా విద్యార్థినాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విద్యాశాఖ కార్యాలయంవద్ద ధర్నాకు దిగిన విద్యార్థుల్లో ఎక్కువ మందిని అదుపులోకి తీసుకున్నారు. సిపిఎం ఆధ్వర్యంలోని ఎస్ఎఫ్ఐ, సిపిఐ పరిధిలోని ఎఐఎస్ఎఫ్, ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్,డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఫ్రంట్, క్రాంతికారియువన సంఘటన్, కాంగ్రెస్ అనుబంధంగా ఉన్న ఎన్ఎస్‌యుఐ సంఘాల విద్యార్థులు ఈనిరసనల్లో పాల్గొన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై నిషేధం విధించాలని వీరంతా డిమాండ్‌చేస్తూ పేపర్‌లీక్‌పై దర్యాప్తుచేయాలని పట్టుబట్టారు. ముందురోజే యుజిసి నెట్‌ను రద్దుచేసిన విద్యాశాఖ ఈ పరీక్షల్లో అనేక లోపాలున్నట్లు గుర్తించామని ప్రకటించింది. అదేవిధంగా నీట్ పరీక్షలను కూడా మళ్లీ నిర్వహించాలని అభ్యర్థులు డిమాండ్‌చేస్తున్నారు. పేపర్ లీకేజితో యుజిసినెట్ పరీక్ష రద్దుచేసారు.ఎన్‌టిఎ విద్యార్థుల విలువైన సమయాన్ని మరోసారి ఛిద్రంచేసిందన్నారు. జెఎన్‌యులోని ఎఐఎస్ఎ యూనిట్ మాట్లాడుతూ అసలు ఎన్టీయేనే రద్దుచేయాలని డిమాండ్‌చేసారు. మహిళా విద్యార్థులపైనా చేయిచేసుకున్న పోలీసులు వారిని హేళన చేసారని ఎస్ఎఫ్ఐ ఆరోపించింది. అవకతవకలకు పాల్పడిన ఎన్టీయేపై చర్యలు తీసుకోవాల్సిందిపోయి అనేకమంది >>2



# సింగరేణి మెడపై కేంద్రం కత్తి

### ఆ కత్తికి సానబెడుతున్న కాంగ్రెస్

### బొగ్గు గనుల వేలం పాటను ఉపసంహరించుకోవాలి: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్20:** సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా... ఉద్దేశపూర్వకంగా కుట్ర జరుగుతోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి మెడపై కేంద్రం కత్తి పెట్టిందని, కేంద్రం పెట్టిన కత్తికి కాంగ్రెస్ సానబెడుతోందన్నారు. వేలం పాటను ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నామని, 16ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రంలో నిర్ణయాత్మకంగా ఉంటామని కెసిఆర్ చెబితే... వాటితో ఏం చేస్తారని సిఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. 16 ఎంపీ సీట్లు వచ్చిన టిడిపి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో బిజెపి,కాంగ్రెస్‌కు చెరో 8 సీట్లు ఉన్నాయి. బొగ్గు గనుల వేలం పెట్టవద్దని 2021, డిసెంబర్8న కేంద్రానికి నాటి సిఎం లేఖ రాశారని గుర్తుచేశారు. నాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డిసెంబర్ 11,2021... ప్రధానికి లేఖ రాశారని, నాలుగు బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలని కోరారని, కానీ ఇవాళ బొగ్గు గనుల వేలంలో పాల్గొంటామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చేత చెప్పించారని కెటిఆర్ గుర్తుచేశారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బొగ్గు మంత్రిత్వ శాఖ ద్వారా ఏ టెండర్,వేలం లేకుండా ఒడిశాలో రెండు గనులను వేలం లేకుండా నైవేలీ లిగ్నైట్‌కు అప్పగించారు. అలాగే గుజరాత్‌లో రెండు ప్రభుత్వ రంగ సంస్థలకు 2015లో వేలం >>2



# నేడు యోగా డే

### దాల్ సరస్సు వద్ద యోగాలో పాల్గొననున్న ప్రధాని మోడీ

**శ్రీనగర్, జూన్ 20:** ప్రపంచ యోగా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్రమోడీ జమ్ముకాశ్మీర్‌లోని దాల్ సరస్సు ఒడ్డున ఈసారి యోగా కార్యక్రమంలో పాల్గొంటారు. సుమారు నాలుగువేలమందికిపైగా ఈ యోగా కార్యక్రమంలో పాల్గొంటారని అధికారులు చెపుతున్నారు. జమ్ముకాశ్మీర్‌లోని షేర్ ఇ కాశ్మీర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (ఎస్‌కె ఐసిసి)లో కూడా ఈ కార్యక్రమం ఏర్పాటుచేసారు. మనకోసం, మనసమాజం కోసం యోగా అన్న థీమ్‌తో ఈసారి యోగా డేను నిర్వహిస్తున్నారు. ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్‌జాదవ్ ప్రతి గ్రామ్ ప్రధాన్‌కు లేఖరాస్తూ క్షేత్రస్థాయిలోప్రపంచ యోగా కార్యక్రమంలో పాల్గొనేలాచేసి యోగా పట్ల వారిలో అవగాహణ పెంచాలన్నారు. నగరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తుండటంతో శ్రీనగర్ యంత్రాంగం మొత్తం అప్రమత్తం అయింది. లెఫ్టినెంట్ గవర్నర్ >>2

# సెల్యూట్.. తెలంగాణ

### కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కి స్వాగతం పలుకుతూ బిజెపి శ్రేణుల భారీర్యాలీ

### తరలి వచ్చిన వేలాది అభిమానులు, కార్యకర్తలు



గురువారం హైదరాబాద్‌లో అభిమానులకు అభివాదం చేస్తున్న కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్

**హైదరాబాద్ (బేగంపేట), జూన్ 20,ప్రభాతవార్త:** కేంద్ర మంత్రులుగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన గంగాపురం కిషన్ రెడ్డి,బండి సంజయ్‌కు మార్‌లకు సెల్యూట్ తెలంగాణా పేరుతో స్వాగత ర్యాలీని ఏర్పాటు చేసారు. ఈ ర్యాలీ గురువారం సాయంత్రం గం6.03లకు బేగంపేట విమానాశ్రయం నుంచి భారీ కార్యకర్తల ర్యాలీ నడుమ నాంపల్లి లోని బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయం వరకు బయలుదేరారు.ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయలు దేరిన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి గం 5.28నిలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు.విమానాశ్రయంలో కిషన్ రెడ్డికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,కిషన్ రెడ్డి సతీమణి కావ్యాకిషన్ రెడ్డి,ఓబీసీ నేషనల్ ప్రశిడెంట్,ఎంపీ రాజ్యసభ డా.కె.లక్ష్మణ్,ప్రేమేందర్,కాశం వెంకటేశ్వర్లు,చింతల రామచంద్రరెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు.ఈ ర్యాలీలో పాల్గొనేందుకు బీజేపీ నేతల కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.కేంద్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రెండు రోజుల క్రితం బండి సంజయ్ కుమార్ హైదరాబాద్‌కు వచ్చారు.కాసేపటి క్రితం కిషన్ రెడ్డి ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ వచ్చారు.బండి సంజయ్ కుమార్ కరీంనగర్ నుంచి బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు.అనంతరం బీజేపీ >>2




గురువారం రాష్ట్రపతిభవన్‌లోని మిట్టి కేఫ్‌లో దివ్యాంగులతో కలిసి కేక్ కట్‌చేసి తన పుట్టిన రోజు వేడుకను జరుపుకొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# ‘కారు’ దిగుతారా!

>> జరగనున్నాయి. ఈలోగా ఎమ్మెల్సీలకు సంబంధించి కొన్ని కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ సెషన్‌కు ముందే పార్టీ మారాలని పది మంది ఎమ్మెల్సీలు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. వీళ్లలో టెన్యూర్ పూర్తయ్యే వాళ్లు ఉన్నారని,రెన్యూవల్ కోసమే పార్టీ మారబోతున్నారని సమాచారం. మొత్తంగా అసెంబ్లీ సెషన్ కంటే ముందు పలువురు ఎమ్మెల్సీలు కొత్త కండువా కప్పుకోనున్నారని సమాచారం. మొత్తం 40 మంది సభ్యులున్న మండలిలో కాంగ్రెస్ పార్టీ బలం నాలుగు మాత్రమే, బిఆర్‌ఎస్‌కు చెందిన దామోదర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి రావడంతో ఆ సంఖ్య ఆరు అవుతుంది. ఆ ఇద్దరిపై బిఆర్‌ఎస్ ఇప్పటికే అనర్హతా పిటీషన్ కూడా దాఖలు చేసింది. బిఆర్‌ఎస్‌కు పెద్దల సభలో అధికారికంగా 30 మంది సభ్యులు ఉన్నారు. అందులో ఇద్దరు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారు. దీంతో బిఆర్‌ఎస్ సభ్యుల సంఖ్య 28కి చేరుతుంది. నామినేటెడ్ కోటాలో రెండు ఖాళీలు ఉన్నాయి. కాంగ్రెస్ తక్కువ మంది సభ్యులు ఉండటంతో బిఆర్‌ఎస్‌కు తిరుగులేని మెజారిటీ ఉండటం అధికార పార్టీ ఇబ్బందికర పరిస్థితులే. మొదటి సమావేశాల్లో కొంత మేర ఈ దిశగా సంకేతాలు వెలువడ్డాయి. గవర్నర్ ప్రసంగానికి సవరణలు చేయాలని కోరుతూ బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ సవరణ తీర్మానాన్ని కూడా ప్రతిపాదించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి సమాధానం ఇచ్చిన తర్వాత ఆ విషయమై సభలో కొంత సేపు చర్చ కూడా జరిగింది. అయితే, మొదటి సమావేశం కావున ప్రభుత్వానికి సహకరిస్తామంటూ తీర్మానంపై ఓటింగ్‌కు పట్టుబడలేదు. దీంతో అప్పటికి ఆ వ్యవహారం రద్దు సద్దు మణిగింది. అటు కౌన్సిల్‌ను ఉద్దేశించి, ఎమ్మెల్సీలను ఉద్దేశించి సిఎం మీడియాలో చేసిన వ్యాఖ్యలపై బిఆర్‌ఎస్ సభ్యులు హక్కుల ఉల్లంఘన కింద ఫిర్యాదు కూడా చేశారు. కాగా, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జరిగిన పరిణామాలు కాంగ్రెస్ పార్టీకి కలిసివచ్చాయని చెప్పుకోవచ్చు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా బహిరంగంగానే బిఆర్‌ఎస్ నాయకత్వం, కెసిఆర్ తీరును కూడా తప్పుపట్టారు. దీంతో బిఆర్‌ఎస్‌కు గుత్తా కుటుంబానికి మధ్య సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. ఈ పరిణామాల నేపథ్యంలో గుత్తా సుఖేందర్‌రెడ్డిపై అవిశ్వాసం పెట్టాలన్న చర్చ బిఆర్‌ఎస్‌లో ప్రారంభమైంది. అయితే అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనలపై ఎమ్మెల్సీలు భిన్నంగా స్పందించినట్లు తెలిసింది. తీర్మానం పెట్టగానే కాంగ్రెస్ పార్టీ కొంతమంది ఎమ్మెల్సీలను చేర్చుకోవచ్చని ప్రచారం జరుగుతోంది. అవిశ్వాస తీర్మాన చర్చ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే 10 మంది బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నద్ధమయ్యారని సమాచారం.

## ‘నీట్’ మంటలు

>> విద్యార్థులపై దాడులుచేస్తున్నారని, జెఎన్‌యు ఎస్‌యు ప్రతినిధులు ఆరోపించారు. నిరసనప్రదర్శనకు ముందు అనుమతులు తీసుకోలేదని, హైసెక్యూరిటీ ప్రాంతంలోసెక్షన్ 144 అమలులో ఉంటుందని పోలీసులు ప్రకటించారు. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్రప్రదాన్ వెంటే రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. మంత్రి నివాసం ముందు ధర్నాచేస్తున్న ఎన్ఎస్‌యుఐ విద్యార్థులు అనేకమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా మెహతాబ్

>> ఒడిశాలోని కటక్ నియోజక వర్గంనుంచి వరుసగా ఏడుసార్లు మెహతాబ్ ఎంపిగా ఎన్నికయ్యారు. కొత్త లోక్‌సభలో సభ్యుల ప్రమాణం చేయించేందుకు మెహతాబ్‌కు సహకరించేందుకు ఛైర్‌పర్సన్ల ప్యానల్‌ను కూడా నియమించారు. కాంగ్రెస్‌నేత కె.సురేష్, డిఎంకె నేత టిఆర్‌బాలు, బిజెపి సభ్యులు రాధామోహన్‌సింగ్, ఫగ్గన్‌సింగ్‌కులస్తే, టిఎంసి నేత సుదీప్‌బందోపాధ్యాయ్‌లు నియమితులయ్యారు.
మెహతాబ్ బిజుజనతాదళ్‌ను వీడి లోక్‌సభ ఎన్నికలకు ముందే బిజెపిలో చేరి పోటీచేసి మళ్లీగెలిచారు. బిజెడిలో సుదీర్ఘకాలం కొనసాగిన భర్తృహరి ఏడుసార్లు పార్లమెంటుసభ్యునిగా లోక్‌సభలో వ్యవహరించారు. సీనియర్ పార్లమెంటేరియన్ కావడం ఇటీవలే ఒడిశాలో బిజెపి మంచి ఫలితాలు సాధించి ప్రభుత్వం ఏర్పాటుచేయడం వంటి పరిణామాలక్రమంలో మెహతాబ్‌ను ప్రొటెం స్పీకర్‌గా ఎంపికచేయడం కూడా ఆ రాష్ట్రానికిప్రాధాన్యతనిచ్చినట్లు కనిపిస్తోంది. కాగా లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ఈనెల 26వ తేదీ జరుగుతుంది.
కొత్తగా ఎన్నికయిన సభ్యులు 24,25 తేదీల్లో ప్రమాణంచేస్తారు. ప్రొటెమ్‌స్పీకర్‌గా మెహతాబ్ నియామకం జరిగినట్లు పార్లమెంటు వ్యవహారాల మంత్రి కిరణ్‌రిజిజు వెల్లడించారు.

## జగన్ ఆస్తుల కేసు

>> ధర్మాసనం పేర్కొంది. అయితే ఆ సమయంలో ట్రయల్ సవ్యంగానే జరుగుతోందని ధర్మాసనానికి సిబిఐ తెలిపింది. సవ్యంగా జరుగుతుందని చెప్పడం కాదని, అఫిడవిట్ ఎందుకు ఫైల్ చేయలేదో చెప్పాలని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసుల్లో నిందితులుగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి,విజయసాయిరెడ్డి, ధర్మాన ప్రసాదరావు, మోపిదేవి వెంకటరమణ, గీతారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఐఎఎస్ శ్రీలక్ష్మీ, మాజీ ఐఎఎస్ అధికారులు మన్మోహన్‌సింగ్,బిపి ఆచార్య, శామ్యూల్, జి.వెంకట్రామిరెడ్డి పలువురు పారిశ్రామిక వేత్తలు దాదాపు 130కు పైగా డిశ్చార్జి పిటీషన్లను దాఖలు చేశారు. 2013వ సంవత్సరం నుంచి దాఖలైన డిశ్చార్జి పిటీషన్లపై విచారణ ఇప్పటి వరకు పూర్తి కాలేదు.

# గనులను బొందపెట్టిన కెసిఆర్

>> కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం మైన్స్ అండ్ మినరల్స్ యాక్ట్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) 1957 చట్టాన్ని సవరణ చేస్తూ, బొగ్గు గనులను ఏ సంస్థకి కేటాయించకుండా వేలం వేసే విధానాన్ని తీసుకువచ్చినప్పుడు బీఆర్‌ఎస్ ఎంపీలు ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. చట్టాన్ని చేసింది బీజేపి అయితే దానికి బీఆర్‌ఎస్ మద్దతు పలికి ఇప్పుడు మాత్రం కాంగ్రెస్‌కు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో గనుల వేలంలో సింగరేణి పాల్గొనకుండా కుట్రపూరితంగా అడ్డుకున్నది కూడా కేసీఆర్ అని అన్నారు. 2021 అక్టోబర్ 29న సింగరేణి బోర్డు సమావేశమై బొగ్గు గనుల వేలంలో పాల్గొనాలని నిర్ణయం తీసుకుంటే, 2021 నవంబర్ 5న కోర్ కమిటీ సమావేశమై అప్పటి సీఎం కేసీఆర్ ఆదేశాలతో గోదావరి తీరంలోని బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొనవద్దని నిర్ణయం చేశారు. కేసీఆర్ కుట్ర కారణంగా అత్యంత అనుభవం కలిగి, సామర్థ్యం ఉన్న సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోవడంతో కోయగూడెంను ఆరో మైనింగ్ కంపెనీ, సత్తుపల్లి బ్లాక్‌ను ప్రతిమ గ్రూపునకు చెందిన కంపెనీ దక్కించుకున్నాయి. రాష్ట్రంలో గనుల వేలంలో సింగరేణిని పాల్గొనవద్దని చెప్పిన కేసీఆర్, ఆ తర్వాత ఒడిశాలోని బంపీ బ్లాక్ వేలంలో పాల్గొనాలని పంపారని భట్టి విక్రమార్క చెప్పారు. పదేళ్లు సింగరేణిని సర్వనాశనం చేసి ఇప్పుడు దొంగే దొంగ అని అరిచినట్టుగా బీఆర్‌ఎస్ వ్యవహారం ఉందన్నారు. కేసీఆర్, కేటీఆర్ గానీ ఇంకెవరైనా దీనిపై మాట్లాడడానికి వస్తే ఆధారాలతో సహా ఈ కుట్రలను నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని భట్టి సవాల్ చేశారు. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే తాటతీస్తారని హెచ్చరించారు. రాష్ట్రంలో 40చోట్ల బొగ్గు ఉత్పత్తి జరుగుతుంటే 2032 నాటికి 22బొగ్గు గనుల్లో మూసివేతకు గురవుతాయని భట్టి చెప్పారు. అప్పుడు కూడా బొగ్గు ఉత్పత్తి సజావుగా జరగాలన్నా, సింగరేణి సంస్థ కేవలం చరిత్రగా మిగిలిపోకుండా ఉండాలన్నా కొత్త గనులు కావాల్సిందేనన్నారు. సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వానికి 51శాతం, కేంద్రానికి 49శాతం వాటా ఉన్నందున వేలంతో సంబంధం లేకుండా బొగ్గు గనులను కేటాయించాలని భట్టి డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తెలంగాణపై ఏ మాత్రం ప్రేమ, చిత్తశుద్ధి ఉన్నా గనులశాఖ మంత్రిగా ఒడిశాలోని నైనీ బ్లాక్ తరహాలోనే రాష్ట్రంలోని శ్రావణపల్లి బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ఏడాది మార్చిలో అప్పటి కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషిని కలిసి ఇదే విషయంపై ప్రభుత్వం తరపున లేఖను ఇచ్చామని తెలిపారు. ఇప్పుడు కూడా రాష్ట్రంలోని అన్ని పార్టీల ప్రతినిధులతో కలిసి ప్రధాని మోడీని కలిసేందుకు సిద్ధమని చెప్పారు. దీనిపై బీఆర్‌ఎస్ కూడా ముందుకు రావాలన్నారు. ఇక అలాట్ చేసిన టైమ్ దాటిపోవడంతో కోయగూడెం బ్లాక్‌ను ఆరో మైనింగ్ కంపెనీ, సత్తుపల్లి మూడో బ్లాక్‌ను అవంతిక కాంట్రాక్టర్స్ కంపెనీలు లీజును కోల్పోయే పరిస్థితి వచ్చిందని భట్టి చెప్పారు. ఈ రెండు కంపెనీలు వేసిన బిడ్ కంటే 0.5శాతం అదనంగా చెల్లించి గనులను తీసుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, స్విస్ ఛాలెంజ్ పద్ధతిలో వాటిని సింగరేణికి అప్పగించాలని భట్టి కోరారు. భవిష్యత్‌లో కూడా గోదావరి తీరంలోని గనులన్నీ సింగరేణికి కేటాయించేలా ప్రధాని నరేంద్రమోడీని ఒప్పించేందుకు ప్రభుత్వం తరపున వచ్చే అఖిలపక్షానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమయం ఇప్పించాలని కోరతామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రులు, అఖిలపక్ష ప్రతినిధులు ఢిల్లీ వెళ్తామన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, ఎలాంటి భేషజాలకు పోబోమని భట్టి తెలిపారు. తెలంగాణకి చెందిన మనిషిగా కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రి కనుక రాష్ట్ర ప్రయోజనాల కోసం చొరవ తీసుకోవాలన్నారు. సత్తుపల్లి కోయగూడెంతో పాటు శ్రావణపల్లి బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వెలుగులు నింపిన సంస్థగా తలమానికంగా నిలిచిన సింగరేణి సంస్థను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. 2016 ఒరిస్సాలోని నైనీ బ్లాక్‌ను ఎటువంటి వేలం పాట లేకుండా సింగరేణికి కేటాయించారని, అలాగే తెలంగాణలోని గనులను కూడా సింగరేణికి కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మట్టా రాగమయి, బాలాజీ నాయక్, కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ పాల్గొన్నారు.



యోగా డే ముందస్తు కార్యక్రమంలో భాగంగా గురువారం ముంబయిలో యోగా సాధన చేస్తున్న ఎన్‌సిసి కేడెట్లు

# బొగ్గు బ్లాకులు నేడు వేలం

>> హైదరాబాద్‌లో జరిగే ఈ (అ్రాజు) బహిరంగ వేలంలోనే తెలంగాణ రాష్ట్రంలోని బెల్లంపల్లి డివిజన్‌లోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను కూడా అదే జాబితాలో చేర్చడం గమనార్హం. దేశీయ బొగ్గు ఉత్పత్తిని పెంచడానికి పారదర్శకత, పోటీ తత్వాన్ని పెంపొందించడం, స్థిరత్వాన్ని సాధించడం, ఇంధన భద్రతకు భరోసా ఇచ్చే లక్ష్యంగా దేశంలోని బొగ్గు బ్లాక్‌లను వేలం వేస్తున్నట్లు కేంద్ర మంత్రిత్వ శాఖ చెబుతుంది. ఈ లక్ష్యంతో పదవ విడత వాణిజ్య గనుల వేలం నిర్వహించడానికి సర్వం సిద్ధం చేస్తుందని చెప్పవచ్చు. అధునాతన బొగ్గు పాలసీలలో అమ్మకం వినియోగించడానికి సంబంధించిన పరిమితులను కేంద్రం తొలగించింది. దీంతో ఎవరైనా వేలంలో పాల్గొన వచ్చు. ఖనిజ చట్టాల్లో బొగ్గు రంగానికి స్వేచ్ఛ కలిగిస్తుందని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయ పడుతుంది. ఈ సవరణల ద్వారా అమ్మకం వినియోగంలో ప్రభుత్వం ప్రైవేట్ రంగ సంస్థలకు సమానమైన అవకాశాలు, ప్రయోజనాలు కలుగుతాయని కేంద్ర నమ్మకం. ఇదే సమయంలో బొగ్గు గనుల నిర్వహణలో పారదర్శకత కోసం సంబంధిత మంత్రిత్వ బొగ్గు ఉత్పత్తిలో వృద్ధి సాధిస్తుందని కూడా కేంద్రం భావిస్తుంది. తొలిసారి వేలంలో పాల్గొంటున్న సింగరేణి సంస్థ... రాష్ట్రంలో ఇప్పటికీ ఖమ్మం జిల్లా కోయగూడెం బొగ్గు బ్లాక్ వేలం జరిగినప్పుడు సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనలేదు. ఫలితంగా దాదాపు 20 మిలియన్ టన్నుల బొగ్గు కోల్పోయింది. దరిమిలా శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ వేలం ద్వారా దక్కించుకొని, దాదాపుగా 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడానికి అవకాశం పొందాలని సింగరేణి కాలరీస్ సంస్థ ఆరాట పడుతుంది.

# సెల్యూట్.. తెలంగాణ

>> రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రులు బండి సంజయ్‌కుమార్,కిషన్ రెడ్డిలకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు.కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి రాష్ట్రానికి వచ్చిన బండి సంజయ్‌కుమార్‌ను బుధవారం పార్టీ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.కేంద్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించి మొదటి సారిగా రాష్ట్రానికి చేరుకున్న కేంద్ర మంత్రులకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున నగరానికి తరలి వచ్చి బేగంపేట విమానాశ్రయం నుంచి వారికి ఘన స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించారు.కేంద్ర మంత్రుల రాక సందర్భంగా బుధవారం రోజునే బేగంపేట విమానాశ్రయంతో పాటు ర్యాలీ జరుగుతున్న ప్రాంతాల్లో వారికి స్వాగతం పలుకుతూ నాయకులు భారీ కటౌట్లు,హోర్డింగ్‌లు ఏర్పాటు చేసారు.ఎవరికి తోచిన విధంగా వారు ఏర్పాటు చేయడంతో నగరంలోని బేగంపేట విమానాశ్రయంతో పాటు ర్యాలీ సాగే మార్గాలు కాషాయ మయంగా మారిపోయాయి.బేగంపేట ప్లై ఓవర్ ప్రారంభంతో పాటు విమానాశ్రయం ర్యాలీ సాగే మార్గాల్లో బేగంపేట బీజేపీ కంటెస్టెడ్ కార్పోరేటర్ రాజ్యలక్ష్మి ఆనంద్ ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లు,బ్యానర్లు ఆకర్షించాయి.బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రారంభమైన సెల్యూట్ తెలంగాణా ర్యాలీ రసూల్‌పురా క్రాస్‌రోడ్స్,ప్యారడైజ్ సర్కిల్,రాణిగంజ్(బాంబేహోటల్),సెయిలింగ్ క్లబ్,మారియట్ హోటల్,కవాడీగూడా క్రాస్ రోడ్స్,సీజీవో టవర్స్,ముషీరాబాద్ క్రాస్‌రోడ్స్,గోల్కొండ క్రాస్‌రోడ్స్,ఆర్టీసీ క్రాస్‌రోడ్స్,నారాయణగూడా ప్లై ఓవర్,వైఎంసీఏ,హిమాయత్‌నగర్ క్రాస్‌రోడ్స్,ఓల్డ్‌ఎమ్మెల్యే క్వార్టర్స్ క్రాస్‌రోడ్స్,బషీర్‌బాగ్ ప్లై ఓవర్,బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం,అబిడ్స్ సర్కిల్,నాంపల్లి రైల్వేస్టేషన్,నాంపల్లి క్రాస్‌రోడ్స్,బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకుంది.

# సింగరేణి మెడపై కేంద్రం కత్తి

>> లేకుండానే నేరుగా నాలుగు గనులు కేటాయించారు. తమిళనాడులో కూడా బొగ్గు గనులను వేలం నుంచి మినహాయించాలని ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు అన్నామలై కేంద్ర మంత్రిని కోరారు. విశాక స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడం వల్లే నష్టాల్లోకి వెళ్లింది. చత్తీస్‌గఢ్‌లోని బెలదిల్ల అనే గనిని క్యాప్టివ్ మైన్ కింద కేటాయించాని వైజాగ్ స్టీల్ ప్లాంట్ అడిగితే కేంద్రం ఇవ్వలేదు. ఆప్షన్‌లో అదానీకి అప్పగించింది. సొంత గనిలేకపోవడంతో నష్టాల్లోకి వెళ్లిన విశాఖ ఉక్కును అమ్మాలని చూశారు. ఇప్పుడు సింగరేణి విషయంలో కూడా అదే విధమైన వ్యూహం అవలంబించబోతున్నారు. ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న కుట్ర ఇది. 2021 డిసెంబర్ 11 నాడు సింగరేణికి కోల్ బ్లాక్స్ కేటాయించాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి వైఖరి ఎందుకు మారింది? వేలంలో పాల్గొంటామని ఇప్పుడు చెబుతున్నారు. తెలంగాణలోని బొగ్గు గనులు వేలం వేయకుండా ఇప్పటి వరకు బిఆర్‌ఎస్ రక్షణ కవచంలా నిలిచిందని తెలిపారు. సింగరేణి బొగ్గు బ్లాకులను కార్పొరేట్ గద్దలకు కట్టబెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 21-06-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి ఉ.7.32,
జ్యేష్ఠ, సా.6.18,
వర్జ్యం రా.2.10-3.45,
దు.ఉ.8.20-9.13, 2) మ.12.43-1.36,
శుభ సమయం : ఉ.9.15-9.40,
సా.5.30-6.20
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం** : చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృషభం** : కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. ఆరోగ్య, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**మిథునం**: ఆర్థిక ప్రగతి సాధిస్తారు. బాకీలు వసూలవుతాయి. పనులలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం** : బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఋణ బాధలు తొలగుతాయి.

**సింహం**: పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. అనుకోని అతిధుల కలయిక ఆహ్వానాలు

**కన్య** : ఉద్యోగాలలో మంచి మార్పులు ఉంటాయి. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**తుల** : వివాహ, ఉద్యోగ యత్నాలలో పురోగతి సాధిస్తారు. ఆర్థిక లాభాలు అందుతాయి.

**వృశ్చికం**: దూరప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. సోదరులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించు కుంటారు.

**ధనుస్సు**: వృత్తి, వ్యాపారాలలో ముందంజ వుంటుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**మకరం**: కొత్త పెట్టుబడులకు అనుకూలమైనకాలం. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం**: మిత్రుల సహకారంతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు.

**మీనం**: దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమై ఊరట చెందుతారు.నూతన వస్తు, వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నేడు యోగా డే

>> మనోజ్‌సిన్హా ఆధ్వర్యంలోప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. మూడోసారి ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారిగా జమ్ముకాశ్మీర్‌లో పర్యటిస్తుండటంతో భారీ భద్రతా ఏర్పాట్లుచేసారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఒకసారి శ్రీనగర్‌కు వచ్చిన ప్రధాని ఇపుడు రెండోసారి వచ్చినట్లవుతుంది. మూడోసారి బాధ్యతలు స్వీకరించాక మొదటిసారి అవుతుంది. బిజెపి ఈ ఎన్నికల్లో ఐదుస్థానాల్లో రెండు గెలుచుకుంది. ఈ రెండూ కూడా జమ్ము ప్రాంతంలోనే ఉన్నాయి. ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా జమ్ముకాశ్మీర్ పోలీసులు తాత్కాలికంగా రెడ్‌జోన్‌గా డిక్లేర్‌చేసారు. డ్రోన్లు, క్వాడ్‌కాప్టర్లు ఎగురవేతపై నిషేధం ప్రకటించారు. శుక్రవారం యోగా కార్యక్రమం ముగిసేంతవరకూ ఈ ఆంక్షలు అమలులో ఉంటాయి. దాల్‌సరస్సు తీరప్రాంతంలోనే ఉన్న కన్వెన్షన్ సెంటర్‌యోగా కార్యక్రమానికి కేంద్రం కావడం సంతోషంగా ఉందని, 1500 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలుచేయడం సంతోషంగా ఉందని మోడీ చెప్పారు. శ్రీనగర్‌లోజరిగే యోగా కార్యక్రమంలోనే తాను పాల్గొంటానని మోడీ ప్రకటించారు.

## కేజ్రీవాల్‌కు బెయిలు

>> నిందితులుగా నమోదయిన వ్యక్తులు ఇచ్చిన వాంగ్మూలాలు కేసు విచారణలో ప్రాసిక్యూషన్ విశ్వసనీయతను దెబ్బతీస్తాయని సౌత్‌గ్రూప్‌నుంచి వందకోట్ల కుంభకోణం జరిగిందనడానికి ఆధారాలు లేవని సాక్ష్యాలు లేవని ఇవన్నీ కేవలం ప్రకటనలు మాత్రమేనని, ఎలాంటి సాక్ష్యాలు లేవని ముఖ్యమంత్రి న్యాయవాది తెలిపారు. అంతేకాకుండా తెలంగాణనుంచి ఈ సౌత్‌గ్రూప్ లాబీ తీవ్రస్థాయిలోపనిచేసిందని, దేశ రాజధానిలో లిక్కర్ లైసెన్సులు సాధించేందుకు ఈ లాబీ తీవ్రంగాపనిచేసిందని కూడా ఈడీ ఆరోపణలు చేసింది. అయితే ఇవి కేవలం ప్రకటనలు మాత్రమేనని వీటిని ఆధారాలుగాచూపించ లేకపోయిందని అందుకే బెయిల్ మంజూరు చేసిందని కేజ్రీవాల్ న్యాయవాది మీడియాకు తెలిపారు. బెయిల్ బాండ్‌పై సంతకం చేసేందుకు 48 గంటలపాటు స్టేవిధించాలని ఈడీ న్యాయస్థానాన్ని కోరింది. దీనివల్ల తీర్పుపై హైకోర్టులో సవాల్‌చేసేందుకు వీలు కలుగుతుందని తెలిపింది. అయినాకూడా ఈడీ వాదనను కోర్టు తోసిపుచ్చింది. చివరకు సత్యమే గెలిచిందని ఆప్ మంత్రి అతిషీ పేర్కొన్నారు. ఆప్‌శ్రేణుల్లో సంబరాలు మిన్నంటాయి. శుక్రవారం జైలునుంచి విడుదలయ్యే కేజ్రీవాల్‌ను ర్యాలీగా తీసుకురావాలని ఇప్పటినుంచే ఆప్‌శ్రేణులు ప్రయత్నాలు ప్రారంభించాయి.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:20/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 133324
2nd Prize Rs.7000/- 38408
3rd Prize Rs.3500/-
28914 33760 34220 43477 44843
45610 57156 81265 83992 94857
4th Prize Rs.200/-
0927 1127 2521 4819 5224 7306 8103
8849 8917 9414
5th Prize Rs.100/-
0052 0767 1113 1571 2997 3090 6175
7207 8560 9311
6th Prize Rs.50/-
0223 1191 2380 5221 6588 7663 9073
0354 1301 2611 5321 6599 7749 9450
0380 1331 2665 5453 6756 7892 9495
0387 1408 2834 5565 6764 7935 9563
0514 1441 2971 5572 6876 8011 9672
0543 1471 3063 5619 6928 8104 9722
0601 1613 3141 5672 6944 8137 9723
0655 1760 3159 5821 6998 8228 9866
0712 1799 3405 5895 7084 8383 9932
0766 1856 3634 5979 7255 8602 9934
0812 1888 4090 5982 7351 8708
0920 2048 4674 6159 7407 8711
0945 2180 4779 6283 7447 8750
0999 2214 4890 6443 7450 8859
1188 2347 5048 6517 7587 8874

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 316452
2nd Prize Rs.7000/- 03983
3rd Prize Rs.3500/-
19510 20440 22332 30101 38145
46669 55087 75539 90630 99886
4th Prize Rs.200/-
0634 0838 1054 2573 6294 6324 6501
6781 8860 9976
5th Prize Rs.100/-
0892 1640 2569 3029 3356 3667 3733
3911 6886 8575
6th Prize Rs.50/-
0106 1646 2907 4576 6401 7461 8834
0219 1673 2917 4655 6430 7503 8889
0274 1805 2951 4690 6507 7529 8891
0340 1885 2976 4725 6602 7566 9031
0633 1978 3067 4737 6775 7773 9418
0658 2075 3240 4937 6793 7791 9423
0669 2168 3259 5148 6871 8009 9543
0817 2226 3512 5461 6948 8166 9603
0822 2372 3593 5574 7047 8355 9828
0988 2469 3702 5776 7058 8380 9957
0997 2478 3868 5809 7103 8402
1299 2510 3926 5820 7137 8555
1405 2719 3953 5859 7226 8742
1532 2806 3989 5922 7298 8770
1602 2837 4311 6089 7321 8824

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:20/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 452815
2nd Prize Rs.7000/- 16392
3rd Prize Rs.3500/-
32969 35739 35954 51026 51454
58990 76068 79916 81831 85919
4th Prize Rs.200/-
0706 1829 4703 6469 6968 7031 7376
7848 8196 8751
5th Prize Rs.100/-
0833 1923 3265 4561 4575 5640 6507
8416 9769 9872
6th Prize Rs.50/-
0035 1975 3275 4563 6344 8228 9121
0346 1988 3433 5006 6564 8476 9263
0675 2217 3465 5072 6755 8534 9287
0773 2371 3511 5225 6898 8570 9509
0849 2377 3581 5240 6938 8572 9717
0864 2433 3665 5381 6989 8635 9867
0880 2710 3765 5441 7067 8662 9873
0993 2833 3914 5490 7075 8682 9877
1181 2839 3933 5546 7080 8742 9909
1552 3006 3968 5827 7128 8816 9944
1578 3038 4094 5848 7213 8831
1604 3074 4255 5855 7666 8870
1654 3123 4292 5901 7764 8981
1676 3219 4335 5956 7843 9040
1716 3221 4464 6158 8014 9089

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 861348
2nd Prize Rs.7000/- 49315
3rd Prize Rs.3500/-
10973 12349 12839 23515 37372
44002 74584 89840 92800 94747
4th Prize Rs.200/-
0672 1521 1698 2029 2109 5882 6223
6358 6672 9243
5th Prize Rs.100/-
0549 1460 1518 2336 3378 3925 5784
6935 8856 8861
6th Prize Rs.50/-
0151 1864 3215 4677 6076 8141 9233
0168 2105 3326 4709 6228 8266 9241
0360 2167 3519 4738 6417 8278 9330
0620 2199 3667 4868 6444 8516 9338
0774 2321 3725 4923 6977 8535 9359
0918 2650 3893 5097 7047 8601 9715
0959 2680 3998 5156 7060 8656 9731
0982 2774 4009 5200 7090 8792 9902
1108 2815 4010 5506 7384 8877 9938
1166 2844 4102 5526 7468 8885 9948
1462 2893 4190 5682 7524 8998
1499 3001 4215 5812 7849 9014
1541 3050 4329 5902 7895 9052
1598 3055 4394 5981 7917 9080
1800 3203 4632 6019 7924 9180

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:20/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 593169
2nd Prize Rs.7000/- 16705
3rd Prize Rs.3500/-
32666 46175 51238 51559 64615
74194 78522 86918 87084 97251
4th Prize Rs.200/-
2740 3524 3658 4031 4722 4892 5627
6430 7258 9540
5th Prize Rs.100/-
2014 3014 4633 4924 5064 5071 5165
8852 8950 9348
6th Prize Rs.50/-
0006 1588 2875 4522 6013 7513 9003
0014 1692 2996 4531 6060 7514 9028
0152 1706 3069 4568 6237 7530 9036
0371 1851 3091 4821 6580 7583 9229
0419 1920 3207 4909 6714 7729 9245
0594 1934 3254 4925 6754 7865 9461
0611 2027 3324 4948 6755 8201 9527
0766 2131 3331 5110 6853 8346 9654
1142 2181 3361 5304 6854 8417 9872
1182 2262 3637 5390 6920 8543 9878
1189 2399 3778 5525 6945 8565
1229 2472 4009 5678 7030 8753
1457 2496 4022 5723 7199 8820
1533 2549 4468 5772 7418 8957
1542 2697 4504 5835 7469 8985

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 262980
2nd Prize Rs.7000/- 14840
3rd Prize Rs.3500/-
08796 15130 29361 29691 31317
32843 48990 72199 84948 85314
4th Prize Rs.200/-
1598 1739 1980 2578 3200 6644 8257
8713 9534 9573
5th Prize Rs.100/-
0128 1238 2536 3098 3545 4429 6078
6760 7199 9941
6th Prize Rs.50/-
0030 2306 3664 5721 6447 7895 9330
0188 2512 3792 5828 6558 7935 9373
0255 2565 3833 5844 6633 8014 9519
0368 2664 3889 5861 6676 8097 9604
0385 2826 3991 5866 6735 8189 9607
0405 2964 4010 5897 6750 8267 9613
0468 3003 4066 5949 6882 8459 9741
0479 3037 4071 6005 6908 8461 9806
0738 3091 4308 6025 6925 8546 9964
1004 3094 4612 6042 7107 8643 9991
1234 3239 4643 6060 7216 8655
1239 3327 4814 6213 7370 9082
1856 3422 4969 6237 7548 9113
2170 3532 5159 6246 7564 9125
2269 3594 5430 6290 7843 9171

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:20/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 739619
2nd Prize Rs.7000/- 52118
3rd Prize Rs.3500/-
09089 10110 42643 56320 72671
72916 74525 75080 89464 92920
4th Prize Rs.200/-
1942 1957 2727 4373 4997 5781 7782
8354 8417 8699
5th Prize Rs.100/-
0400 1501 3049 3817 4419 4438 4566
6760 8957 9819
6th Prize Rs.50/-
0052 2078 3658 4350 6233 7702 9174
0063 2092 3744 4554 6337 7774 9279
0093 2272 3840 4563 6395 7894 9349
0191 2485 3945 4578 6486 7937 9665
0202 2659 4009 4624 6727 7943 9729
0272 2720 4041 4668 7146 8043 9782
0301 2812 4092 4790 7184 8168 9845
1136 2855 4097 4901 7307 8192 9880
1185 2874 4143 5102 7330 8361 9918
1199 3164 4188 5506 7366 8694 9978
1288 3229 4230 5949 7370 8790
1644 3470 4243 5950 7417 8801
1754 3513 4268 5967 7548 8902
1866 3550 4286 6009 7583 8990
1875 3651 4336 6158 7662 9156

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 173947
2nd Prize Rs.7000/- 98235
3rd Prize Rs.3500/-
08223 09109 28121 31048 34374
36704 47287 50808 89307 97066
4th Prize Rs.200/-
0519 0522 0605 1381 2291 2704 4744
5059 7566 9241
5th Prize Rs.100/-
0737 0975 2186 2317 2671 2683 6407
6922 7504 7630
6th Prize Rs.50/-
0085 1194 3208 4469 6501 7879 9057
0102 1260 3313 4707 6568 7885 9059
0142 1471 3389 4709 6571 7975 9073
0254 1493 3594 4735 6630 8099 9161
0297 1558 3687 4818 6763 8179 9246
0304 1735 3771 4840 6834 8241 9290
0531 2351 3779 5112 6890 8305 9324
0676 2519 3831 5123 6963 8341 9534
0946 2530 3978 5511 7227 8388 9698
0961 2596 4076 5581 7355 8536 9971
0976 2744 4099 5769 7459 8666
1017 2812 4152 5938 7542 8667
1099 2957 4256 6181 7546 8878
1138 3083 4357 6258 7589 8924
1179 3140 4426 6322 7871 9045

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:20/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 924614
2nd Prize Rs.7000/- 45915
3rd Prize Rs.3500/-
17116 17940 33996 48493 55299
55642 58187 60664 90648 92747
4th Prize Rs.200/-
0049 1488 2244 2636 3388 5328 6676
7847 8180 9273
5th Prize Rs.100/-
0260 1830 3074 3448 3664 3958 4322
5150 7097 8015
6th Prize Rs.50/-
0192 1726 2926 4195 6152 7886 9132
0266 1816 2949 4295 6241 7991 9176
0274 1835 3198 4421 6549 8104 9215
0394 2010 3253 4547 6558 8156 9471
0421 2126 3333 4832 6722 8275 9654
0558 2257 3381 5023 6725 8534 9658
0622 2262 3504 5035 6799 8627 9738
0656 2291 3655 5107 6829 8687 9796
1064 2406 3837 5273 7173 8707 9912
1100 2482 3960 5279 7205 8721 9922
1385 2529 4001 5536 7297 8811
1546 2657 4019 5630 7567 8853
1550 2688 4055 5958 7636 8892
1554 2796 4125 5987 7683 8915
1685 2916 4157 6083 7762 9070

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 842765
2nd Prize Rs.7000/- 67390
3rd Prize Rs.3500/-
00015 07112 20642 43363 56200
70975 73590 75265 76461 98487
4th Prize Rs.200/-
2352 3036 3935 4103 5388 5572 5644
8996 9299 9307
5th Prize Rs.100/-
0682 2589 2983 4514 5610 5840 6526
7011 8029 8367
6th Prize Rs.50/-
0034 1606 3538 5233 6809 7675 9172
0291 1616 3549 5349 6840 7765 9200
0353 1864 3555 5438 6951 8012 9263
0400 2008 3798 5587 7072 8014 9395
0433 2014 4032 5606 7136 8334 9513
0603 2027 4091 5656 7146 8588 9533
0635 2234 4124 5832 7168 8611 9701
0741 2399 4643 5887 7221 8631 9766
0777 2476 4674 5935 7272 8749 9802
0812 2832 4713 5948 7422 8791 9878
0967 2977 4726 6090 7443 8861
1046 3059 5012 6236 7548 8950
1090 3365 5146 6479 7551 9048
1283 3372 5157 6696 7659 9067
1551 3391 5213 6746 7670 9143

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:20/06/24

SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 574501
2nd Prize Rs.7000/- 41547
3rd Prize Rs.3500/-
17557 28529 39713 52120 52687
63515 63816 74918 85103 96647
4th Prize Rs.200/-
2003 5495 5510 6459 6948 7457 8306
8364 8501 9998
5th Prize Rs.100/-
0166 0379 2147 3324 3844 4363 5524
7611 8274 8616
6th Prize Rs.50/-
0113 1050 2453 3949 5700 6730 8717
0342 1075 2510 3979 5716 6858 8764
0370 1195 2578 4164 5734 7119 8852
0395 1393 2579 4236 5907 7304 8920
0429 1411 2738 4290 5935 7536 9195
0500 1507 2983 4393 5972 7589 9511
0569 1603 3002 4669 6183 7690 9518
0607 1652 3352 4842 6237 7700 9533
0644 1855 3357 4907 6259 7934 9735
0716 1894 3591 4988 6341 8056 9770
0731 1914 3704 5088 6365 8073
0822 2186 3736 5094 6479 8278
0840 2238 3803 5163 6540 8325
0876 2252 3837 5176 6579 8586
0926 2363 3933 5505 6602 8674

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 816826
2nd Prize Rs.7000/- 62149
3rd Prize Rs.3500/-
16288 27551 38584 49101 51892
62799 73165 73741 84752 95358
4th Prize Rs.200/-
0100 0151 2198 2928 3584 4261 5973
6558 7840 9295
5th Prize Rs.100/-
0875 0956 1296 1879 3520 5011 5589
7021 8043 9542
6th Prize Rs.50/-
0090 1525 2947 4867 6216 7648 9338
0113 1632 3226 4977 6400 7741 9377
0284 1646 3288 5049 6436 7910 9393
0297 1673 3367 5162 6480 8040 9501
0469 1705 3535 5477 6548 8218 9565
0678 1999 3638 5497 6798 8272 9573
0727 2175 3658 5505 6963 8362 9599
0844 2473 3912 5543 7008 8379 9780
0891 2730 3933 5583 7034 8590 9893
1006 2755 3973 5638 7222 8632 9967
1121 2771 4052 5707 7240 9055
1271 2796 4141 5838 7249 9070
1433 2798 4543 6067 7563 9313
1441 2860 4625 6086 7567 9326
1447 2875 4849 6185 7583 9330

## కేరళ బిసి కమిషన్‌తో తెలంగాణ బిసి కమిషన్ భేటీ

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో చేపట్టనున్న కులగణన నేపథ్యంలో తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ కేరళ రాష్ట్ర కమిషన్‌తో భేటీ అయ్యారు. గురువారం తిరువనంతపురం వెల్లాయంబలం కౌడియార్, అయ్యన్ కలి భవన్‌లో కేరళ బీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ జి శశిధరన్‌తో తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వకుళాభరణం వివరించారు. కేరళ బీసీ కమిషన్ చేపట్టిన పలు నివేదికలను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న సామాజిక, ఆర్థిక కుల సర్వే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. సుమారు రెండు గంటలపాటు చర్చించారు. తెలంగాణలో ఎక్కడా లేనివిధంగా పథకాలు కొనసాగుతుండటం పట్ల కేరళ ఛైర్మన్ అభినందించినట్లు వకుళాభరణం తెలిపారు. తెలంగాణ బీసీ కమిషన్ నివేదికలను, వివిధ పథకాల ప్రభుత్వ ఉత్తర్వులు, ప్రస్తుత బీసీ కమిషన్ కార్యాచరణ ప్రణాళికను కేరళ బీసీ కమిషన్ ఛైర్మన్‌కి అందజేశారు.

## భర్తను ప్రియునితో కలిసి చంపిన కేసులో నిందితుల అరెస్టు

**హుస్నాబాద్ టౌన్, జూన్ 20, ప్రభాతవార్త :** వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడన్న నేపంతో ప్రియునితో కలిసి భర్తను హత్య చేసిన సంఘటనలో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన అందించిన వివ రా లు ఇలా ఉన్నాయి. హుస్నాబాద్ మండలం కూచనపల్లి గ్రామానికి చెందిన గీకురు ఎల్లవ్వ గత కొంత కాలం నుంచి అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామం లింగారెడ్డి కాలనీకిచెందిన మహమ్మద్ రంజాన్‌తో వివాహేతర సంబంధ కొనసాగిస్తుండగా భర్త నర్సయ్య పలు మార్లు అలాంటి సంబంధ ం కొనసాగించొద్దని భార్యను హెచ్చరించినట్లు సీఐ తెలిపారు. భార్య ప్రవర్త నలో మార్పు రాకపోవడంతోపాటు ఎల్లవ్వ వివా హేతర సంబంధం కొనసాగిస్తు వస్తుందని పేర్కొన్నారు.. తమ వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ఎలాగైనా అడ్డు తొలిగించుకోవ డానికి భర్త నర్సయ్యను గొడ్డలితో కొట్టి చంపివేసినట్లు వివరించారు. ఎల్లవ్వ, మహ్మద్ రంజాన్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించారని తెలిపారు. గొడ్డలిని స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## నర్సంపేట కూరగాయల వ్యాపారిది హత్యా? ఆత్మహత్య?

### ఎటు తేల్చని పోలీసులు

**నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త:** నర్సంపేటలో కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగించే ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్న ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. వల్లబ్‌నగర్ ఏరియాకు చెందిన కందకట్ల అజయ్(19) వృత్తిరీత్యా కూరగాయల వ్యాపారం చేసే వాడు. బుధవారం తెల్లవారి ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. అజయ్‌కి రీల్స్ చేసే అలవాటు ఉండేదని గతంలో కూడా కొన్ని రీల్స్ చేశాడని ఈ క్రమంలో బుదవారం రాత్రి ఫ్రిజ్‌మీద సెల్‌ఫోన్ పెట్టి ఉరివేసుకుంటూ సెల్‌ఫోన్‌లో విడియో తీసుకోవాలనే ఉద్దేశంతో ఉరివేసుకుంటున్న క్రమంలో ఒక్కసారిగా మెడకు తాడు బిగుసు కొని మృతి చెందాడనే అనుమానం వ్యక్తం అవుతుంది. కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు ఆత్మహత్య చేసుకున్నట్లు పిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే అసలు అజయ్ తనకు తాను ఆత్మహత్య చేసుకున్నాడా..? లేక ప్రమాద వశాత్తు రీల్స్ చేస్తుంటే మెడకు ఉరిపడిందా...? ఎవరైనా హత్య చేశారా అనే అనుమానం ఉండటంతో పోలీసులు సైతం అజయ్ మృతిని అనుమానస్ప దంగా భావిస్తున్నారు. పోలీసులు మాత్రం ఎటు తేల్చలేక పోతున్నారు.

## రిజర్వేషన్లు పెంచాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### జూలై 7న వరంగల్‌లో 'మాదిగల ఆత్మగౌరవ కవాతు'

### ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ తదితరులు

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సమగ్ర కులగణన నిర్వహించి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచే వరకు ఎలాంటి ఎన్నికలు, ఉద్యోగాల భర్తీ చేపట్టవద్దని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30ఏళ్ల ప్రస్తానానికి చెరుతున్న సందర్భంగా జూలై 7న వరంగల్‌లో మాదిగల ఆత్మగౌరవ కవాతు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సామాజిక ఉద్యమాల్లో ఎమ్మార్పీఎస్ మాత్రమే 30ఏళ్ల ప్రస్థానానికి చేరుకుందన్నారు. నిస్వార్థపూరితమైన కార్యకర్తల సంకల్పబలం, అన్ని వర్గాల సహకారంతో ఇది సాధ్యమైందన్నారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల మద్దతువల్లే బిజెపి ఓట్లు 21శాతానికి పెరిగాయని ..మాదిగలు బలంగా ఉన్న ప్రతిచోట్ల బిజెపి గెలిచిందన్నారు. మాదిగల ఓట్లు బిజెపికి పడటానికి పరోక్షంగా సిఎం రేవంత్‌రెడ్డి సహకరించారన్నారు. ఎస్సీ వర్గీకరణ కీలకఅంశంగా మారిన తరుణంలో ఒక్క మాదిగ కూడా లేకుండా చేశారని గుర్తుచేశారన్నారు. ఇది మాదిగలు బిజెపికి మద్దతుగా నిలిచేందుకు దోహదపడిందన్నారు. జూలై 7వరకు సుప్రీంకోర్టు సెలవులు ఉంటాయని అది ముగిసిన వెంటనే వర్గీకరణపై తీర్పు వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యఓఉలు గోవిందుల నరేష్ మాదిగ, ఎంఎస్‌ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్, ఎంఆర్‌పిఎస్ జాతీయ కార్యదర్శి బుంజూరు విజయ్ మాదిగ, ఎంఎస్‌సి అధ్యక్షులు టివి నరసింహ,

# పట్టపగలే బంగారు దుకాణంలో దోపిడీకి యత్నం

### దుకాణ యజమానిపై దుండగుల దాడి

### మేడ్చల్‌లో సంచలనం రేపిన సంఘటన



మేడ్చల్‌లోని శ్రీ జగదాంబ బంగారు దుకాణం వద్ద గుమిగూడిన బంగారు దుకాణాల యజమానులు, ప్రజలు

**మేడ్చల్, జూన్ 20, ప్రభాతవార్త:** పట్టపగలే పోలీస్‌స్టేషన్‌కు ఆనుకుని ఉన్న ఓ బంగారు దుకాణంలో దుండగులు చొరబడి యజమానిని గాయపర్చిన సంఘటన మేడ్చల్‌లో చోటు చేసుకుంది. మేడ్చల్‌లో తీవ్ర సంచలన రేకెత్తించిన ఈ సంఘటన వివరాల ప్రకారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు ఆనుకుని ఉన్న జగదాంబ జ్యువెల్లరీ దుకాణంలోకి గురువారం మద్యాహ్నం 1.30 గంట సమయంలో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు పల్సర్‌బైక్ మీద వచ్చారు. అందులో ఒకతను బుర్కా దరించగా మరొక వ్యక్తి హెల్మెట్ దరించి ఉన్నాడు. ఈ క్రమంలో ముందుగా బుర్కా దరించిన వ్యక్తి దుకాణంలోకి ప్రవేశించి దుకాణంలో ఉన్న దుకాణ యజమాని శేషారాంను కత్తితో బెదిరించి తాను తెచ్చుకున్న బ్యాగులో బంగారు ఆభరణాలు వేయాలని అతనిని బయభ్రాంతులకు గురిచేశాడు. దీంతో అవాక్కైన యజమాని ముందుగా బయపడినప్పటికినీ వెంటనే తేరుకుని చోర్ చోర్ అంటూ అరిచాడు. అక్కటికే కత్తి చూపిస్తున్న దుండగుడు ఆగ్రహంతో శేషారాం చాతిపై గట్టిగా కత్తితో పొడిచాడు. దీంతో గాయమైన అతను దుండగుడిని పక్కకు తోచుకుంటూ బయటకు పరిగెత్తి తిరిగి మరోసారి చోర్‌చోర్ అని అరిచాడు. వెంటనే ఇది గమనించిన దుండగులు అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. దుకాణం లోపల ఉన్న శేషారాంకు వరుసకు కొడుకైన యువకుడు బయటకు పరిగెత్తుకుంటూ వచ్చి దుండగుడిపై కుర్చీతో దాడి చేశాడు. అప్పటికే హెల్మెట్ దరించిన మరో దుండగుడు బుర్కా ధరించిన వ్యక్తిని వారు తీసుకొచ్చిన బైక్‌పైన ఎక్కుంచుకుని ఇద్దరు పరారయ్యారు. ఈ తంతు దుకాణం సీసీటీవీలో రికార్డవగా ఆ పుటేజిని బయటకు ఇవ్వడంతో ఈ వార్త దావణంలా పట్టణంలో వ్యాపించింది. దీంతో ఒక్కసారిగా బంగారు దుకాణ యజమానులు, ప్రజలు అక్కడకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్‌రెడ్డి, సీఐ సత్యనారాయణ, ఎస్సై మురళీధర్‌తో పాటు పోలీస్ సిబ్బంది అక్కడకు చేరుకుని పర్యవేక్షించారు. అనంతరం క్లూస్ టీంను రప్పించి వేలు ముద్రలను సేకరించారు.

### ఆందోళనలో బంగారు దుకాణాల యజమానులు

మేడ్చల్ పట్టణం దినాదినాభివృద్ధితో విస్తరించడంతో బంగారు దుకాణాలు కోకోల్లలుగా వెలిశాయి. ఇక్కడి దుకాణాల వ్యాపారాలు నిత్యం లక్షల్లో నడుస్తున్నాయి. కాగా గురువారం జరిగిన సంఘటనలో పోలీస్‌స్టేషన్‌కు ఆనుకుని ఉన్న దాకాణంలోకి దుండగులు చొరబడి దోపిడి యత్నంతో పాటు దాడికి పాల్పడగా ఇక లోపల ఉన్న దుకాణాల పరిస్థితి ఏంటిదని అక్కడకు వచ్చిన దుకాణ యజమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ గస్తీ పెంచాలని, దొంగలను వెంటనే పట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయిను ఆదర్శంగా తీసుకోవాలి

### కమలాయపల్లిలో విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**చేర్యాల, జూన్ 20, ప్రభాతవార్త:** సమాజంలో ధనిక, పేద అనే తేడా లేకుండా దళితులపై చిన్న చూపును తొలగించి ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యా బోధన అందించాలని, సమాజంలో అందరికి సమానంగా న్యాయాలు జరగాలనే ఉద్దేశంతో పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేలు నేటి సమాజానికి స్ఫూర్తి దాయకమని పంచాయతీ రాజ్‌శాఖ, శిశు స్త్రీ సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. గురువారం మండలంలోని కమలాయపల్లిలో ఎన్విరాన్ మెంటల్ ప్రొటెక్షన్, బయో డిజిల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేల విగ్రహాలను ఆమే ఆవిష్కరించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ జ్యోతిభాపూలే, సావిత్రిబాయి పూలేలు ఇతర రాష్ట్రాల్లో పుట్టి పెరిగినప్పటికి దేశ భవిష్యత్తు బాగుండాలని దానికి చదువు ఒక్కటే మార్గమని ఆలోచించి ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వారి పోరాటల స్ఫూర్తితోనే అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించాడని తెలిపారు. ఇండ్లలో, ఒంటిమీద నగలను దొంగలు ఎత్తుకుపోవచ్చు కాని చదువును మాత్రం ఎవరు దొంగలించ లేరన్నారు. ప్రతి ఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంతకు ముందు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాంతానికి తీవ్రఅన్యాయం జరిగిందని తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, మద్దూరు జెడ్పీటీసి గిరికొండల్ రెడ్డి, ఆసంస్థ నేషనల్ ప్రెసి డెంట్ చంద్ర శేఖర్‌రావు, రాష్ట్ర ప్రెసిడెంట్ గంధమల్ల యాదగిరి, చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఇంట్లో ఇడి సోదాలు

### ఏకకాలంలో పలుచోట్ల సోదాలు నిర్వహించిన అధికారులు

### అక్రమ మైనింగ్ వ్యవహారమే కారణమా?



సోదాలు నిర్వహిస్తున్న ఇడి అధికారులు

**సంగారెడ్డి బ్యూరో/పటాన్‌చెరు, జూన్ 20, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఈడీ దాడులు జరుగుతున్నాయి. గురువారం ఉదయం నుంచి ఈడీ అధికారులు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఆయన సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డిలతో పాటు బంధువుల ఇళ్లు, వారికి సంబంధించిన కార్యాలయాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు. సుమారు 40 మందికి పైగా అధికారులు ఈ దాడులలో పాలు పంచుకుంటున్నట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులు అక్రమ మైనింగ్‌తో పాటు రియల్ ఎస్టేట్‌లో భారీ పెట్టుబడులు పెట్టినట్లు ఆరోపణలు ఉండటంతో పాటు పలువురి ఫిర్యాదుతో ఈడీ అధికారులు రంగంలోకి దిగినట్లు సమాచారం. పటాన్‌చెరు మండలం లక్డారం గ్రామ పంచాయితీ పరిధిలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు మధుసూదన్‌రెడ్డికి సంబంధించిన సంతోష్ సాండ్ మైనింగ్ తమకు కేటాయించిన భూమితో పాటు 11 ఎకరాలలో అక్రమ మైనింగ్ చేసినట్లు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ అక్రమాలపై విచారణకు సంగారెడ్డి ఆర్డీవో నేతృత్వంలో ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ కమిటీలో అక్రమాలు జరిగింది నిజమేనని తేల్చడంతో ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. 20 రోజులు సంగారెడ్డి జైలులో ఉన్న ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు. మైనింగ్ అధికారులు అనధికారిక మైనింగ్ చేసినందుకు గాను క్రషర్ యాజ మాన్యానికి రూ.341 కోట్లకు పైగా పెనాల్టీని విధించారు. దానికి తోడు రియల్ ఎస్టేట్ రంగంలో పెద్దఎత్తు పెట్టుబడులు పెట్టినట్లు ఆరోపణలు రావడంతో పాటు అక్రమ మైనింగ్‌పై ఫిర్యాదుల నేపథ్యంలో ఈడీ అధికారులు ఎమ్మెల్యే, ఆయన బంధువుల నివాసాలతో పాటు ఆయన కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సోదాల్లో ప్రధానంగా అక్రమ మైనింగ్ వ్యవహారంతో పాటు బినామీ పేర్లపై పెట్టుబడుల గురించి ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సోదాలు పూర్తయితేనే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, అతని సోదరుడి ఇంట్లో ఈడీ సోదాలు నిర్వహిస్తుండటంతో బీఆర్‌ఎస్ శ్రేణులు, వారి అభిమానులు ఆందోళన చెందుతున్నారు.

# గెజిటెడ్ హోదా కోసం ఎదురుచూపులు

### వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారుల యేళ్ల తరబడి నిరీక్షణ

### నూతన ప్రభుత్వం స్పందించి రాష్ట్ర డైరెక్టర్‌కు లేఖ

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** పశువైద్య పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారులకు గెజిటెడ్ హోదా కల్పించక పోవడంపై మనోవేదన చెందుతున్నారు. నూతనంగా 2020 పిఆర్సిలో 146 జిఓ ద్వారా మల్టిజోన్ పోస్టుగా ఆమోదం పొంది నటువంటి వెటర్నరి లైవ్ స్టాక్ అధికారులకు గెజిటెడ్ హోదా కల్పించాలని, వీరు అర్హులేనని గతంలో పశువైద్య, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్, పశువైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరికి, మంత్రివర్యులకు గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే లేక అందజేశారు. కాని గత ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేకపోవడంతో నూతన ప్రభుత్వం ఏర్పాడిన పిదప సంఘ నాయకులు మార్చ్ 2న మంత్రివర్యులు శీతక్క దృష్టికి తీసుకెల్లగా స్పందించిన మంత్రి సిఎస్‌కు లేఖ రాసింది. దీంతో సీఎస్ పశు వైద్య శాఖ కార్యదర్శికి గెజిటెడ్ స్టేటస్ ఫైల్‌ను వెంటనే పుణ పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆదేశించింది. దీంతో పశు వైద్య శాఖ ముఖ్య కార్యదర్శి లేఖ సంఖ్య నెంబర్ 1416/ఎహెచ్ 2 , 2022, తేది 23/3/2024 ద్వారా రాష్ట్ర పశు సంవర్ధక శాఖ రాష్ట్ర డైరెక్టర్‌కు మెమో ద్వారాఇట్టి ఫైల్‌ను ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. కాగా ప్రభుత్వంపై ఎలాంటి భారం పడని సమానవేతన ఫే స్కె లల్లో జీతభత్యాలు పోందినప్పటికి వేరే శాఖలలో గెజిటెడ్ స్థాయి ఉండి ఈ శాఖలో లేక పోవడం వలన ఈ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు.

## 317 జిఒ వల్ల నష్టపోయాం

### డిప్యూటీ సిఎం భట్టికి 2012 బ్యాచ్ ఎస్ఐల మొర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 20:** ఒకే బ్యాచ్‌లో సర్వీస్‌లో చేరినా పదోన్నతుల విషయంలో తీరని అన్యాయం జరిగిందని 2012 బ్యాచ్ ఎస్ఐలు రాష్ట్ర ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. గురువారం హైదరాబాద్‌లో డిప్యూటీ సిఎంను కలిసి 2012 బ్యాచ్‌లో 146 మంది ఎస్సైలుగా ఎంపికయ్యామన్నారు. తమ బ్యాచ్‌కు చెందిన 42 మందికి ఇన్‌స్పెక్టర్‌లుగా 2021-22 ప్యానెల్‌లో పదోన్నతి కల్పించారని వివరించారు. 317 జీవో వల్ల తాము సీనియారిటీతో వెనుకబడిపోయి 12 ఏళ్లుగా ఎస్సైలు గానే పనిచేస్తున్నామన్నారు. తమ బ్యాచ్‌కు చెందిన వారికి తాము సెల్యూట్ చేయాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. పాల సీనియారిటీ ప్రకారం తమకు పదోన్నతులు కల్పించాలని విన్నవించారు.

# వరంగల్ కార్పొరేషన్‌లో 2024-25 బడ్జెట్ సమావేశం

### రూ.650.12 కోట్ల అంచనాలతో బల్దియా బడ్జెట్

### బిఆర్‌ఎస్, బిజెపి నిరసనల మధ్య ఆమోదం



**పోచమ్మ మైదాన్, జూన్ 20, ప్రభాతవార్త :** వరంగల్ మహానగర పాలక సంస్థకు సంబంధించిన 2024-25 సంవత్సరానికి గాను ముసాయిదా బడ్జెట్ అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన గురువారం బిఆర్‌ఎస్, బిజెపి కార్పొరేటర్ల నిరసనల మధ్య మెజార్టీ పాలకవర్గం ఆమోదించింది. ఈ సమావేశంలో 1/3 కోరం హాజరైన తదుపరి బడ్జెట్ సమావేశం ప్రారంభించగా బల్దియా అకౌంట్స్ అధికారి సరిత బడ్జెట్ అంచనాలు వెల్లడించారు. కాగా రూ. 650కోట్ల 12 లక్షల అంచనాలతో రూపొందించిన బడ్జెట్‌కు మెజార్టీ సభ్యులు చేతులెత్తి అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్‌ను ఆమోదించింది. ఇందులో రూ. 237 కోట్ల 2 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ. 410 కోట్ల 10 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు. అ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశంలో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు, కార్పొరేట్ల సహకారంతో గ్రేటర్ వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతం శ్రమిస్తున్నామని, అందరి సహకారంతో రానున్న రోజుల్లో వరంగల్ నగరాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నగరంగా అభివృద్ధి పథకంలో తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. వరంగల్ నగర అభివృద్ధికి ఈ బడ్జెట్ దిక్సూచి అని, ప్రజలపై భారం లేకుండా పాలకవర్గ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టామన్నారు. వరంగల్ మహానగర పాలక వర్గం కొలువుదీని తర్వాత మూడో సారి బడ్జెట్ ప్రవేశ పెడుతున్నామని, నగర ప్రజలకు ఎలాంటి పన్నుల భారం లేకుండా ఈ ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరం అంచనాలు, వ్యయాలు సిద్దం చేయడం జరిగిందని, బల్దియా బడ్జెట్‌లో వాస్తవాలకు దగ్గరగా ఉండేందుకు కొన్ని సవరణలు జరిగాయని, ఈ బడ్జెట్ డివిజన్ల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని అన్నారు.

## పర్యాటక భవన్‌లో మంత్రి జూపల్లి తనిఖీ

### ఉద్యోగుల హాజరుపట్టిక, బయోమెట్రిక్ అటెండెన్స్ పరిశీలన

### ఖాళీ కుర్చీలు దర్శనం ఇవ్వడంపై అసహనం

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త :** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హిమయత్‌నగర్‌లోని పర్యాటక భవన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పట్టిక, బయోమెట్రిక్‌లో అటెండెన్స్‌ను పరిశీలించిన మంత్రి ఉద్యోగులు సమయ పాలన పాటించకపోవడం, హాజరు శాతం తక్కువగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ ఫ్లోర్‌ను పరిశీలించి ఉద్యోగులు, సిబ్బంది వివరాలను అడిగిన మంత్రి ఖాళీ కుర్చీలు దర్శనం ఇవ్వడంతో అసహనం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సంవత్సర కాలానికి సంబంధించిన అటెండెన్స్ జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. హాజరు శాతం, ఉద్యోగుల పనితీరుపై సమీక్ష నిర్వహిస్తానన్న మంత్రి ఉన్నతాధికారుల నుంచి ఉద్యోగులు, కింది స్థాయి సిబ్బంది వరకు అందరికీ బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. కాగా, మొలచింతలపల్లి చెంచు మహిళపై పాశవిక దాడి ఘటనపై మంత్రి జూపల్లి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత మహిళకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ భరోసా ఇచ్చారు. ఇలాంటి పాశవిక దాడులకు ఎవరు పాల్పడినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌కు ఫోన్ చేసి కేసు దర్యాప్తు పురోగతిపై ఆరా తీశారు. అమానుషంగా ప్రవర్తించిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి ఆదేశించారు.

## బడిబాట- 1వ తరగతిలో 60,673 మంది చేరిక

### 20.98 లక్షల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు..

### 18.50 లక్షల మందికి యూనిఫామ్స్ పంపిణీ

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బడిబాట కార్యక్రమం విజయవంతం ముగిసినట్టు అధికారు ప్రకటించారు. ఈ నెల 12 నుంచి 19 వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని రాష్ట్రంలో నిర్వహించినట్టు పాఠశాల విద్య శాఖ అధికారులు తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా 1వ తరగతిలో రాష్ట్ర వ్యాప్తంగా 60,673 మందిని చేర్చినట్టు అధికారులు తెలిపారు. బడిబాటలో 18,50,400 మంది విద్యార్థులకి యూనిఫామ్స్ పంపిణీ చేశారు. అలాగే రాష్ట్రంలోని 20,98,099 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. నోటు బుక్స్‌ను రాష్ట్రంలోని 11,65,748 మంది విద్యార్థులకి, వర్క్‌బుక్స్‌ను 4,31,780 మందికి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఏ విద్యార్థికి ఏ కారణం చేత ప్రవేశాన్ని నిరాకరించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం రాగిజావ, పౌష్టికాలతో కూడి మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని.. సాధారణ విద్యతోపాటు వృత్తివిద్య శిక్షణను ఇస్తామని చెప్పారు. రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభమైన మొదటి పనిదినం రోజునే విద్యార్థులకి యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్‌బుక్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు అధికారులు ప్రకటించారు.

भारतीय प्रौद्योगिकी संस्थान खड़गपुर
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్‌పూర్
ప్రకటన నం.R/08/2024 తేది: జూన్ 05, 2024
భారతీయ జాతీయుల నుండి ఇన్‌స్టిట్యూట్ ఈ క్రింది ఉద్యోగానికి **ఆన్‌లైన్ దరఖాస్తులు** ఆహ్వానిస్తోంది.
i) ప్రొఫెషనల్ ట్రైనీ (సెంట్రల్ లైబ్రరీ) - 08 ఉద్యోగాలు
విద్యార్హతలు, వయస్సు మరియు అప్‌డేట్స్ సంబంధిత వివరాలకు http://www.iitkgp.ac.in/non-teaching-positions దర్శించండి.
రిజిస్ట్రార్
CBC 21255/12/0001/2425

भारतीय प्रौद्योगिकी संस्थान खड़गपुर
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్‌పూర్
ప్రకటన నం.R/09/2024 తేది: జూన్ 06, 2024
భారతీయ జాతీయుల నుండి వివిధ నాన్-టీచింగ్ స్థానాలకు ఇన్‌స్టిట్యూట్ **ఆన్‌లైన్ దరఖాస్తులు** ఆహ్వానిస్తోంది.
విద్యార్హతలు, అనుభవం మరియు అప్‌డేట్స్ సంబంధిత వివరాలకు http://www.iitkgp.ac.in/non-teaching-positions దర్శించండి.
రిజిస్ట్రార్
CBC 21255/12/0004/2425

మేడ్చల్ మునిసిపాలిటీ కార్యాలయం
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
ఇ.నం.2-244, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మేడ్చల్, email: mcmedchal@gmail.com
ప్రకటన
షెడ్యూల్ పిలుపు ఈ క్రింది విధంగా:
క్ర.సం.1, నిట్ నం.E1/02nd NIT/MCM/2024-25, తేది: 20.06.2024, 1) వివరణ: మేడ్చల్ మునిసిపాలిటీ రోడ్లు, డ్రైన్‌ల వంటి నిశ్చయమైన అభివృద్ధి/నిర్వహణ పనులు చేపట్టుట. 2) మరమ్మతులు/నిర్వహణ/సేకరణ/బయో-మెట్రిక్ పరికరాల స్థాపన/CC కెమెరాలు/పారిశుధ్య పరిరక్షించే సామగ్రి/దుస్తులు/బ్యానర్‌లు/స్టేషనరీ సామగ్రి/కంప్యూటర్ & ప్రింటర్‌లు/పెయింటింగ్/వాహనాల మరమ్మతులు/ట్రాక్టర్ అద్దెకు ఏర్పాటు/అల్పాహారాలు/అలంకరణలు మరియు పువ్వులు/జిరాక్స్/రెయిన్ కోట్‌లు/హరితహారం వివిధ మొక్కలు వగైరా నాన్ SSR ఐటమ్‌ల కొటేషన్ రేట్‌లు. అంచనా మొత్తం: (రూ.లక్షలలో) రూ.142.00 లక్షలు, బిడ్స్ స్వీకరణలకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 21.06.2024న మ.12.30 గం, బిడ్/రేట్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 28.06.2024న మ.12.30 గం, పేరు, చిరునామా, కార్యాలయం ఫోన్ నం: జి. విజయలక్ష్మి, డిప్యూటీ EE, ఫోన్ నం.6301912039, **గమనిక:** క్ర.సం.1: తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్‌ఫాం https://tender.telangana.gov.in దర్శించండి. లేదా మేడ్చల్ మునిసిపాలిటీ కార్యాలయాన్ని సంప్రదించండి. క్ర.సం.2: ఆసక్తి గల బిడ్డర్లు/ఏజెన్సీలు వివరమైన షెడ్యూల్‌ను మునిసిపల్ కార్యాలయం పని రోజులలో ఉ.10.30 గం. నుండి సా.5.00 గం.కు పొందవచ్చును. సం/- కమిషనర్, మేడ్చల్ మునిసిపాలిటీ
DIPR.No.906-PP/CL/Advt/1/2024-25, తేది: 20.06.2024

एनटीपीसी NTPC
NTPC లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
ప్రకటన నం.-10/24
భారతదేశం యొక్క అతిపెద్ద విద్యుత్ సంఘటిత ఉత్పత్తి సంస్థగా 76048 మెగావాట్ల వ్యవస్థాపక సామర్థ్యంతో NTPC లిమిటెడ్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపార రంగంలో గోలును అనుసంధాన సమగ్ర అమూల్య సంస్థగా సేవలందిస్తోంది. మనదేశం యొక్క అభివృద్ధి సవాళ్లకు అనుగుణంగా NTPC 2032 నాటికి 130 GW వ్యవస్థాపక సామర్థ్యం సాధించే ఆకాంక్ష లక్ష్య సాధన ప్రణాళికతో ముందడుగులు వేస్తోంది.
NTPC పర్యావరణ నిర్వహణకు ఎగ్జిక్యూటివ్‌ల కొరకు చూస్తోంది. క్రింద పేర్కొనబడిన వివరాల ప్రకారం:

| ఉద్యోగం పేరు | ఉద్యోగాల సంఖ్య | అర్హత |
| --- | --- | --- |
| అసిస్టెంట్ ఆఫీసర్ (ఎన్విరాన్‌మెంట్ మేనేజిమెంట్) | 20 | ఎన్విరాన్‌మెంట్‌లో కనీసం 60% మార్కులతో గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ డిగ్రీ లేదా గ్రాడ్యుయేట్ 60% కనీసం మార్కులతో ఫుల్‌టైమ్ PG డిగ్రీ/PG డిప్లమా/M.Sc./M.Tech. ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరింగ్‌లో/ఎన్విరాన్‌మెంట్ సైన్స్/ఎన్విరాన్‌మెంటల్ మేనేజిమెంట్‌తో ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ/సంస్థ నుండి కనీసం 60% మార్కులతో. |

నియామకానికి లెవెల్/పేస్కేల్: EO గ్రేడ్/IDA (రూ.30,000-1,20,000)
ఎలా దరఖాస్తు చేయాలి?: మా వెబ్‌సైట్ **careers.ntpc.co.in** దర్శించండి. లేదా **www.ntpc.co.in** వద్ద వివరమైన అర్హతా ప్రమాణం, కావలసిన విద్యార్హత/అప్పర్ వయోపరిమితి, రిజర్వేషన్ & మినహాయింపులు, ప్రకటన పూర్తి వివరాలు చూడటానికి దరఖాస్తు పెట్టడానికి కేరీర్స్ సెక్షన్ దర్శించండి. ఆన్‌లైన్ పద్ధతి దరఖాస్తులు మాత్రమే అంగీకరింపబడతాయి. **ఆన్‌లైన్ దరఖాస్తు పోర్టల్ 12.06.2024 నుండి 26.06.2024 కాలం వరకు తెరిచి ఉంటుంది.** తదుపరి ఏవైనా చేర్పులు, సవరణలు, తాజా అప్‌డేట్స్ మా వెబ్‌సైట్ పైన మాత్రమే ప్రచురింపబడుతుంది.
విద్యుత్ రంగానికి సారథ్యం CBC 34126/12/0005/2425

నామినేటెడ్ అథారిటీ, బొగ్గు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
120, F-వింగ్, 1వ అంతస్తు, శాస్త్రి భవన్, న్యూఢిల్లీ-110001, 011-23384106
"బొగ్గుగనుల యొక్క వేలం/బొగ్గు విక్రయానికి బ్లాక్స్‌కు బిడ్స్ యొక్క ఆహ్వానం"
భారత ప్రభుత్వం, బొగ్గు గనుల (ప్రత్యేక ఏర్పాట్లు) చట్టం 2015 యొక్క 4(2) మరియు సెక్షన్ 4(1)చే సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ మరియు 1957 గనులు మరియు ఖనిజాలు (అభివృద్ధి మరియు క్రమబద్ధీకరణ) చట్టం యొక్క సెక్షన్ 11A, మరియు అందు క్రింద చేయబడిన నిబంధనలు అనుసరించి, 2015 CM (SP) చట్టం క్రింద 20వ వేలం యొక్క ట్రంచీ క్రింద 60 బొగ్గు గనులు/బ్లాక్‌లు వేలం చేపట్టవలసినదిగా నామినేటెడ్ అథారిటీకి సూచించింది. 2015 CM (SP) చట్టం క్రింద వేలం యొక్క 20వ ట్రంచి క్రింద మరియు 1957 MMDR చట్టం క్రింద వేలం యొక్క 10వ ట్రంచి మరియు 5 బొగ్గు గనులు/బ్లాక్‌లు 2015 CM (SP) చట్టం క్రింద వేలం యొక్క 19వ ట్రంచి యొక్క రెండవ ప్రయత్నం క్రింద మరియు 1957 MMDR చట్టం క్రింద వేలం యొక్క 9వ ట్రంచి యొక్క రెండవ ప్రయత్నం మరియు 2 బొగ్గు గనులు/బ్లాక్ 2015 CM (SP) చట్టం క్రింద వేలం యొక్క 18వ ట్రంచి యొక్క రెండవ ప్రయత్నం, మరియు 1957 MMDR చట్టం క్రింద వేలం యొక్క 8వ ట్రంచి యొక్క రెండవ ప్రయత్నం చేపట్టుటకు నిర్దేశించడమైనది. 2024 జూన్ 21 శుక్రవారం టెండర్ విధానం ప్రారంభించడమైనది. టెండర్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాలకు https://www.mstcecommerce.com/auction-home/coalblock/index.jsp పై పొందవచ్చును.
CBC 04107/11/0001/2425

వార్త

శ్రమతో సంపాదించిన సంపదను అనుభవించడమంత మాధుర్యం మరొకటి లేదు.

-థామస్ జెఫర్‌సన్

# ఆదాయం మత్తులో ప్రభుత్వాలు!


రాజకీయాలకు అతీతంగా మహాత్మాగాంధీని అందరూ గౌరవించేవారే, ఆదరించేవారే, ఆరాధించేవారే. ఆయన జయంతులు, వర్ధంతులు క్రమం తప్పకుండా చేసుకుంటూనే ఉన్నాం. ఆయన ఇచ్చిన సందేశాలను పదేపదే వల్లిస్తూనే ఉంటాం. కానీ మహాత్ముడు జాతికి ఇచ్చిన అమృత సందేశం మద్యనిషేధాన్ని మాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. మనం ఆదాయం ఆశలోపడి మంచి, చెడులు పట్టించుకోవడం లేదు. మానవజాతిని పట్టి పీడిస్తున్న మద్యం రక్కసిని పారద్రోలేవిషయంలో ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. దాదాపు అందరూ ఆతానులోని ముక్కలేనని రుజువు చేసుకుంటున్నారు. మద్యనిషేధం అనేది అధికార పార్టీలో ఉన్నవారిని ఇబ్బందిపెట్టేందుకు ఒక నినాదంగా ఉపయోగించుకుంటున్నారు. ఇలా మద్యనిషేధంపై ప్రజలను కూడగట్టి ఉద్యమం చేసినవారే అధికారంలోకిరాగానే ఏరుదాటాక తెప్పతగలేసినట్లు వ్యవహరిస్తున్నారు. మద్యం అనేది ప్రభుత్వాలకు ప్రధాన ఆదాయాల్లో ఒకటిగా మారిపోయింది. ఈ పరిస్థితుల్లో సంపూర్ణ మద్యనిషేధం విధించడం సాధ్యం కాదనేది ఆర్థిక నిపుణుల వాదన. అది నిజమే కావొచ్చు. ఆదాయం కోసం ప్రజల ఆరోగ్యాన్ని ప్రాణాలను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. మద్యంవల్ల జరుగుతున్న కష్టనష్టాలను పరిశీలిస్తే ముఖ్యంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాలను మనసుపెట్టి చూస్తే ఎంతటి కఠిన దురదృష్టపు పరిస్థితుల్లోకి నెట్టబడుతున్నామో స్పష్టమవుతుంది. తాజాగా నిన్న బుధవారం తమిళనాడు కల్లకుర్చి జిల్లాలో కరుమాపురం గ్రామంలో కల్తీసారా తాగి ముప్ఫైఏడు మందికిపైగా మరణించగా మరో నలభైమంది వరకు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అందులో ఇరవై మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యవర్గాలే వెల్లడిస్తున్నాయి. సారా తాగగానే వాంతులు, విరేచనాలు మొదలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. అధికారికంగా అందిన సమాచారం మేరకు దాదాపు వందమందికిపైగా అస్వస్థతకు గురైనట్లు చెప్తున్నారు. వీరంతా రోజువారీ దినసరి కూలీలే. అందులోనూ మహిళలు కూడా ఉన్నారు. సంఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సిబి సిఐడికి దర్యాప్తునకు ఆదేశించారు. ఇప్పటికీ ఈసారా విక్రయించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్దనున్న రెండువందల లీటర్ల కల్తీ సారాను స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీలో మోతాదుకు మించి మిథినాల్‌ను వాడడం వల్ల ఈ పరిస్థితి దాపురించిందని ప్రాథమిక దర్యాప్తులో చెప్తున్నారు. గురువారం చెన్నైలో జరిగిన ఆ రాష్ట్ర శాసనసభలో ఈ విషయంపై అధికార విపక్షాల మధ్య వాగ్వివాదాలు చోటు చేసుకొని గందరగోళ పరిస్థితి నెలకొన్నది. ఒక్క తమిళనాడులోనే కాదు తెలుగురాష్ట్రాలతోసహా దేశంలోని అనేక ప్రాంతాల్లో కల్తీ మద్యం, కొన్ని రాష్ట్రాల్లో నిషేధించిన సారా కూడా విజృంభిస్తున్నది. మద్యం కారణంగా భారత్‌లో సంవత్సరానికి రెండు లక్షల అరవై వేల మందికిపైగా అసువులు బాస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఐదేళ్ల క్రితమే ప్రకటించింది. ఇక ఈమహమ్మారి కారణంగా రోగాలు, దాని మూలంగా చోటుచేసుకునే రహదారి ప్రమాదాలు, ఆత్మహత్యలు, హత్యలు వంటివాటితో భారత దేశంలో యేటా ఐదు లక్షల మందికిపైగా అసువులు బాస్తున్నారని అంతర్జాతీయ వ్యాధి బారా (జీబీడీఆర్) గతంలోనే వెల్లడించింది. అధికశాతం నేరాలు ఈ మద్యం మత్తులోనే జరుగుతున్నాయి. మానవ సంబంధాలు, మమతానురాగాలను కూడా మద్యం తుంచివేస్తున్నది. మద్యంమత్తులో తల్లిదండ్రులను చంపుతున్న కుమారులు, చివరకు కన్నకూతురిపైనే అత్యాచారానికి, హత్యకు తెగబడుతున్న తండ్రులను చూస్తున్నాం. ఇంకొన్నిసార్లు భార్యపై కసి తీర్చుకునేందుకు సొంత కొడుకులనే నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకువెళ్లి మద్యంమత్తులో గొంతు కోసి మట్టుపెట్టిన సంఘటనలు కూడా జరుగుతున్నాయి. ఆ మధ్య హైదరాబాద్‌లో మరొక కిరాతకుడు మద్యం అలవాటు విడిచిపెట్టమని వేడుకున్నందుకు భార్యనే చంపి మూలనపడి ఉన్న కారులో మూటకట్టిపడేశాడు. వారి ఏకైక కుమార్తె అనాధగా మారిపోయింది. ఒకటికాదు, రెండు కాదు. ఈమద్యం రక్కసివల్ల వేలాది కుటుంబాలు చిద్రమైపోయాయి. ఇంకాపోతున్నాయి. ఇక నేరాల సంఖ్య కూడా విపరీతంగా పెరిగిపోతున్నది. మహిళలపై అత్యాచారాలకు, హత్యలకు అంతేలేకుండాపోతున్నది. తొంభై శాతంపైగా ఈ నేరాల్లో నిందితులు మద్యం మత్తులో ఉన్నవారే. అంతెందుకు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో దోషులందరూ పూర్తిగా మత్తులోఉన్నవారే. ఇక చాలా రోడ్డుప్రమాదాలకు మూలకారణం మద్యంమత్తేనని చెప్పొచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలం పూర్తి నిషేధం అమలు చేసిన సందర్భంలో నేరాలతోపాటు ప్రమాదాలు కూడా తగ్గినట్లుఅధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా పదిహేనువేల మందికిపైగా ఈ ప్రమాదాల్లో మరణిస్తున్నారు. మరో యాభై, అరవైవేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. వారిలో కొందరు శాశ్వత వికలాంగులుగా మారి కుటుంబానికి భారమై మంచానికే పరిమితమై జీవచ్ఛవంలా జీవనం సాగిస్తున్నారు. ఇక మద్యంవల్ల మామూలు వ్యాధులే కాదు. ఊపిరితిత్తుల కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులతో లక్షలాది మంది అల్లాడుతున్నారు. దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న మద్యంలో అధికశాతం చీప్ లిక్కరే. ఇదే నిరుపేదల ఆరోగ్యాన్ని కాటేస్తున్నది. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. మద్యంతో చితికిపోతున్న లక్షలాది కుటుంబాల ఆవేదనను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలి.

పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.



ఆస్కార్‌వైల్డ్

శారీరకంగా గానీ, మానసికంగా గానీ, నైతికంగా గానీ, ఆధ్యాత్మికంగా కానీ ఏ విధంగా కూడా బలహీనత పనికిరాదు.



సోక్రటీస్

# ప్రజావాక్కు



### సిబ్బంది కొరతతో ప్రమాదాలు

**పశ్చిమ** బెంగాల్‌లోని రంగపాణి రైల్వేస్టేషన్ సమీపంలో మరో ఘోరరైలు ప్రమాదం జరిగినది. డౌన్ కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌నుగూడ్స్ రైలువెనుక నుండిఢీకొట్టడంతో చాలా మంది మరణించారు. భద్రతా ప్రమాణాల పట్ల సరైన శ్రద్ధ, చిత్తశుద్ధి కనపరచడం లేదనడానికి ఈ ప్రమాదం ఒక నిదర్శనం. దీనికి సంబంధించిన అనేక ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. గూడ్స్‌రైలు నిర్దేశించిన వేగం కంటే అధిక వేగంతో నడపడానికి ఎందుకు అనుమతించబడినది. అసలు రెండు రైళ్లు ఒకే ట్రాక్‌పై వెళ్లడానికి బాధ్యులు ఎవరు? మానవ తప్పిదం లేకుండా ప్రమాదాలు జరగవు. లోకోపైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్‌లు దాదాపు ఇరవై వేల పోస్టులు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నట్టు తెలుస్తున్నది. మానవ వనరుల కొరతతో రైలు డ్రైవర్లు ఎక్కువ షిఫ్టుల్లో పనిచేయడానికి దారితీస్తున్నది. ఫలితంగా ఘోరమైనప్రమాదాలు జరుగుతున్నాయి. రైల్వేలోని అన్ని విభాగాల్లో ఖాళీలనువెనువెంటనే శాఖాపరంగానేభర్తీ చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### పొరుగుదేశాలతో మైత్రి అవసరం

**ఒకప్పుడు**అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక అఖండ భారతావనిలో ఒకభాగమే. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లు మతపరంగా మనదేశం నుంచి విడిపోయాయి. పొరుగు దేశాలతో మైత్రి చాలా అవసరం. ఎక్కడో ఉన్న అమెరికా, రష్యా దేశాలతో మైత్రితో మెలగి మన పొరుగుదేశాలతో శత్రుత్వం ఎందుకు? మనదేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనం. పశ్చిమాసియాలో ఇజ్రాయిల్‌కు అమెరికా మద్దతునిస్తూ యుద్ధాలకు కారణమవుతుంది. రష్యా, ఉక్రెయిన్‌ను నాశనం చేస్తుంది. అటువంటి దేశాలతో మనకు మైత్రి అవసరమా? పొరుగు దేశాలతో కూడా సయోధ్యగా ఉండాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### ప్రజలపై పన్నుల భారం

**రాష్ట్రంలో** సంక్షేమ పథకాలతో ఎన్నికల్లో గెలుస్తామన్న భ్రమతో రాజకీయ పార్టీలు పోటాపోటీగా జనాకర్షక పథకాలను ప్రకటించాయి. ఏ ప్రభుత్వ రాయితీలైనా ఆసరా లేని నిరుపేదలకే దక్కాలి అన్నది నీతి ఆయోగ్ మూల సిద్ధాంతం. అయితే ఈ పథకాల భారం పన్నుల రూపంలో మధ్యతరగతి వారిపై భారం పెరుగు తూపోతోంది.

-కె.నారాయణ, హైదరాబాద్

### వృక్షాలను కాపాడుకోవాలి

**మనిషి** ప్రకృతి వనరులను అడ్డూఅదుపు లేకుండా కొల్లగొడుతున్న వైనంబాధాకరం. మితిమీరిన అభివృద్ధి పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోంది. ఈకాలుష్యంవల్ల భూమి వేడెక్కుతోంది. భూసారం క్షయమవడం, అడవులు క్షీణించడం, వందలాదిగా జంతు, వృక్షజాతులు నశించిపోవడంతోపర్యావరణం హానికరంగా మారుతోంది. తాజాగా 2018 నుంచి2022 వరకు ఈ మూడేళ్లలోదాదాపు 60లక్షలచెట్లు వ్యవసాయభూముల నుంచి అదృశ్యమయ్యాయని శాటిలైట్ మ్యాపింగ్ అధ్యయనం తెలిపింది. అభివృద్ధి పేరుతో సాగిస్తున్న జీవనయానం మనిషిని పతనపుటంచులలో నిలబెట్టింది. వందేళ్లక్రితం భారత భూభాగంలో 40శాతంగా ఉన్న అడవులు క్రమేణా అంతరించిపోతున్నాయి. నరికివేతకు గురవుతున్న వృక్షాలను కాపాడుకోవాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### ఆదర్శపాఠశాలల సమస్యలు పరిష్కరించండి

**ఆదర్శ పాఠశాలలు** 164పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఆదర్శ పాఠశాలలు ప్రారంభం 2013 నుండి శాశ్వత సిబ్బందికు సర్వీసు నిబంధనలు లేకపోవడం వలన అనేక న్యాయమైన హక్కులను, ఆర్థిక ప్రయోజనాలను కోల్పోతున్నారు. సర్వీసు ప్రయోజనాలుదీర్ఘకాలికంగా పెండింగ్‌లోఉన్నాయి. ప్రభుత్వం, మంత్రి మండలిలో విద్యావ్యవస్థకు సంబంధించిన అంశాలలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల అంశాన్ని కూడా చేర్చి సమస్యలకు పరిష్కారం చూపించాలి.

-బి.సురేష్, ఆంధ్రప్రదేశ్

### పిల్లలను బడిబాట పట్టించాలి

**మన రాష్ట్రంలో** ఇటీవల ప్రారంభమైన బడులలో బడిఈడు వచ్చినా పాఠశాలలో చేరని విద్యార్థులను గుర్తించిఅందరి సహకారంతో వారిని చేర్పించే కార్యక్రమం చాలా అవసరం. కాస్త ఆర్థిక పరిస్థితి బాగున్న కుటుంబాల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలోకూడా పరిస్థితులను మెలవించుకొని స్వయం కృషి పట్టుదలతో ఉన్నత ఫలితాలు పొందడం సాధ్యమే. ఉపాధ్యాయుల కొరత లేకుండా బోధనేతర విధులు తగ్గించి విద్యార్థులను తృప్తి చేసే విధంగా బోధన జరగాలి. తరగతిలో క్రమశిక్షణ అధిగమిస్తూ ఏకాగ్రతను భంగపరిచే వారిపై ప్రధానోపాధ్యాయులు చర్య అనివార్యం. ఈ విధంగా కృషి చేస్తే ప్రభుత్వ పాఠశాలలో ఖచ్చితంగా ప్రవేశాలు పెరుగుతాయి. ఆ దిశలో విద్యాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తే ఈ లక్ష్యం సాధ్యమే.

-బొల్లోజు మేఘానధ్, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆధ్యాత్మిక వ్యాయామ ప్రక్రియ 'యోగా'

*యోగా సాధన వలన శారీరక, మానసిక ఆరోగ్యం సమకూరడమే కాకుండా మంచి ఆలోచనలతో ఆరోగ్యవంతమైన ప్రపంచం సాకారం కాగలదు. ముఖ్యంగా బాల్యదశలో ఉన్న విద్యార్థులంతా యోగాభ్యాసం ద్వారా శారీరక పటుత్వాన్ని, మానసిక వికాసాన్ని పెంపొందించుకుని చక్కని ఆరోగ్యంతో విద్యాబుద్ధులు నేర్చుకుని భారతీయ సమాజాన్ని ఆరోగ్యవంతమైన సమాజంగా తీర్చిదిద్దాలి. యోగాను విద్యార్థులందరికీ తప్పని సరిచేయాలి. ఏకాగ్రత వలన బుద్ధి వికసిస్తుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. సక్రమంగా ఆలోచించే తత్వం అలవడుతుంది. నేటి ప్రపంచంలో నెలకొన్న అశాంతి, అలజడులకు మూలకారణం మనశ్శాంతి లేకపోవడం, మానసిక ప్రశాంతత పలుసమస్యల పరిష్కారానికి ఉత్తమ మార్గం. యోగా ప్రక్రియ మానసిక ప్రశాంతత చేకూర్చడమే కాకుండా సమాజం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు దోహదపడుతుందని చెప్పడంలో అతిశయోక్తిలేదు.*



సుంకవల్లి సత్తిరాజు

క్రమశిక్షణతో శరీరాన్ని, మనసును ఐక్యం చేసే ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక, వ్యాయామ ప్రక్రియ 'యోగా'. శ్వాస, ధ్యాస, ఏకాగ్రత, క్రమశిక్షణ వంటి ముఖ్యమైన అంశాలు యోగాలో ఇమిడి ఉంటాయి. మానసిక ప్రశాంతత వలన శారీరక వ్యాయామం వలన మనిషి ఆరోగ్యవంతుడిగా తయారవుతాడు. శారీరక దృఢత్వం కలిగి ఉన్నా, మానసిక ఆరోగ్యం సరిగా లేకపోతే మనిషి జీవితం సక్రమంగా సాగదు. ఎంత ధనమున్నా, ఆరోగ్యం లేకపోతే దానివలన ఫలితముండదు. అందుకే మన పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యమని విశదీకరించారు. ఒకవైపు కాలుష్యంతో సతమతమవుతుంటే, మరోవైపు కల్తీ ఆహార పదార్థాలతో ఆరోగ్యం చెడగొట్టుకుంటూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నాం. బిజి జీవితాలతో సరైన నిద్రలేకుండా, పెరిగిన అవసరాలను తీర్చేక్రమంలో పరుగులు పెడుతూ మానసిక ప్రశాంతత కోల్పోయి అనారోగ్యం పాలవుతూ, ఔషధాలతో జీవితాలను నెట్టుకొస్తున్న వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో సంపూర్ణ ఆరోగ్యం కోసం అన్వేషణ సాగించవలసిన అవసరం ఏర్పడింది. ఇలాంటి అన్వేషణలో 'యోగా' మనకు ఆరోగ్య ప్రదాయినిలా అగుపించింది. భారతదేశం ప్రపంచానికందించిన ఒక వరం 'యోగా భ్యాసం'. క్రీ.పూ 2700 సంవత్సరాల నాటి 'యోగా' సుదీర్ఘకాలం ప్రచుర్యానికి నోచుకోలేదు. యోగాను విమర్శించిన వారి నోళ్లు మూతబడ్డాయి. ఎన్నో ప్రయత్నాలతో, ఎన్నో పరిశీలనలతో పరిశోధనలతో భారతీయ యోగా అంతర్జాతీయ హోదా సంపాదించింది. పాశ్చాత్య దేశాలన్నీ యోగా ప్రాధాన్యత గుర్తించాయి. భారతీయ ఆయుర్వేద శాస్త్రాన్ని అవహేళన చేసిన వారు, కొవిడ్ సమయంలో పాటించిన నిబంధనలు భారతీయ ఆయుర్వేదానికున్న ప్రాధాన్యతను చాటి చెప్పాయి. నిర్లక్ష్యానికి అవహేళనకు గురైన యోగాభ్యాస ప్రక్రియకూడా కాలక్రమంలో విశేష ప్రాధాన్యత సంతరించుకున్నది. నిష్ణాతులైన వైద్యులు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు యోగాను ఆచరిస్తుంటే ఇంకా కొంత మంది యోగా గురించి అపోహలు సృష్టించడం సమంజసం కాదు. భారతదేశం పురాతనకాలంలోనే విజ్ఞానంతో వికసించిన దేశం. భౌతిక, గణితం, ఖగోళ రసాయన, జీవశాస్త్రాలను ఆకళింపు చేసుకుని అత్యంత మేధాశక్తితో అలరించింది. కళా, సాంస్కృతిక రంగాల్లో భారతీయులు తమదైన ముద్ర వేసి ప్రశంసనీయమైన పాత్ర పోషించారు. వ్యాయామ విద్యలో భారతీయులు ప్రతిభ అమోఘం. ఆధునిక రూపం సంతరించుకున్న నేటి మానవ ప్రపంచంలో ఎన్నో సౌకర్యాలు పెరిగాయి. ప్రజల జీవన ప్రమాణాలు కూడా గతంతో పోల్చి చూస్తే చాలావరకు మెరుగుగానే కనిపిస్తున్నాయి. అయితే ఇదే సందర్భంలో గతకాలం నాటి జీవనశైలి కాలగర్భంలో కలిసిపోకుండా కాపాడుకోవలసిన బాధ్యత భారతీయుల భుజస్కంధాలపై ఉంది. వర్తమానంలో ఆలోచనలు అపసవ్యంగా మారి అనుచిత, అవాంఛనీయ ధోరణులు మానవ మస్తిష్కాలను పట్టి పీడిస్తున్నాయి. ఆకాశహర్మ్యాల్లో విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడినా, ఎన్నో హోదాలు గడించినా వారు అనుభవించే సుఖసౌఖ్యాల పరదాల వెనుక ఎన్నోకథలు దాగి ఉన్నాయి. కోట్లు గడించినా, మానసిక ప్రశాంతత మృగ్యమైపోయింది. విలాసాలను ఖరీదు పెట్టి కొనవచ్చునేమో కానీ మానసిక ప్రశాంతత మార్కెట్‌లో దొరకే వస్తువు కాదు. ధనమున్నా సుఖం లేని జీవితాలు ఒకవైపు, గుప్పెడు మెతుకులు తిన్నా జీర్ణించుకోలేని




అనారోగ్య పరిస్థితులు మరోవైపు. పేదరికంతో పట్టెడన్నం లేక పరితపించే బాధాతప్త హృదయాలు మరోవైపు. కష్టాలకు కృంగిపోయి, ఆర్థిక బాధలతో అలసిపోయి, మానసికంగా నలిగిపోయే వారికి ఆర్థిక పరిపుష్టి అవసరం. ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నా ఇసుమంత ప్రశాంతత లేకుండా భారంగా గడిపే వారు నేటి వ్యవస్థలో చాలా మందిని చూస్తున్నాం. కాలంతో పరుగెడుతూ సంపాదన కోసం అష్టకష్టాలు పడుతూ ఆరోగ్యాలను చెడగొట్టుకుని, మానసిక ప్రశాంతత కోసం అలమటిస్తూ అన్నీఉన్నా ఏమీలేని అభాగ్యులుగా జీవితాలు నెట్టుకొచ్చే వారు ఎంతో మంది మన కళ్లెదుట కనిపిస్తున్నారు. ప్రజలు శారీరక శ్రమ లేకుండా మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటేనే నిజమైన ఆరోగ్యవంతులుగా చెలామణి కాగలరు. శరీరం, మనసును ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుకోవడంలోనే నిజమైన సౌఖ్యం సిద్ధిస్తుంది. అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఆవిర్భవిస్తుంది. అనారోగ్యంతో అలమటించే ప్రజల వలన ఏ దేశమూ అభివృద్ధి చెందలేదు. భారతీయ సాంప్రదాయాల్లోనే ఆరోగ్య సూత్రాలు మిళితమై ఉన్నాయి. వ్యాయామం, శారీరక, మానసిక వికాసాన్ని పెంపొందిస్తుందనడంలో ఎలాంటి సంశయం లేదు. మనసును, శరీరాన్ని ఒకేచోట కేంద్రీకరించి, అనవసరమైన గందరగోళాన్ని చెరిపేసి, మానసిక ప్రశాంతత చేకూర్చవచ్చునే సత్యాన్ని భారతదేశం 'యోగా' రూపంలో నిరూపించింది. ఆధ్యాత్మిక రూపంలో కనిపించే ఒక అరుదైన, అమూల్యమైన వ్యాయామ ప్రక్రియ యోగా. పూర్వకాలం మునులకు మాత్రమే పరిమితమైన 'యోగా' నేడు ప్రపంచమంతా విస్తరించింది. భారతీయుల ప్రాచీన ఆధ్యాత్మిక వ్యాయామ ప్రక్రియ నేటి ఆధునిక ప్రపంచానికి అత్యంత అవసరమైన ఆరోగ్యనియమంగా మారడం భారతీయులకు గర్వకారణం. నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతీ వ్యక్తి ఏదో ఒక రూపంలో ఔషధాలతో జీవితం నెట్టుకొస్తున్నాడు. భోగాలు రోగాలను తెచ్చిపెడుతున్నాయి. శారీరక ఆరోగ్యం చెడిపోవడంతోపాటు పలు రకాల మానసిక ఒత్తిళ్లతో యవ్వనంలోనే వృద్ధాప్యం దాపురిస్తున్నది. ఇలాంటి పరిస్థితుల నుండి కాపాడి శారీరక, మానసిక పటిష్టతకు దోహదం చేస్తూ సహజ సిద్ధమైన ఆరోగ్య ప్రదాయినిగా యోగా అవతరించింది. భారతదేశంలో జన్మించి ప్రపంచమంతటికీ ఆచరణీయంగా మారి విశేష ప్రాచుర్యం పొందిన యోగా అంతర్జాతీయ గుర్తింపు పొందడం, జూన్ 21వ తేదిని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం శతాబ్దాల నిర్లక్ష్యానికి గురైన భారతీయ ప్రాచీన ఆరోగ్య ప్రక్రియ యోగాకు దక్కిన అరుదైనగౌరవం. వేలాది సంవత్సరాల చరిత్రగల భారతీయ యోగా ప్రక్రియ కేవలం వ్యాయామ కళ మాత్రమే కాదు. భౌతిక, మానసిక వికాసంతో మేధస్సును వికసింపచేసి పరిపూర్ణమైన జీవన సారాన్ని రంగరించి, ఉన్నతమైన వ్యక్తిత్వంగా మలచడానికి యోగా ఎంతగానో ఉపకరిస్తుంది. విద్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లోను అన్ని రంగాల్లోనూ యోగాను ప్రవేశపెట్టాలి. భారతీయ జీవన విధానంలో సకల ఆరోగ్యప్రదాయినిగా ఒదిగిపోయి, ఆరోగ్యమంటే యోగా అనే తరహాలో ఆరోగ్యానికి పర్యాయరూపం సంతరించుకున్న యోగాను ప్రపంచమంతటా మరింత విస్తరింపచేయాలి. పాశ్చాత్య పోకడలపై మోజు తగ్గించుకుని భారతీయ జీవనశైలిని అలవరచుకోవడం అత్యుత్తమం. యోగా సాధన వలన శారీరక, మానసిక ఆరోగ్యం సమకూరడమే కాకుండా మంచి ఆలోచనలతో ఆరోగ్యవంతమైన ప్రపంచం సాకారం కాగలదు. ముఖ్యంగా బాల్యదశలో ఉన్న విద్యార్థులంతా యోగాభ్యాసం ద్వారా శారీరక పటుత్వాన్ని, మానసిక వికాసాన్ని పెంపొందించుకుని చక్కని ఆరోగ్యంతో విద్యాబుద్ధులు నేర్చుకునిభారతీయసమాజాన్ని ఆరోగ్యవంతమైన సమాజంగా తీర్చిదిద్దాలి. యోగాను విద్యార్థులందరికీ తప్పని సరిచేయాలి. ఏకాగ్రత వలన బుద్ధి వికసిస్తుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. సక్రమంగా ఆలోచించే తత్వం అలవడుతుంది. నేటి ప్రపంచంలోనెలకొన్న అశాంతి, అలజడులకు మూలకారణం మనశ్శాంతి లేకపోవడం, మానసిక ప్రశాంతత పలుసమస్యల పరిష్కారానికి ఉత్తమ మార్గం. యోగా ప్రక్రియ మానసిక ప్రశాంతత చేకూర్చడమే కాకుండా సమాజం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు దోహదపడుతుందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. •

# యువతపై సోషల్ మీడియా ప్రభావం

కొలను వెంకటేశ్వర రెడ్డి

ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వాడకం మన నిత్య జీవితంలో ఒక అవసరంగా ఏర్పడింది. ఈ సోషల్ మీడియా ద్వారా ప్రపంచంలో ఏ మూలన ఏమి జరుగుతున్నా వివిధ అంశాలను, ముఖ్యంగా యువతను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. సోషల్ మీడియా ఫ్లాట్‌ఫారమ్‌లు మన కమ్యూనికేషన్, మన అభిప్రాయాన్ని వ్యక్తపరచడానికి, సమాచారాన్ని ప్రతీ ఒక్కరికీ తెలియచేసే అవకాశాలను పెంచుతుంది. కాని కొన్ని సందర్భాల్లో అవి మానసిక ఆరోగ్యానికి కూడా ప్రమాదాన్ని కలిగిస్తాయి. ఇటీవల ఒక కథనం ప్రకారం 2024లో భారతదేశంలో సోషల్ మీడియా వాడకం గణనీయంగా పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియా వినియోగంలో భారతదేశంలోనే సుమారు 462 మిలియన్ల మంది వినియోగదారులు ఉన్నారు. అనగా దాదాపు 32.2 శాతానికి సమానం. ఈ రోజు మనం యువత మానసిక ఆరోగ్యంపై సోషల్ మీడియా ప్రభావాన్ని, అనుకూలతలను, ప్రతికూల ప్రభావాలను గురించి తెలుసుకుందాం. కమ్యూనికేషన్, కనెక్టివిటీ, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ఫ్లాట్‌ఫారమ్‌లు భారతీయ యువత చదువుల రీత్యా చాలా దూరం ఉన్నప్పటికీ కుటుంబం, స్నేహితులతో కనెక్ట్ అవ్వడానికి సహాయపడతాయి. లింక్డ్‌ఇన్ వంటి ఫ్లాట్‌ఫారమ్‌లు ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్‌లో సహాయపడతాయి. ఈ ఫ్లాట్‌ఫారమ్స్ ద్వారా మనం అధ్యయనం చేస్తున్న రంగంలో అనుభవజ్ఞులైన వారి సలహాలు సూచనలు వారి అభిప్రాయాలు తెలుసుకోవచ్చు. సోషల్ మీడియా విద్యాపరమైన కంటెంట్, ట్యుటోరియల్‌లు, ఆన్‌లైన్ కోర్సులకు సులభమైన ప్రాప్యతను అందిస్తుంది. ఉదాహరణకు యూట్యూబ్ ద్వారా మనికి అవసరమైన కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఒక మంచి వేదిక. విద్యార్థులు అసైన్‌మెంట్‌లు, ప్రాజెక్టులలో సహ



కరించడానికి గూగుల్ క్లాస్‌రూమ్, ఫేస్‌బుక్ గ్రూప్స్ వంటి ఫ్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తారు. తరచుగా గణనీయమైన ఫాలోయింగ్‌లను పొందుతున్నారు. డబ్బు సంపాదన కూడా ఉంది. సామాజిక, రాజకీయ, పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచడానికి సోషల్ మీడియా ఒక శక్తివంతమైన సాధనం. భారతీయ యువతలో గణనీయమైన ఫాలోయింగ్ కలిగి ఉన్నాయి. సోషల్ మీడియా ఫ్లాట్‌ఫారమ్‌లు యువ వ్యాపారవేత్తలకు ఉత్పత్తులు, సేవలను విక్రయించడానికి మార్కెట్‌ను అందిస్తాయి. లింక్డ్‌ఇన్ వంటి సైట్‌లు, అప్‌వర్క్ వంటి ప్రత్యేక ఫ్లాట్‌ఫారమ్‌లు యువతకు ఫ్రీలాన్స్‌వర్క్, పనిచేసే అవకాశాలను కనుగొనడంలో సహాయపడతాయి. తోటివారి ఒత్తిడి, పోకడల కారణంగా సోషల్ మీడియా ఫ్యాషన్, జీవనశైలి ఎంపికలు, వ్యక్తిగత ఆకాంక్షలను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. సోషల్ మీడియా భారతీయ యువతకు అనేక ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ దాని ఉపయోగంతో అనేక ముఖ్యమైన ప్రతికూలతలు, సవాళ్లు కూడా ఉన్నాయి. సోషల్ మీడియాను రోజు మూడు గంటలకన్నా ఎక్కువగా ఉపయోగించడం వల్ల ఆందోళన, డిప్రెషన్ భావాలకు దారితీయవచ్చు. అలాగే ఆన్‌లైన్ వేధింపులు, బెదిరింపులవల్ల తీవ్రమైన మానసికక్షోభకి గురవుతున్నారు. సోషల్ మీడియా వాడకం కూడా ఒక వ్యసనంగా మారి రోజువారీ కార్యకలాపాలకు, బాధ్యతలపై ప్రభావితం చూపిస్తుంది. సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడపడం వల్ల విద్యార్థులు చదువులు, ఉద్యోగస్తుల పని, ఇతర ముఖ్యమైన కార్యకలాపాల నుండి దృష్టితగ్గిపోతుంది. తద్వారా వాయిదా వేయడం నిర్లక్ష్యానికి దారితీస్తుంది. ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం గోప్యతా ఉల్లంఘనలకుదారి తీయవచ్చు. యువతను లక్ష్యంగా చేసుకుని దొంగతనం, హ్యాకింగ్, ఫిషింగ్ స్కామ్‌లు వంటి సైబర్ నేరాలప్రమాదం ఎక్కువగాఉంది. ఈ మీడియాద్వారా తప్పుడు సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతుంది. ఇది అపోహలకు, కొన్నిసార్లు ప్రమాదకరమైన చర్యలకు దారి తీస్తుంది. •

# రాజకీయ పార్టీలకు ఓటు నేర్పిన పాఠాలు

ఎస్.ఎ.సంపత్ కుమార్

పార్లమెంట్ ఎన్నికలలో తమకు ఎదురేలేదని విర్రవీగిన పార్టీలకు ఈ ఫలితాలు అనేక గుణపాఠాలు నేర్పాయి. మాకు అన్ని సీట్లు, ఇన్ని సీట్లు అంటూ జబ్బలు చరుచుకున్న పార్టీలకు ఎన్నికల ఫలితాలు దిమ్మతిరిగి షాక్‌ను ఇచ్చాయి. జాతీయ స్థాయిలో, రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఫలితాలు రాజకీయ విశ్లేషకులు, సర్వే సంస్థలు సైతం ఊహించని విధంగా ఫలితాలు వెలువడ్డాయి. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలు విలక్షణమైన తీర్పును ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ఓటర్లు తమ పరిణతిని ప్రదర్శించారు. ఎగ్జిట్ పోల్స్ అందించడంలో తమకు ఎదురేలేదని చెప్పుకున్న సర్వే సంస్థలు ఇచ్చిన సర్వేలు తలకిందులయ్యాయి. తమకు సొంతంగా 370 సీట్లు, ఎన్డీయే కూటమికి 400 సీట్లు దాటుతాయని బిజెపి నాయకులు ప్రగల్భాలు పలికారు. ఔర్ ఏక్‌బార్ చార్ సౌ బార్, ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదంతో బిజెపి ఎన్నికల ప్రచారం చేసింది. కానీ బిజెపి కేవలం 241సీట్లు మాత్రమే సాధించింది. ఎన్డీయే 293 సీట్లనే గెలవడం బిజెపి శ్రేణులను దిగ్భ్రాంతికి గురి చేసింది. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే 272 సీట్లు అవసరం. కానీ సొంతంగా బిజెపి మెజార్టీ అవసరమైన సీట్లు సాధించలేక చతికిలపబడింది. చివరకు తన మిత్రపక్షాలతో కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితిని ప్రజలు కల్పించారు. తమకు ఎదురే లేదని విర్రవీగిన బిజెపికి చెందిన 13 మంది కేంద్రమంత్రులు ఓటమి పాలయ్యారు. 400కుపైగా సీట్లు సాధించాలన్న బిజెపి కలలు కల్లలయ్యాయి. కాంగ్రెస్‌కు 50 సీట్లు కూడా రావని బిజెపి ప్రచారం చేసింది. కానీ కాంగ్రెస్ తన మిత్రపక్షాలతో కలుపుకుని ఇండియా కూటమితో 233 స్థానాలు గెలిచి బిజెపికి షాక్ ఇచ్చింది. పార్లమెంట్‌లో బలమైన ప్రతిపక్షంగా అవతరించింది. 2019 ఎన్నికల్లో ఎన్డీయే 353 గెలుచుకోగా, ప్రస్తుతం 293 స్థానాలకు దిగజారిపోయింది. దీనితో ఎన్డీయే 60స్థానాలను కోల్పోయినట్లయింది. అదే ఇండియా కూటమి 2019లో 91 సీట్లు గెలుచుకోగా, ప్రస్తుతం 233 స్థానాలు సాధించి తన బలాన్ని గణనీయంగా పెంచుకున్నది. గతంతో పోలిస్తే ఇండియా కూటమికి 142 సీట్ల ఆధిక్యం లభించింది. అదే విధంగా రాష్ట్రంలో తన పార్టీ తప్ప వేరే పార్టీలు ఉండకూడదని కెసిఆర్ భావించారు. తాను శాశ్వతంగా తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉంటానని ఆయన భావించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన కెసిఆర్‌కు పార్లమెంట్ ఎన్నికలు శరాఘాతంగా పరిణమించాయి.




రాష్ట్రంలో మరే పార్టీ ఉండకూడదని ఆయన అనుకుంటే ఆయన పార్టీనే లేకుండా చేసే పరిస్థితిని ప్రజలు కల్పించారు. తనపై తీవ్ర విమర్శల దాడి చేస్తున్న రేవంత్‌ను అరెస్టు చేసి జైలుకు పంపిస్తే ఆయనకు రాజకీయ భవిష్యత్తు ఉండదని కెసిఆర్ తలపోశారు. కానీ ఆయనే కెసిఆర్‌ను ఓడించి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవటం విధివిచిత్రం కాదా! రాష్ట్రంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రెండు జాతీయపార్టీలకు సమానంగా చెరో 8సీట్లను ఇచ్చి ఓటర్లు సమన్యాయం చేశారు. ఈరాష్ట్రానికి తాను మహారాజునని, ఈ రాష్ట్రం తనకు జాగీరు అని, ఈ రాష్ట్రానికి తాను శాశ్వత ముఖ్యమంత్రినని అనుకున్న కెసిఆర్‌కు ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లోసున్నాకు సరిపెట్టారు. పార్లమెంట్ ఎన్నికలతోపాటు కంటోన్మెంట్ ఉప ఎన్నిక, పట్టభద్రులు, ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో బిఆర్ఎస్ సిట్టింగ్ సీట్లు కోల్పోవడంతో బిఆర్ఎస్ శ్రేణులు తీవ్ర నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోయారు. ఈ ఓటమితో లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ప్రాతినిధ్యమే లేకుండాపోయింది. నిన్నటివరకు అధికారం చెలాయించిన బిఆర్ఎస్ ఏకంగా ఏడు స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది. 14 చోట్ల మూడవ స్థానానికి ఆ పార్టీ పరిమితమైంది. హైదరాబాద్‌లో 4వస్థానానికి ఆ పార్టీ దిగజారిపోయింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఓట్లలో సగంకూడా ఆ పార్టీ తెచ్చుకోలేకపోయింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్లలో 37.35 శాతంతో 87.53 లక్షలఓట్లు ఆ పార్టీ సాధించింది. కానీ ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో 16.68శాతంతో దాదాపు 36.38లక్షల ఓట్లకే ఆ పార్టీ పరిమితమైంది. కొద్దినెలల వ్యవధిలో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ 60శాతం ఓట్లు కోల్పోయింది. పార్లమెంట్‌లో తమ గొంతుకను వినిపించడం కోసం గెలిపించాలని ప్రచారం చేసిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు గొంతుకే లేకుండా చేశారు. ఆంధ్రాలో తాను 30 యేళ్ల అధికారంలో కొనసాగుతానని జగన్ ప్రగల్భాలు పలికారు. వైనాట్ 175 అనే నినాదం ఇచ్చారు. తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఆయన నరకం చూపించారు. ప్రతిపక్ష నాయకులపై పగబట్టి వారినందరినీ జైళ్లకు పంపారు. తెలుగుదేశం హయాంలో పనిచేసిన అధికారులను సైతం వదలకుండా వారిపై కక్షసాధింపు చర్యలకు దిగారు. చంద్రబాబును జైలుకు పంపితే ఆ పార్టీ ఖతం అవుతుందని ఆయన భావించారు. కానీ ఈఎన్నికల్లో వైనాట్ 175 అని పలికిన జగన్ పార్టీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారు. కేవలం నాలుగు పార్లమెంట్, 11 అసెంబ్లీ స్థానాల్లో మాత్రమే గెలిపించి అడ్రస్‌లు గల్లంతు చేశారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు వైఎస్ఆర్ పార్టీకి కోలుకోలేని దెబ్బగా పరిణమించింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్యమే లేకుండా చేశారు. అయినా తనకే ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తారనే భ్రమలో ఆయన చివరివరకు గడిపారు. కెసిఆర్, జగన్‌ది గురుశిష్యులబంధం. గురుశిష్యులిద్దరూ ఒకేతరహా పాలన చేశారు. ఒకే ఫలితాన్ని పొందారు. ఇప్పుడు వారిని ఓదార్చే వారే కరవయ్యారు. అధికారం ఉన్నదనే అహంభావంతో ఆకాశంలో విహరిస్తున్న నేతలను ప్రజలు నేలపైకి దింపారు. ఎంత ఎత్తుకు ఎగిరినా చివరకు నేలపైకి దిగాలనే సత్యాన్ని ప్రజలు ఓటు ద్వారా గుర్తు చేశారు. •

# 37కు పెరిగిన కల్తీమద్యం మృతులు



## 55 మందికి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స

## మృతుల కుటుంబాలకు పదిలక్షల పరిహారం

## ఇద్దరు మంత్రులకు ప్రత్యేక బాధ్యతలు: సిఎం స్టాలిన్

**చెన్నై,జూన్ 20:** రాష్ట్రంలోని కాళ్లకురిచి జిల్లాలో కల్తీమద్యం సేవించడంద్వారా మృతిచెందిన వారి సంఖ్య 37కి పెరిగింది. వీరుకాకుండా మరో 55 మందిపరిస్థితి విషమించడంతో వారంతా ఆసుపత్రుల్లో చికిత్సలుపొందుతున్నారు. వారిలో 18 మందిని పుదుచ్చేరిలోని జిప్‌మర్‌కు తరలించగా మరో ఆరుగురిని సేలమ్‌లోని వైద్య కళాశాలకు తరలించారు. బాధితుల్లో ఎక్కువ శాతం కరుణాపురం ప్రాంతానికి చెందినవారు. తన కొడుకు తీవ్రంగా కడుపునొప్పి వస్తోందని చెప్పాడని, కళ్లుతెరవడానికి కూడా కష్టంగానే కనిపించాడని సారాసేవించినట్లు చెప్పాడన్నది. తొలుత ఆసుపత్రిలో చేర్చుకోడానికి నిరాకరించారని, తాగి ఉన్నందున కష్టం అవుతుందన్నారని ఆమె వాపోయింది. రాష్ట్రప్రభుత్వం అన్ని మద్యం షాపులను మూసేయించాలని ఆమెడిమాండ్‌చేసింది. ఈకల్తీ సారాకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసారు. కల్తీమద్యం వల్లనే ఈ మరణాలు సంభవించినట్లు కూడా సీనియర్‌పోలీసు అధికారి ధృవీకరించారు. అయితే మృతులు కచ్చితంగా ఏది సేవించారనేది కూడా నిర్ధారణ చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు వ్యక్తులు సరఫరాచేసిన కల్తీ సరుకును సేవించడంవల్లనే మృతిచెందినట్లు సీనియర్ అదికారి తెలిపారు. ప్యాకెట్లలో ఉన్న సారాను 26 మంది వ్యక్తులు సేవించారని రాష్ట్రప్రభుత్వం ప్రకటన జారీచేసింది. ఈప్యాకెట్లలో విషపూరితమైన మెథనాల్ ఉందని నిర్ధారించింది. రాష్ట్రప్రభుత్వం జిల్లా పోలీస్ చీఫ్ సమయ్‌సింగ్‌మీనాను సస్పెండ్‌చేసి ఆతని స్థానంలో రజత్ చతుర్వేదిని నియమించింది. కలెక్టర్ శ్రావణ్ జతావత్ స్థానంలో ఎంఎస్‌ప్రశాంత్‌ను నియమించారు. మధ్యనిషేధ విబాగంలో ఉన్న డిఎస్‌పి ర్యాంకు అధికారి, ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, అనేకమంది ఎస్‌ఐలను కూడా సస్పెండ్‌చేసారు. ఈ కేసు దర్యాప్తును రాష్ట్రప్రభుత్వం సిబిసిఐడికి అప్పగించింది. నిందితులను అరెస్టుచేసారని, అధికారులపైనా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం స్టాలిన్ వెల్లడించారు. మొత్తం ఈ కేసులో కీలక వ్యక్తుల ప్రమేయంపైనా దర్యాప్తుచేస్తామని ప్రజలు కూడా ఇలాంటి వ్యక్తుల ఆచూకీ తెలియజేయాలని చెప్పారు. ఆరోగ్యమంత్రి మాసుబ్రహ్మణియమ్‌ను కాళ్లకురిచికి వెళ్లి వారికి తక్షణ వైద్యసాయం అందేటట్లు చూడాలన్నారు. అలాగే రిటైర్డ్ జడ్జి జస్టిస్ బి గోకుల్‌దాస్ అధ్యక్ష తన విచారణ కమిటీని కూడా నియమించారు. మృతుల కుటుంబాలకు పది లక్షలచొప్పున పరిహారం కూడా ప్రకటించారు. అక్రమ బ్రూవరీలు, అక్రమంగా మెథనాల్ విక్రయిస్తున్న వారిని అందరినీ అరెస్టుచేయాలని, ఈ విషపూరిత రసాయనాన్ని ధ్వంసంచేయాలని ఆదేశించారు. గత ఏడాది కూడా ఇలాగే కల్తీమద్యం సేవించి 22 మంది చనిపోయారు.

ఎఐఎడిఎంకె చీఫ్ ప్రతిపక్ష నేత ఎడప్పాడి కె పళనిసామి మాట్లాడుతూ డిఎంకె ప్రభుత్వం అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టలేకపోయిందని, అందువల్లనే సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని మండిపడ్డారు. మెథనాల్ విషపూరిత రసాయనం కాదన్నంత కాలం ఇలాగే జరుగుతుంటాయని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర బిజెపి చీఫ్ అన్నామలై మాట్లాడుతూ గత ఏడాది 22 మంది చనిపోయిన తర్వాత కూడా రాష్ట్రప్రభుత్వం గుణపాఠం నేర్చుకోలేదని అన్నారు. రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుచేస్తూ ప్రభుత్వం అక్రమ, కల్తీ మద్యం అరికట్టడంలో పూర్తిస్థాయి చర్యలు చేపట్టలేపోతున్నదని అందుకే కల్తీమద్యం వినియోగం పెరిగిపోయిందని పోస్టుచేసారు. ఈపరిస్థితి ఆందోళన కలిగించే అంశం అని గవర్నర్ అన్నారు.



పశ్చిమ బెంగాల్‌లోని తీస్తాబజార్‌లో భవనాలు మునిగేలా ప్రవహిస్తున్న తీస్తానది వరద ఉధృతి



# 65 శాతం రిజర్వేషన్లు రద్దు

## పాట్నా హైకోర్టు సంచలన తీర్పు

**పాట్నా, జూన్20:** బీహార్‌లో నితీశ్‌కుమార్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. విద్య, ఉద్యోగ రంగాల్లో బిసి, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను 65 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పాట్నా హైకోర్టు కొట్టివేసింది. ఈ పెంపు రాజ్యాంగ విరుద్ధమన్న న్యాయస్థానం 65శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తూ గురువారం సంచలన తీర్పు వెలువరించింది. బీహార్ వ్యాప్తంగా కులగణన చేపట్టి ఆ నివేదికను నితీష్ సర్కార్ గతేడాది నవంబరులో అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. అదే సమయంలో విద్య, ఉద్యోగ రంగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లను పెంచుతూ సవరణ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దాంతో ఎస్సీలు, ఎస్టీలు, ఇతర వెనుకబడిన వర్గాలు, అణగారిన వర్గాల రిజర్వేషన్లు 50 శాతం నుంచి 65 శాతానికి పెరిగాయి. ఇక, ఆర్థికంగా వెనుకబడినవారిని ఉద్దేశించిన 10 శాతం రిజర్వేషన్లు కలిపితే మొత్తం రిజర్వేషన్లు 75 శాతానికి చేరాయి. ఈ పెంపుతో ఎస్సీలకు 16 నుంచి 20 శాతం, ఎస్టీలకు ఒక శాతం నుంచి రెండు శాతం, ఒబిసి, ఇబిసిలకు కలిపి 30 శాతం ఉన్న రిజర్వేషన్ 43 శాతానికి పెరిగింది. అయితే ఈ పెంపుపై కొన్ని వర్గాల నుంచి అభ్యంతరం వ్యక్తమైంది. ఈ క్రమంలోనే హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం ఈ యేడాది మార్చిలో తీర్పును రిజర్వు చేసింది. తాజాగా 65 శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తూ గురువారం తుది తీర్పు వెలువరించింది.



# రీల్స్ పిచ్చి పీక్స్..

## యువతి డేంజరస్ స్టంట్!

**పుణె, జూన్ 20:** రీల్స్ కోసం ఓ యువతి ఎత్తయిన భవనం నుంచి వేళాతుండగా.. మరో యువకుడు ఆమె చేతిని పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. టీనేజర్ల చర్యపై నెటిజన్లు మండిపడ్డారు. తక్కువ సమయంలో సోషల్ మీడియాలో ఫేమస్ ఐపోయేందుకు కొందరు ఎంచుకుంటున్న మార్గం రీల్స్. వాటికోసం సాహసాలకు తెగిస్తున్నారు. ప్రమాదరకర స్టంట్లకు పాల్పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. అయినప్పటి కొందరిలో మాత్రం మార్పు కొరవడింది. తాజాగా రీల్స్ మోజులో పడిన ఇద్దరు టీనేజర్లు.. వాటి కోసం కిందడేంజరస్ స్టంట్స్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. ఎత్తయిన భవనం నుంచి ఓ యువతి కిందకు వేలాడుతూ ఉండడం వీడియోలో కనిపిస్తోంది. మరో యువకుడు పై నుంచి ఆమె చేతిని పట్టుకుని ఉన్నాడు. కిందనున్న హైవేపై భారీ వాహనాలు వెళుతున్నాయి. ఏ మాత్రం పట్టుజారినా యువతి ప్రాణాలు గాల్లో కలిసిపోయేవీ. ఈ తతంగాన్ని వారి స్నేహితులు కెమోరాలోలన చిత్రీకరించారు. ఈ ఘటన పుణెలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. టీనేజర్ల చర్యపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పోలీసులు వెంటనే వీరిని అదుపులో తీసుకోవాలి' అని ఒకరు … 'ఆలోచన ఉన్న వారు ఇలాంటి సాహసాలకు పాల్పడ్డారు. దీని ద్వారా వారు సమాజానికి ఏం చెప్పాలనుకుంటున్నారు' అని మరొకరు పోస్టు పెట్టారు. రీల్స్ కోసం డేంజరస్ స్టంట్లకు పాల్పడేవారిని అరెస్టు చేయాలి'అంటూ కామెంట్లతో మండిపడ్డారు.

# రాజ్‌భవన్‌లో నాకు భద్రత లేదు..



## బెంగాల్ గవర్నర్ సంచలన వ్యాఖ్యలు

**కోల్‌కతా, జూన్20:** పశ్చిమబెంగాల్‌లో గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వం మధ్య వివాదం రోజురోజుకీ ముదురుతోంది. రాజ్‌భవన్‌లో ప్రస్తుతమున్న కోల్‌కతా పోలీసులతో తనభద్రతకు ముప్పు ఉందని గవర్నర్ సివి ఆనంద్‌బోస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం విధుల్లో ఉన్న ఇన్ చార్జి అధికారి, ఆయన బృందం వల్ల నా వ్యక్తిగత భద్రతకు ముప్పు ఉంది. అలా అనడానికి నా దగ్గర ఆధారాలున్నాయి. ఈ విషయంపై ఇప్పటికే నేను సిఎం మమతాబెనర్జీకి సమాచారం ఇచ్చాను. కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు లేవు అని బోస్ ఆందోళన వ్యక్తం చేశారు. తన అధికారిక నివాసంలో ఉన్న పోలీస్‌సిబ్బంది తనపై నిఘా ఉంచారంటూ ఇప్పటికే ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. బయటి వ్యక్తుల ప్రభావం వల్ల వారు అలా చేస్తున్నారని గవర్నర్ భావిస్తున్నారు.

ఇదిలా ఉంటే రెండు రోజుల క్రితం రాజ్‌భవన్ పోలీసులపై గవర్నర్ తీవ్రఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. వారు తక్షణమే అధికారిక నివాస పరిసరాలను విడిచివెళ్లిపోవాలని ఆదేశించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన దాడుల బాధితులతో కలిసి తనను కలిసేందుకు వచ్చిన అసెంబ్లీలో విపక్ష నేత సువేందు అధికారిని పోలీసులు అడ్డుకోవడమే ఇందుకు కారణమని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

దీనిపై సువేందు కలకత్తా హైకోర్టుకు వెళ్లగా, అనుమతి ఉంటే గవర్నర్‌ను కలిసేందుకు వారిని రాజ్‌భవన్‌లోకి పంపాల్సిందేనని కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ వ్యవహారం తర్వాత పోలీసుల తీరుపై గవర్నర్ తీవ్రంగా మండిపడ్డారు. తన ఆదేశాలను వారు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

# బిజెపి గుప్పిట్లో వర్సిటీలున్నంతకాలం

# లీకేజిలు తప్పవు!: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,జూన్ 20:** దేశంలోని యూనివర్సిటీలన్నింటినీ బిజెపి, వాటి మాతృసంస్థల గుప్పిట్లో ఉన్నంతకాలం ఇలాగే లీకులు జరుగుతుంటాయని ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లో జరిగిన వ్యాపం కుంభకోణం ఇపుడు దేశవ్యాప్తంగా విస్తరించిందని, బిజెపి, వాటిమాతృసంస్థల గుప్పిట్లోకి యూనివర్సిటీలన్ని వెళ్లిపోయాయని, అలా కొనసాగుతున్నంతకాలం ఈ కీలకమైన పరీక్షల్లో అవకతవకలు జరుగుతాయన్నారు. విద్యాసంస్థలను భ్రష్టుపట్టించి చెడిపేసాయని వాటి గుప్పిట్లో ఉన్నంతకాలం పేపర్ లీకులు కొనసాగుతూనే ఉంటాయని రాహుల్ పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు యువత ఆశలకు ఈ లీకులు గండికొడుతున్నాయని ఆయన చెపుతూ బిజెపి పాలిత రాష్ట్రాలే ఈ లీకులకు కేంద్రస్థావరాలుగా మారాయన్నారు. ఈవ్యవస్థను ఇపుడు వాళ్లే దేశవ్యాప్తం చేసారని మండిపడ్డారు. వ్యాపం మధ్యప్రదేశ్‌లో జరిగిందని, ఇపుడు ప్రభుత్వం ఈ కుంభకోణాన్ని దేశవ్యాప్తం చేసిందన్నారు. పేపర్ లీకేజిలను అరికట్టలేకపోతుండటం వల్లనే యువత భవిష్యత్తు అంధకారమయం అవుతున్నదన్నారు. నీట్‌ఫలితాలు వెల్లడి అయినప్పటి నుంచి దేశం మొత్తం విద్యార్థుల నిరసనలతో దద్దరిల్లుతోందని, 1500 మంది విద్యార్థులకు ఒకేసారి గ్రేస్‌మార్కులు వచ్చాయని, లెక్కలేనంతమందికి పూర్తిమార్కులు రావడం ఎలా సాధ్యం అయిందంటూ విద్యార్థులు గగ్గోలు చేస్తున్నా కేంద్రానికి పట్టనట్లే ఉందని అన్నారు. నలుగురిని అరెస్టుచేయడంతో వారంతా పేపర్ లీకేజి అయిందని అంగీకరించినా కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. దీన్నిబట్టిచూస్తే పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం కూడా రాజీపడినట్లు తెలుస్తోందన్నారు. ఇదిలా ఉంటే నీట్ పరీక్షల్లో పేపర్ లీకేజిలకు కాంగ్రెస్ మిత్రపక్షం ఆర్జెడిలే బాధ్యులని బిజెపి మీడియా సెల్ చీఫ్ అమిత్ మాలవీయ పేర్కొన్నారు.

# హజ్ యాత్రలో తీరని విషాదం..



## వడదెబ్బతో 90 మంది భారతీయులు మృతి


**న్యూఢిల్లీ, జూన్ 20:** హజ్ తీర్థయాత్ర కోసం ఈ యేడాది వెళ్లిన వారిలో ఇప్పటివరకు 90 మంది భారతీయులు మరణించారని అధికారులు తెలిపారు. వివిధ దేశాల నుంచి వచ్చిన వారిలో ఇప్పటి వరకు వెయ్యికిపైగా మృతి చెందినట్లు సమాచారం. వీటిలో అత్యధిక మరణాలు వడదెబ్బ కారణంగానే జరిగినట్లు వెల్లడించారు. పలువురు భారతీయులు అదృశ్యమైనట్లు గుర్తించారు. వారి ఆచూకీ ఇప్పటివరకు తెలియరాలేదు.

ఈ యేడాది ప్రపంచవ్యాప్తంగా 18.3 లక్షల మంది హజ్ యాత్రకు హాజరయ్యారు. హజ్‌యాత్రలో మృతి చెందిన వారిలో 300 మంది ఈజిప్టు వాసులు ఉన్నారు. మక్కాలో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల సెల్సియస్‌కు చేరడంతో వృద్ధులు వేడికి తట్టుకోలేక ఉక్కిరి బిక్కిరయి చనిపోతున్నారు. ఈ యాత్రకు హాజరైన వారిలో 22 దేశాలకు చెందిన 16 లక్షల మంది ఉన్నారని హజ్ నిర్వాహకులు వెల్లడించారు.

వివిధ కారణాలతో చనిపోయిన యాత్రికులు మృతదేహాలను మక్కాలోని అల్ ముయిసెమ్ ఆసుపత్రిలో భద్రపరిచామని, కుటుంబసభ్యులకు అప్పగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. మరోవైపు అదృశ్యమైన వారిని గుర్తించేందుకు చర్యలు చేపట్టామని ఈజిప్టు ప్రభుత్వ యంత్రాంగం తెలిపింది. ఇండోనేషియా, ఇరాన్, సెనెగల్, ట్యూనిషియా, ఇరాక్, కుర్దిష్ ప్రాంతానికి చెందిన వాళ్లు కూడా మృతుల్లో ఉన్నారు.

గతేడాదితో పోలిస్తే ఈ యేడాది మూడు రెట్లు అధికంగా ప్రాణాలు కోల్పోయారు. గతేడాది 240 మరణాలునమోదు కాగా వీరిలో ఇండోనేషియాకు చెందినవారు ఎక్కువగా ఉన్నారు. అసలే ఎడారి ప్రాంతం కావడంతో ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా ఉంటాయని యాత్రికులంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హజ్‌కి వచ్చే యాత్రికులకు సూచిస్తున్నారు. ముస్లింలు హజ్‌యాత్రను ఎంతో పవిత్రంగా భావిస్తారు. జీవిత కాలంలో ఒకసారైనా ఈ యాత్రకు వెళ్లాలని అనుకుంటారు.

# పుతిన్‌కు కిమ్ రిటర్న్ గిఫ్ట్‌గా శునకాలు!



**ప్యాంగ్‌యాంగ్, జూన్ 20:** రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ రిటర్న్‌గిఫ్ట్ ఇచ్చారు. అవేమిటో తెలుసా? పంగ్సన్ అనే వేటాడే శనకాలు. ఈ విషయాన్ని ఆ దేశ మీడియా సంస్థ కెసిఎన్ఎ వెల్లడించింది. పుతిన్, కిమ్ కలిసి తెల్లటి శునకాలను చూస్తున్న విడియోను ప్రసారం చేసింది. ఇవి ఉత్తర కొరియాలోని ఉత్తర భాగంలోనే మాత్రమే కనిపిస్తుంటాయి. పుతిన్‌కు శునకాలు అంటే చాలా ఇష్టం. గతంలో కొందరు దేశాధ్యక్షుడు ఆయనకు అరుదైన కుక్కలను బహూకరించిన సందర్భాలున్నాయి. వీరిద్దరిని తిలకించేందుకు ప్యాంగ్‌యాంగ్ వీధుల్లోకి పెద్దఎత్తున జనం తరలి వచ్చారు. ఈ సందర్భంగా పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పుతిన్‌కు 21-గన్ సెల్యూట్‌ను కూడా చేశారు.

ఇక పుతిన్ కూడా కిమ్‌కు రెండో ఆరుస్ లిమోసిన్ కారును బహూకరించారు. గతంలో ఒకటి ఇచ్చిన సంగతి తెలిసిందే. వీటితోపాటు ఒక టీసెట్‌ను కూడా అందజేశారు. ఇరువురు దేశాధినేతలు ఆ కారులో కొద్దిసేపు షికారు చేశారు. కిమ్ వద్ద ఉన్న అరుదైన తెల్ల గుర్రాన్ని కూడా పుతిన్ పరిశీలించారు. ఆరుస్ కారు రెట్రోస్టైల్‌లో తయారుచేసిన సోవియట్ కాలం నాటి జిల్ లిమోసిన్. ఇది రష్యా అధ్యక్షుడి కాన్వాయ్‌లో కూడా ఉంటుంది.

కిమ్‌కు కార్లపై విపరీతమైన వ్యామోహంఉన్న విషయం తెలిసిందే. ఈ యేడాది ఫిబ్రవరిలో కూడా క్రెమ్లిన్ నుంచి ఒక లిమోసిన్‌ను ప్యాంగ్‌యాంగ్‌కు ఇచ్చారు. ఉత్తరకొరియా పాలక కుటుంబం వద్ద బెంజ్, రోల్స్‌రాయిస్ కార్ల కలెక్షన్ ఉంది.

# కెనడా ఉగ్రజాబితాలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్!

**టోరోంటో, జూన్ 20:** శక్తివంతమైన రివల్యూషనరీ గార్డ్ కోర్ దళాన్ని ఉగ్రవాద సంస్థ జాబితాలో చేర్చింది. దీనిపై స్పందించింది. ఇరాన్‌లో రివల్యూషనరీ గార్డ్స్ కోర్ దళం అత్యంత శక్తిమంతమైంది. ఆ దేశ రక్షణ,వ్యూహాత్మక కార్యకలాపాల్లో దీని పాత్ర కీలకం. అయితే .. ఈ దళం పనితీరు కెనడా ప్రభుత్వం గుర్రుగా వుంది.తమ దేశ తీవ్రవాద సంస్థ జాబితాలో ఐఆర్‌జీసీని చేర్చింది. దీనిపై ఇరాన్ స్పందించింది. కెనడా చర్యను ఖండిస్తూ.. ఇరాన్ దళం విషయంలో అవివేకంతో ప్రవర్తిస్తోందని మండిపడింది. కెనడా తీసుకున్న ఈ నిర్ణయం ఐఆర్‌జీసీ చట్టనిబద్ధత, శక్తిపై ఎలాంటి ప్రభావం చూపదని విదేశాంగ అధికార ప్రతినిధి నాజర్ కనానీ పేర్కొన్నారు. తెలివి తక్కువ,రాజకీయ ప్రేరిపితమైన కుట్రపూరిత చర్యగా అభివర్ణించారు. ట్రూడో సర్కారు చర్యలపై స్పందించేందుకు టెహ్రాన్‌కు హక్కు ఉందని పునరుద్ఘాటించారు. ఇరాన్ ఐఆర్‌జీసీలో ఖుద్స్ ఫోర్స్ అనే విభాగం విదేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. రివల్యూషనరీ గార్డ్స్ ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదాన్ని ఎగదోస్తోందని గతంలో పాశ్చాత్య దేశాలు ఆరోపించాయి. దీంతో 2019లోనే అమెరికా ఐఆర్‌జీసీని ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చిన సంగతి తెలిసిందే. తాజాగా కెనడా కూడా ఇలాంటి నిర్ణయం తీసుకొంది.

# ఫిలిప్పీన్స్ నేవీపై చైనా దళాలు దాడి

## దక్షిణ చైనా సముద్రంలో గల్వాన్ తరహా ఘటన



**బీజింగ్, జూన్ 20:** ఫిలిప్పీన్స్ దళాల పడవలపై చైనాకు చెందిన కోస్ట్‌గార్డ్ బలగాలు దాడులు చేశాయి. వారి పడవలను కత్తులు, గొడ్డళ్లు, సుత్తులతో ధ్వంసం చేయడానికి యత్నించాయి. ఈ ఘటన ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచింది. దీనిపై ఫిలిప్పీన్స్ అధికారులు స్పందిస్తూ.. తమ నౌకాదళానికి చెందిన రెండు బోట్లు సెకండ్ థామస్‌షోల్‌కు ఆహారం, ఇతర వస్తువులను తీసుకెళ్తుండగా చైనా దళాలు దాడి చేసినట్లు వెల్లడించారు.

బీజింగ్ దళాలు తొలుత ఫిలిప్పీన్స్ దళాలతో వాదనకు దిగి.. అనంతరం ఆ బోట్లలోకి చొరబడ్డాయి. మనీలా పడవల్లో ఉన్న బాక్సుల్లోని ఎం4 రైఫిల్స్‌ను వారు స్వాధీనం చేసుకొన్నారు. వీటితోపాటు అక్కడే ఉన్న నేవిగేషన్ పరికరాలను కూడా సీజ్ చేశారు. ఈ ఘటనలో ఫిలిప్పీన్స్ దళాల్లోని పలువురు గాయపడ్డారు. ఒక సైనికుడి బొటనవేలు తెగిపోయింది. పడవలు ఎటు కదలకుండా చైనా దలాలు చుట్టుముట్టాయి.

ఫిలిప్పీన్స్ ఆర్మీ చీఫ్ జనరల్ రోమియో బ్రవ్నెర్ జూనియర్ ఓ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఈ ఘటనపై స్పందిస్తూ.. చైనా దళాలను సముద్రపు దొంగలతో పోల్చారు. 'చైనా కోస్ట్‌గార్డ్ వద్ద పదునైన ఆయుధాలున్నాయి. మా సైనికులు ఒట్టిచేతులతో పోరాడారు. మా ఆయుధాలు, పరికరాలను తక్షణమే తిరిగి ఇవ్వాలి. అంతేకాదు వారు కలిగించిన నష్టానికి పరిహారం చెల్లించాలి' అని డిమాండ్ చేశారు. తమ దళాల సంఖ్య తక్కువగా ఉన్నా.. ధైర్యంగా చైనాపై పోరాడాయని ఆయన కొనియాడారు. యుద్ధాలను నివారించాలన్నది తమ లక్ష్యమని పేర్కొన్నారు. మరోవైపు చైనా విదేశాంగశాఖ ఈ ఘర్షణపై స్పందించింది. 'చైనా కోస్ట్‌గార్డ్ దళాలు చట్టపరమైన చర్యలు తీసుకొని.. ఫిలిప్పీన్స్ పడవలో అక్రమ ఆయుధ సరఫరాను అడ్డుకొన్నాయి. ఆ దేశ సైనికులపై ప్రత్యక్ష చర్యలు తీసుకోలేదు' అని పేర్కొంది.

కోస్ట్‌గార్డ్ చట్టంలో సరికొత్త నిబంధనను డ్రాగన్ గత శనివారం అమలులోకి తెచ్చింది. దీని ప్రకారం జల సరిహద్దులను అతిక్రమించిన విదేశీయులను బీజింగ్ బలగాలు 30 నుంచి 60 రోజులపాటు నిర్బంధించే అవకాశాన్ని కల్పించింది. ఈ చట్టం కల్పించిన అధికారాలతోనే చైనా తీర రక్షక సిబ్బంది తాజాగా దాడికి తెగబడినట్లు తెలుస్తోంది. దక్షిణ, తూర్పు చైనా సముద్రాలు తనవేనని బీజింగ్ వాదిస్తోంది. ఇప్పుడు వాటిల్లోకి వచ్చే సమీప దేశాల సిబ్బందిని బంధించేందుకు ఈ చట్టం స్వేచ్ఛనిచ్చినట్టయింది. ఇటీవలే ఫిలిప్పీన్స్ నౌకను ఢీకొట్టడం గమనార్హం.

# దేశం మొత్తం చిమ్మచీకట్లో ..

## కొన్ని గంటలు నరకం అనుభవించిన ఈక్వెడార్!

**క్విటో,జూన్ 20 :** ఈక్వెడార్ దేశం మొత్తం కొన్ని గంటలపాటు చిమ్మచీకట్లో ఉండిపోయింది. ఈ దేశంలో విద్యుత్తు వ్యవస్థ కుప్పకూలిపోయింది. నగరం మొత్తం ఒకేసారి కరెంట్ పోతేనే మనం విలవిల్లాడుతాం. అలాంటిది దేశం మొత్తం కొన్ని గంటలపాటు విద్యుత్తు లేకపోతే పరిస్థితి ఎమిటి? అస్పత్రులు, ఇళ్లు సబ్‌వేవ్‌లు, రైల్వే లైన్లు ఇలా ప్రతీ ఒక్క వ్యవస్థ అస్తవ్యస్తమైపోతోంది. ఇలాంటి పరిస్థితి దక్షిణ అమెరికా ఈక్వెడార్‌లో తలెత్తింది. ఇక్కడ దేశం మొత్తం ఒకేసారి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జనజీవనం ఒక్కసారిగా స్తంభించింది. ట్రాఫిక్ సిగ్నళ్ల నుంచి రైల్వే లైన్ల వరకు అన్నిరకాల వ్యవస్థలు నిలిచిపోయాయి. విద్యుత్ నిర్వహణ, ట్రాన్స్‌మిషన్ సమస్యకారణంగా ఈ పరిస్థితి తలెత్తినట్లు అధికారులు చెప్పారు. చిన్నపిల్లల ఆస్పత్రులు కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. కొత్త పంపిణీ వ్యవస్థ ఏర్పాటుకు నిర్వహణకు సరైన నిధులు కేటాయింపు లేకపోవడంతోనే నేడు విద్యుత్ వ్యవస్థ కుప్పకూలింది. అని పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మంత్రి రాబర్టో ల్యూక్యూ పేర్కొన్నారు. కొన్ని గంటల పాటు అంధకారం తర్వాత తిరిగి దేశంలో 95శాతం ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

ఈక్వెడార్ గత కొన్నేళ్లుగా విద్యుత్ సమస్యతో తీవ్ర అవస్థలు పడుతోంది. ఇటీవల దేశాధ్యక్షుడు ఎనర్జీ ఎమర్జెన్సీని ప్రకటించారు. దీంతో పాటు రోజువారీ ఎనిమిది గంటల పాటు కరెంటు కోతలు కూడా అమలు చేస్తున్నారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గురువారం ఆయన నివాసంలో గోల్కొండ, సికిందరాబాద్, లాల్‌దర్వాజ దేవాలయ కమిటీ సభ్యులు,అర్చకులు కలిసి బోనాల ఉత్సవానికి ఆహ్వానిస్తున్న దృశ్యం

## బోనాల పండుగకు సిఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

### జూలై 7న గోల్కొండకోటలో బోనాలు ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 20:** ఆషాడమాసం బోనాల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానం అందించారు. గోల్కొండ, సికిందరాబాద్, లాల్‌దర్వాజ దేవాలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రెవంత్‌రెడ్డిని గురువారం ఆయన నివా సంలో కలిశారు.

ఆషాఢ మాసంలో ప్రారంభ మయ్యే బోనాల పండుగ సందర్భంగా జరిగే వేడుకలకు హాజరు కావాలని రేవంత్‌రెడ్డికి ఆహ్వా నం పలుకుతూ... ఆహ్వాన పత్రికను అంద జేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డిని గజమా లతో సత్కరించారు. అనంతరం ఆలయ అర్చ కులు సిఎం రేవంత్‌రెడ్డికి ఆశీర్వచనం అందిం చారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా కాంగ్రెస్ ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కాగా, తెలంగాణలో ప్రత్యేక పండుగగా జరిగే బోనాలు ఆషాడ మాసంలో ప్రారంభం అవుతాయి. ఈ పండుగ కోసం తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఈ సంవత్సరం ఆషాడమాసం మొదటి ఆదివారం అయిన జూలై 7న గోల్కొండ కోటలో బోనాలు ప్రారంభం కానున్నాయి. అనంతరం ఉజ్జయిని మహంకాళి, లాల్‌దర్వాజ్ మహంకాళి ఆలయాల్లో ప్రారంభమై... ప్రతి గురు,ఆది వారాలు నెల రోజుల పాటు అంగరంగ వైభవంగా ఈ బోనాలు జరపనున్నారు.

## ప్రొ. జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు

### స్మరించుకున్న సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 20:** తెలంగాణ సిద్ధాంతకర్త,జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆయనను స్మరించుకు న్నారు. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికిన మహానుభావుడు జయశంకర్ అని సిఎం అన్నారు. సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడంతో పాటు జనాన్ని జాగృతం చేయటం లో ఆయన కీలక పాత్ర పోషించారని,తుది శ్వాస వరకు తెలంగాణ కోసమే పరితపించారని గుర్తు చేసుకున్నారు. అందుకే తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తన అనుభవాన్ని మొత్తం తెలంగాణకు ధారపోసి, అన్ని రంగాల్లో మన రాష్ట్రానికి ఉన్న ఉజ్వల భవిష్యత్తును వీక్షించిన స్వాప్నికుడు జయశంకర్ అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రా మం అక్కంపేటను రెవెన్యూ విలేజ్‌గా ప్రకటిం చిన విషయాన్ని సిఎం గుర్తు చేసుకున్నారు.

## భావ స్వేచ్ఛకు భంగం కలగదు

### అందరికీ ఇళ్లు, విద్య, వైద్యం అందించడమే లక్ష్యం

### టియుడబ్ల్యుజె రాష్ట్ర మహాసభల ముగింపుసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



ముగింపు సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** భావ స్వేచ్ఛకు తమ ప్రభుత్వంలో భంగం కలగదని నిర్మాణా త్మకమైన విమర్శ అవసరమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర మహాసభల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర నూతన అధ్యక్షులు విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మీడియా భద్రత కోసం ఒక చటా ్టన్ని తీసుకురావాలనే మీడియా ఆకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సూచనతో తాను ఏకీభవిస్తున్నానని ఆ చట్టాన్ని తెచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. పేదలందరికి ఇల్లు, విద్య, వైద్యం ఉచితంగా అందించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని విక్రమార్క పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు త్వరలోనే జరుగు తుందని హామీ ఇ చ్చారు. జర్నలి జంలో యా జమా న్యాల ఆలోచ నలు ఎలా ఉన్నా జర్నలిస్టు ఉ న్నత ఆలో చనలతో సమా జా నికి మేలు చేసే వార్తలు రాయాలని అన్నారు. జర్నలిజానికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో జర్నలిస్టులు నిర్మాణాత్మక పాత్ర పోషించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభిమతానికి అనుగుణంగా పనిచేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమి టీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సభలో మీడి యా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లా డుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఈ సభలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నాయుడు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటి వరకూ 17.50 లక్షల ఎకరాల్లో సాగు

### వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సీజనులో తెలంగాణలో ఇప్పటి వరకూ 17.50 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు హైదరా బాద్‌లో సమీక్ష నిర్వహించినట్లు గురువారం ఒక ప్రకటనలో మంత్రి కార్యాలయం వెల్లడించింది. ఇందులో అత్యధికంగా పత్తి 15,60,677 ఎకరాల్లో, కంది 76 వేల ఎకరాల్లో సాగైనట్లు వెల్లడించారు. ఇక ఈ సీజనులో రాష్ట్రానికి 10.40 లక్షల టన్నుల యూరియా, 2.40 లక్షల డిఎపి, 10 లక్షల టన్నుల కాంప్లెక్స్, 0.60 వేల టన్నుల ఎంఒపి కేటాయించిం దన్నారు. జూలై చివరి నాటికి 5.65 లక్షల టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటికే అంతకన్నా ఎక్కువగా 8.35 లక్షల టన్నులు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు.

## టియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా విరాహత్ అలీ, కె.రాంనారాయణ

**ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి:** టియూడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర కార్యవర్గాన్ని మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గతంలోనే రాష్ట్ర అధ్యక్షుడిగా కె.విరాహత్ అలీని ఎన్నుకున్నారు. ఖమ్మంలో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర మహాసభల్లో మిగతా కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు ముగ్గురు కార్యదర్శులు ముగ్గురిని, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా 16మందిని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ఉపాధ్యక్షులు 1గాడిపల్లి మధు (వరంగల్) 2.ఎంఏకై పైసల్ (సంగారెడ్డి), 3. బి.సంపత్ కుమార్(పెద్దపల్లి), ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ(ఖమ్మం), కార్యదర్శులు 1.కె. శ్రీకాంత్‌రెడ్డి (సంగారెడ్డి), జి.మధుగౌడ్ (వనపర్తి), 3.వి.యాదగిరి (హైదరాబాద్), కోశాధికారి ఎం. వెంకట్‌రెడ్డి (మేడ్చల్), కార్యవర్గసభ్యులు ఎం.వేణు గోపాలరావు (ఖమ్మం), పి.వేణు మాధవ రావు(హన్మకొండ), ఆర్.ప్రకాష్‌రెడ్డి(మంచిర్యాల), ఎం.కర్ణయ్య(నాగర్ కర్నూల్), జి.శ్రీనివాస్ శర్మ (మెదక్), పి.ప్రభాకర్‌రెడ్డి (నల్గొండ), సయ్యద్ అబ్దుల్ లతీఫ్(కామారెడ్డి), జె.సురేందర్ కుమాం (జగిత్యాల), ఏ.రవీందర్ (కరీంనగర్), ఏ.రాజేష (కామారెడ్డి), జె.సురేందర్‌కుమార్ (జగిత్యాల), ఏ.రవీందర్ (కరీంనగర్), ఏ.రాజేష్ (హైదరా బాద్),కె.రాజిరెడ్డి (సిద్దిపేట), సయ్యద్ గౌస్ మొహియుద్దీన్(హైద్రాబాద్), కె.అనిల్ కుమార్ (హైద్రాబాద్), చలసాని శ్రీనివాసరావు (సూర్య పేట), కంకణాల సంతోష్(హన్మకొండ), గుడిపెల్లి శ్రీనివాస్ (రంగారెడ్డి) ఎన్నికయ్యారు.

### వివస్త్రను చేసి మర్మావయవాలపై కారంపోసి..

### పది రోజులుగా గదిలో బంధించిన వైనం

### మొలచింతలపల్లిలో ఘటన ఆలస్యంగా వెలుగులోకి..

### నిందితులను కఠినంగా శిక్షిస్తాం: మంత్రి జూపల్లి కృష్ణారావు

## చెంచు మహిళపై అత్యంత పాశవిక దాడి

**మహబూబ్‌నగర్ బ్యూరో, కొల్లాపూర్, జూన్ 20, ప్రభాతవార్త:** పది రోజులుగా ఓ చెంచు మహిళను గదిలో నిర్బంధించి పాశవికంగా దాడి, చిత్రహిం సలకు గురిచేసిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లిలో సంచల నం రేపింది. వివరాల్లోకి వెళ్తే..గ్రామానికి చెందిన బండి వెంకటేష్, బండి శివల దుశ్చర్యలను యా వత్ సమాజం ఖండించింది. గత కొన్నేళ్లుగా చెంచు మహిళ వ్యవసాయ భూమిని సైతం కౌలు పేరుతో అనుభవిస్తూ భార్యా భర్తలను వెట్టిచాకిరి చేయించుకుంటూ సదరు మహిళపై దాడికి



మంత్రి జూపల్లి కృష్ణారావు

పాల్పడడం జరిగింది. గత కొన్ని రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరిగి ఈశ్వరమ్మ పని చేయడం లేదని భావించిన వెంకటేష్, శివలు ఈశ్వరమ్మను ఇంట్లో బంధించి కర్రుతో వాతలు పెట్టి, మర్మావయవాలపై కారం చల్లి దాడి చేసిన సంఘటనపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. భర్తకు తెలియకుండా భార్యను చిత్రహింసలకు గురి చేసిన ఈ సంఘటన జిల్లాలో సంచలనం రేపింది. పలువురు ప్రజా సంఘాలు, అధికారులు, బాధిత మహిళను నింది తుల చెర నుంచి విడిపించి కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం నాగర్‌కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి దర్యాప్తు కొనసాగుతుంది. ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ అట్రా సిటి కేసు నమోదు చేసి శిక్షించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**మంత్రి జూపల్లి సీరియస్**

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని మొలచింతలపల్లి గ్రామంలో గిరిజన చెంచు మహిళ ఈశ్వరమ్మపై గ్రామానికి చెందిన కొందరు అమానవీయంగా ప్రవర్తించిన ఘటనపై రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విచారం వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నింది తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌కు ఫోన్‌చేసి కేసు పురోగతిపై మంత్రి కృష్ణారావు ఆరా తీశారు. ఇలాంటి పాశవిక దాడులకు ఎవరు పాల్పడినా ఉపేక్షించ బోమని స్పష్టం చేశారు. ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నామని ఎస్పీ మంత్రికి వివరించా రు. అమానుషంగా ప్రవర్తించిన నిందితులపై సమగ్ర దర్యాప్తుచేసి, కఠిన చర్యలు తీసుకో వాల ని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృ తం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## శంకర్‌యాదవ్ సేవలు మరువలేనివి

### మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు



శంకర్ యాదవ్‌కు నివాళులర్పిస్తున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జూన్ 20, ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి, మోండా మార్కెట్ కార్మికులకు, హమాలీలకు మార్కెట్‌ల అభివృద్ధికి శంకర్ యాదవ్ సేవలు ఎనలేనివని మంత్రులు పొన్నం ప్రభాకర్, దుది ్ళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మోండా మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు తలసాని శంకర్‌యాదవ్ ఈ నెల 10న మృతి చెందాడు. గురువారం సికిందరా బాద్ ప్యాట్నీ ఎస్.వి.ఐటీ ఆడిటో రియంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పిం చారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యేలు దానం నాగేం దర్, రాజు ఠాకూర్, బీర్ల అయిలయ్య, హైదరా బాద్ జిల్లా అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, సుధీర్‌రెడ్డి, ప్రకాశ్ గౌడ్ తదితరులు పాల్గొని శంకర్‌యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పరా మర్శించారు.

### రాజకీయ గురువు చోడంకర్ నా ఎదుగుదలకు కీలకం

### ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** ఏఐసిసి సెక్రటరీ సిడబ్ల్యుసి స్పెషల్ ఆహ్వానితుడు గోవా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీమాజీ అధ్యక్షుడు గిరీష్



చోడంకర్ రాజకీయ గురువు మాత్రమే కాకుండా నా ఎదుగుదలకు కీలకంగా వ్యవహరించారని ఆయనను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. న్యూ ఢిల్లీలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గిరిష్ చోడాంకర్‌ను మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఆయన పుష్పగుచ్ఛం అందించారు. కిరణ్‌కుమార్ రెడ్డి చోడంకర్‌కు కండువా కప్పి సత్కరించారు. నా రాజకీయ ప్రయాణంకు ఆయన పాత్ర కీలకమైనదని ప్రతి ప్రస్థానంలో ఆయన అడుగుజాడలు ఉంటాయని ఈ సందర్భంగ కిరణ్ పేర్కొన్నారు.

## కొనసాగుతున్న ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ

### మల్టీజోన్-1లో 9 వేలకుపైగా పదోన్నతులు పూర్తి

### జోన్-2లో కొనసాగుతున్న పదోన్నతులు 8వేల మందికి పైగా ..

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 8వ తేదీ నుంచి ప్రభుత్వ, స్థానిక సంస్థల్లోని ఉపాధ్యాయులకి సంబంధించిన బదలీలు, పదోన్నతుల ప్రక్రియ కొనసాగు తోంది. ఇప్పటికే మల్టీజోన్-1లో పదోన్నతుల ప్రక్రియ దాదాపు పూర్తి కాగా.. బదలీలు కొనసాగను న్నాయి. సుమారు 9 వేల నుంచి 10 వేల మందికి జోన్-1లో పదోన్న తులు పొందా రు. వారిలో ఎస్ఏ నుంచి జీహెచ్ ఎంలుగా, ఎస్‌జీటీ నుంచి ఎస్ఏలుగా, అలాగే పండిట్, పీఈటీల నుంచి ఎస్ఏలుగా పదో న్నతులు పొం దారు. మల్టీ జోన్-2లోనూ ఎస్ఏ నుంచి జీహెచ్ఎంలుగా పదోన్నతులు పొందారు. వారికి బదలీలు కూడా పూర్తయ్యా యి. ఇక ఎస్‌జీటీల నుంచి ఎస్ఏలుగా, పండిట్, పీఈటీల నుంచి ఎస్ఏలుగా పదోన్నతుల పొందే ప్రక్రియ కొనసాగుతోంది. మల్టీజోన్-2లో సుమారు 8 వేల నుంచి 9 వేల వరకు ఉండే అవకాశం ఉంది. ఈ నెలాఖరు వరకు ఉపాధ్యా యుల బదలీలు, పదోన్నతులను పూర్తి చేయనున్నారు. రాష్ట్రంలో 18,495 మంది పదోన్నతులు పొందనున్నారు. గ్రేడ్-2 హెడ్మాష్టర్లుగా 763 మంది, స్కూల్ అసిస్టెంట్స్‌గా 5123 మందికి, ప్రైమరీ స్కూల్ హెడ్మాష్టర్స్‌గా 2130 మందికి, అలాగే పండిట్, పీఈటీల నుంచి స్కూల్ అసిస్టెంట్స్‌గా 10,479 మందికి కలిపి మొత్తం 18,495 మందికి పదోన్నతులు లభించనున్నాయి. పదోన్నతులతో పాటు, బదలీలను కూడా చేపట్టనున్నారు.

## 26న ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు!

### 17న ముగిసిన మూల్యాంకనం

### 17 కేంద్రాల్లో కొనసాగిన స్పాట్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను ఈ నెల 26న విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నెల 5 నుంచి ప్రారంభించిన మూల్యాంకనం ఈ నెల 17తో ముగిసింది. ఈ నేపథ్యంలో అనంతరం వారం రోజులపాటు మూల్యాంకన అనంతరం కార్యక్రమాలను పూర్తి చేసుకొని ఈ నెల 26న ఫలితాలను విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నెల 27 నుంచి ఈఏపీ సెట్-2024 కౌన్సె లింగ్ ప్రారంభం కానుండగా.. 29 నుంచి సర్టిఫికెట్ వెరిఫి కేషన్‌ను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సర్టిఫి కెట్ వెరిఫి కేషన్ కంటే ముందుగానే ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిసింది. ఫలితాలను విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేయనున్నారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే నెల 24 నుంచి జూన్ 3 వరకు కొనసాగిన విషయం తెలిసిందే. ఈ నెల 17తో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం పూర్తయింది. జగిత్యాలలో కొత్తగా మూల్యాంకన కేంద్రాన్ని ప్రారంభించగా.. మొత్తంగా 17 కేంద్రాల్లో మూల్యాంకనం కొనసాగింది.

మొదటి విడతలో సంస్కృతం, ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్, ఫిజిక్స్, ఎకనామిక్స్, బోటనీ, జువాలజీ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కాగా.. జూన్ 7 నుంచి కెమిస్ట్రీ, కామర్స్, హిస్టరీ జవాబు పత్రాల స్పాట్ ప్రారంభమైంది. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 926 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవ త్సరం జనరల్ విద్యార్థులు 2,54,100 మంది, ఒకేషనల్‌న విద్యార్థులు 18,896 మంది దరఖాస్తు చేసుకున్నారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 1,37,994 మంది దరఖాస్తు చేసుకోగా.. ఒకేషనల్ విద్యార్థులు 15,085 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 4,26,075 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలను నిర్వహించారు. మొత్తంగా పరీక్షలకి దరఖాస్తు చేసుకున్న వారిలో 90 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.

## చంద్రబాబును చూసి నేర్చుకునేది ఏముంది?

### టిపిసిసి అధికార ప్రతినిధి కాల్వ సుజాత

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్ని హామీలను అమలు చేస్తున్నాడు చంద్రబాబును చూసి నేర్చుకునేది ఏముందని ఆయన సంతాకాలు మాత్రమే చేశారు ఆచరణ ఎక్కడ ఉంది అని టిపిసిసి అధికార ప్రతినిధి కాల్వ సుజాత ప్రశ్నించారు. గురువారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆమె మాట్లాడుతూ విద్యుత్ కొనుగోలు విచారణకు కెసిఆర్ హాజరకావాలని డిమాండ్ చేశారు. కమీషన్‌కు 12 పేజిల లేఖ రాశారు అదేమైన ప్రేమలేఖనా అని ఆమె ఎద్దేవా చేశారు. జగ దీష్‌రెడ్డి విచారణకు సిద్దమని అసెంబ్లీలో తెలిపి ఇప్పుడు కెసిఆర్ విచారణకు రావడంలేదని అన్నా డు. కెసిఆర్ కుటుంబం ఆయన అనుచరులు లక్షకోట్లు దోపిడిచేశారు తప్పులు చేసింది మీరు నిందలు మాపై వేస్తున్నారని సుజాత ఆరోపించారు. మేధావికదా కమీషన్ ముందుకు వెళ్లి విచారణకు హాజరుకా అని ఆమె కోరారు.

## ఉత్తమ్ ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా ముందుకెళ్లాలి

### గాంధీభవన్‌లో జన్మదిన వేడుకల్లో టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్



**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మరింత ఉత్సా హంతో ప్రజా సేవలో ఉన్నతస్థానాలకు ఎదుగాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్ అభినందించారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్తమ్ అభిమానులు అనుయాయులు కేక్ కట్ చేశారు. నిరంజన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమ్ నాయకత్వం లో కృష్ణానది నీళ్ళను మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డి పూర్వపు జిల్లాలకు మలుపు కుందామని ప్రతి ఇంచూ కూడా కృష్ణానీటితో తడిచేలా ఆయనకు భగవంతుడు శక్తిని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్‌రావు, లీగల్‌సెల్ జాతీయ నాయకుడు దామోదర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి రవళి, అల్లం భాస్కర్, శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన డిఎస్సీ దరఖాస్తు గడువు

### జూలై 17 నుంచి 31 వరకు పరీక్షలు

### రోజువారీ షెడ్యూల్‌ను ప్రకటించని విద్యా శాఖ

### ఫిబ్రవరి 29న 11,062 పోస్టులకు జారీ చేసిన నోటిఫికేషన్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి జారీ చేసిన డీఎస్సీ-2024కి దరఖాస్తు చేసుకోవడానికి గురువారంతో గడువు ముగి సింది. గురువారం సాయంత్రం వరకు సుమా రు 2.70 లక్షల దరఖాస్తులు వచ్చినట్టు తెలుస్తోంది. డీఎస్సీ పరీక్షలను జులై 17 నుంచి 31 వరకు నిర్వహించనున్నట్టు ఇప్పటికే పాఠశాల విద్య శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటి వరకు రోజు వారీ షెడ్యూల్‌ను మాత్రం అధికారులు విడుదల చేయలేదు. పరీక్షలకి నెల రోజుల సమయం కూడా లేదు. పరీక్షల రోజు వారీ షెడ్యూల్ కోసం నిరుద్యోగ అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరిలో జారీ చేయగా.. అనంతరం మార్చిలో డీఎస్పీ పరీక్షలను జులై 17 నుంచి 31 వరకు నిర్వహించ నున్నట్టు పాఠశాల విద్య శాఖ అధికారులు ప్రకటించారు. అధికారులు ప్రకటించిన పరీక్షల తేదిలకి నెల రోజుల సమయం కూడా లేదు. ఈ నేపథ్యంలో 15 రోజులపాటు నిర్వహించనున్న పరీక్షలకి సంబంధించి రోజువారీ పరీక్షల షెడ్యూల్‌ను జారీ చేయాలని నిరుద్యోగ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

పరీక్షలకి సిద్ధమవ్వడానికి నెల రోజుల సమయం కూడా లేకపోవడంతో అధికారులు ప్రకటించినట్టుగా అసలు జులై 17 నుంచి డీఎస్సీ పరీక్షలు జరుగుతాయా? లేదా? అనే సందేహాన్ని అభ్య ర్థులు వ్యక్తం చేస్తున్నారు. జులై 17 నుంచి పరీక్షలను నిర్వహించేటట్టు అయితే వెంటనే పరీక్షల రోజు వారీ షెడ్యూల్‌ను జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

అలా చేస్తే డీఎస్సీకి సిద్ధమయ్యే నిరుద్యోగులు టెన్షన్ లేకుండా తమ పరీక్షలకి సిద్ధమవుతారని అంటున్నారు.

**11,062 పోస్టులకు మెగా డిఎస్సి నోటిఫికేషన్**

రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (డీఎస్సీ) నోటిఫి కేషన్ నంబర్ 24/ఆర్‌సీ-1/ టీఆర్‌టీ/డీఎస్సీ/2024ని జారీ చేశారు. పరీక్షను కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో నిర్వహించనున్నారు.

11,062 పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్ 2629 పోస్టులు ఉండగా.. 6508 సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులు, లాంగ్వేజన పండిట్ పోస్టులు 727, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పీఈటీ) 182 పోస్టులు ఉన్నాయి. స్పెషల్ ఎడ్యుకేటర్స్‌కి సంబంధించి స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 220 ఉండగా.. ఎస్‌టీజీ పోస్టులు 796 ఉన్నాయి. మొత్తం 11,062 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేశారు.

## పెండింగ్ డిఎలను విడుదల చేయాలి

### మంత్రి పొన్నంకు టిఎన్‌జిఒ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని టీఎన్‌జీవో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో ఉద్యోగులకి పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను విడుద చేయిం చేలా చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీ శ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సే ని(ముజీబ్) రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ఇదే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్‌కి విజ్ఞప్తి చేసినట్టు టీఎన్‌జీవో నేతలు తెలిపారు.

# నారీలోకం ఉన్నతితోనే రాష్ట్ర ప్రగతి

## ప్రజాపాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట
## గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
## పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
## రూరల్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి సమీక్ష



గురువారం రాజేంద్రనగర్‌లోని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థలో జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మహిళా ఉన్నతితోనే తెలంగాణ ప్రగతి సాధ్యపడుతుందని అన్నారు. రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, గ్రామీణాభివృద్ధి సంస్థ సిఈఓ కాత్యాయనితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. డిమాండ్ ఉన్న వ్యాపారాల్లో మహిళా సంఘాలను ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయి వాస్తవాలను, ప్రజల అవసరాలు, వనరుల లభ్యతకు తగినట్లు బిజినెస్ మోడల్ ఉండాలన్నారు. స్థానికంగా లభ్యమయ్యే వస్తువుల ఆధారంగా వ్యాపారం చేస్తే అద్భుతాలు సాధించగలమన్నారు.

ఆధార్ కేంద్రాలు, మీ సేవా సెంటర్లు, పౌల్ట్రీ డెయిరీ వ్యాపారాలు, క్యాంటిన్లు, స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసేలా మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. కొత్తగా ప్రారంభించబోయే మహిళా శక్తి క్యాంటిన్లలో రుచి, శుభ్రత బాగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహిళా శక్తి క్యాంటిన్లు ఒక బ్రాండ్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. పర్యాటక కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, జాతీయ రహదారుల వెంట రద్దీ ప్రాంతాల్లో మహిళా క్యాంటిన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కల్తీ భయంతో బయట తినాలంటే ప్రజలు బయపడుతున్నారని, పాలను కూడా కల్తీ చేస్తున్నారని అన్నారు. అందుకే కల్తీ వస్తువులపైన అధికారులు, మహిళా సంఘాలు యుద్ధం చేయాలన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫాంలను సకాలంలో అందించి మార్పు చూయించి ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చిన జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ అధికారులను అభినందించారు. అదే స్ఫూర్తితో మహిళా శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చి పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అక్షర జ్ఞానం అంతగా లేని గ్రామీణ మహిళలను ఆర్థిక వేత్తలుగా మార్చే దిశలో సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలన పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఏర్పాటు అయిందని, దాన్ని మరింత పటిష్టపరిచి సేవలను విస్తరించాలన్నారు.

వచ్చే ఐదు సంవత్సరాలలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రుణాలు అందిస్తామన్నారు. మహిళా సంఘాల కోసం మంచి బిజినెస్ మోడల్‌ను అధికారులు గుర్తించాలన్నారు. ఆర్దఇఓలు జిల్లాల్లో పర్యటించి మహిళా సంఘాల అనుభవాలను తెలుసుకోవాలన్నారు. అందుకోసం వారం రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. మహిళలు ఇతరుల మీద ఆధారపడకుండా ఆర్థికంగా సొంత కాళ్ల మీద నిలబడేలా తోడ్పాటు అందించాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందిన తరువాత ప్రభుత్వాలకే రుణాలు ఇచ్చే స్థాయికి ఎదుగుతారన్నారు. మహిళ సంఘాలకు ఆర్థిక చేయూత అందించేందుకు కలెక్టర్లతో త్వరలో వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తామన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలకు భూ కేటాయింపులు మొదలుకుని ప్రభుత్వ రాయితీల వరకు మహిళా సంఘాలకు కలెక్టర్లు సహకరించాలన్నారు.

అన్ని సమస్యలకు ఆర్థిక సమస్యలే మూల కారణమైనందున, ఆర్థిక సమస్యల పారద్రోలేందుకు అధికారులు సన్నద్ధం కావాలని మంత్రి పిలపునిచ్చారు. మహిళా శక్తికి అధికారులే బ్రాండ్ అంబాసిడర్లు అన్నారు. ఆగస్టు 15న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరో జత యూనిఫాం ఇచ్చేలా అధికారులు కార్యాచణ సిద్దం చేయాలన్నారు. మహిళలను కోటీశ్వర్లుగా చేయాలన్న సిఎం లక్ష్యానికి అనుగుణంగా అధికారులంతా అడుగులు వేయాలని కోరారు. ప్రజాప్రతినిధులకైనా, అధికారులకైనా ప్రజా సేవకు మించి తృప్తి లేదు అన్నారు. గొప్ప లక్ష్యాన్ని చేరుకున్న సంతృప్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ షఫీ ఉల్లా, ఈఎస్‌డి కమిషనర్ రవికిరణ్, శ్రీనిధి ఎండి విద్యాసాగర్‌రెడ్డితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.




గురువారం ఎపి అసెంబ్లీ ప్రోటెం స్పీకరుగా గోరంట్ల బుచ్చయ్యచౌదరి చేత ప్రమాణం చేయిస్తున్న గవర్నర్ జస్టిస్ నజీర్

# ఎపి ప్రోటెం స్పీకరుగా గోరంట్ల

## ప్రమాణం చేయించిన ఎపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ ప్రోటెం స్పీకరుగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణస్వీకారం చేసారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, ఎస్.సవిత, నిమ్మల రామా నాయుడు, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎంఎస్ రాజు,సుంకర విజయ్ కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి గోరెంట్ల బుచ్చయ్య చౌదరి ఎన్నికయ్యారు. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి రాజకీయాల్లో బుచ్చయ్య కొనసాగుతూ ఏడు సార్లకుపైగా ఎమ్మెల్యేగా విజయం సాధించారు. సీని యర్ ఎమ్మెల్యే కావడంతో ఆయనే ప్రోటెం స్పీకరుగా ఎంపికయ్యారు. బుచ్చయ్య ఈ ఎన్నికల్లో గెలిచి మంత్రి పదవిని లేదా స్పీకరు పదవిని ఆశించారు.అయితే పార్టీ ఆయనకు ఆ అవకాశం ఇవ్వలేదు. సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ఆయన ప్రశాంతంగా ఉన్నారు. ఈ నెల21న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో సిఎం చంద్రబాబుతో ఆయన ఎంఎల్ఏల్లో మొట్టమొదటి వారిగా ప్రమాణం చేయిస్తారు.

# అత్యున్నత ప్రమాణాలతో విద్య, వైద్యం

## అల్బెండోజాల్ మందుల పంపిణీలో మంత్రి దామోదర రాజనర్సింహ
## 11 లక్షల మంది పిల్లలకు డీ వార్మింగ్ ట్యాబ్లెట్లు : మంత్రి పొన్నం
## రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేసిన మంత్రులు

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త :** తెలంగాణలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య, వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా అన్నారు. ప్రజల సంక్షేమం, ఆరోగ్యానికి భారీ ఎత్తును నిధులు వెచ్చిస్తున్నామని వెల్లడించారు. గురువారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి ఆల్బెండోజాల్ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమనీ, ప్రతీ ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. పిల్లల శారీరక ఎదుగుదలకు సంబంధించి డీ వార్మింగ్ టాబ్లెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయని చెప్పారు. ఈ కార్యక్రమం ఈనెల 27 వరకు కొనసాగుతుందన్నారు. ఆరోగ్యం కోసం యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలనీ, మన పూర్వీకులు ఆరోగ్యం కోసం యోగాను వారసత్వంగా అందించారన్నారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 27 వరకు హైదరాబాద్‌లో ఉన్న 11 లక్షల 27 వేల మందికి డీ వార్మింగ్ టాబ్లెట్లు ఇవ్వడం జరుగుందని పేర్కొన్నారు.శారీరక ఎదుగుదల సక్రమంగా ఉండాలంటే పిల్లలు ఈ టాబ్లెట్స్ వేసుకోవాని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# హైదరాబాద్ టిటిడిలో మూసివేసిన శ్రీవారి 'ఈ-దర్శనం కౌంటర్లను' తిరిగి తెరవాలి

**ఎపి సిఎం చంద్రబాబు, డిప్యూటీసిఎం పవన్‌కళ్యాణ్‌కు శ్రీవారి భక్తులు బహిరంగ విజ్ఞప్తి**

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 20, ప్రభాతవార్త:** తిరుమలలోని కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి దర్శన భాగ్యం సులభంగా పొందటానికి వీలుగా 'ఈ-దర్శనం కౌంటర్లు' ద్వారా అవకాశం కల్పించాలని శ్రీవారి భక్తులు నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కోణిదెల పవన్‌కళ్యాణ్‌కు బహిరంగంగా విజ్ఞప్తి చేశారు. జంటనగరాలు, శివారు జిల్లాల్లో శ్రీవేంకటేశ్వరస్వామికి లక్షలాది మంది భక్తులు ఉన్నారు. అయితే మహమ్మరి కరోనా వైరస్ రాక ముందు హిమాయత్ నగర్‌లోని టిటిటి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ-దర్శనం కౌంటర్లు ఉండేవని, ఈ కౌంటర్ల ద్వారా నిత్యం వేలాది మంది భక్తులు తిరుమలలోని శ్రీవారి దర్శనంకు 300 రూపాయల టిక్కెట్లు, సేవా టిక్కట్లు, వసతి గదులు బుక్ చేసుకుని శ్రీవారిని దర్శించుకుని వచ్చేవారు. కాగా 2020వ సంవత్సరంలో కరోనా విజృంభించడంతో ఈ-దర్శనం కౌంటర్లను టిటిడి మూసి వేసింది. కరోనా వ్యాప్తి తగ్గిన తరువాత తిరుమలలో శ్రీవారిని దర్శించుకోవాలనే భక్తులకు ఈ-దర్శనం కౌంటర్ల అవకాశం లేకపోవడంతో ఆనేక ఇబ్బందులకు గురైనారు. కేవలం అన్‌లైన్ ద్వారా మాత్రమే టిటిడి అవకాశం కల్పించింది. మూసివేసిన ఈ- దర్శనం కౌంటర్లు తెరవాలని గత ప్రభుత్వానికి భక్తులు ఆనేక సార్లు విజ్ఞప్తి చేసినప్పటికి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జంటనగరాలు, శివారు జిల్లాల్లో లక్షలాది మంది భక్తులు నిత్యం శ్రీవారికి ఇళ్ళలోనే పూజలు చేసుకుంటున్నారు. కాని తిరుమలలో శ్రీవారిని దర్శించుకోవడానికి అన్‌లైన్ ద్వారా టిక్కెట్లు కొంత మందికి మాత్రమే లభిస్తున్నాయని, కంప్యూర్లు, ల్యాబ్‌ట్యాబ్‌లు అన్ చేయగానే టిక్కెట్లు అయిపోతున్నాయని భక్తులు తీవ్రంగా నిరాశ చెందుతున్నారు. అదికాక గ్రామీణ ప్రాం తాలలోని భక్తులకు కంప్యూటర్లు, ల్యాప్ ట్యాబ్‌లపై అంతగా అవగాహన లేకపోవడం కూడా మరొక కారణం. ఈ తరుణంలో శ్రీవారి దర్శన భాగ్యం అందరికి లభించేందుకు వీలుగా ఈ-దర్శనం కౌంటర్లు తిరిగి తెరవాలని భక్తులు కొత్త ప్రభుత్వాధినేతలకు విజ్ఞప్తి చేశారు.

# నితిన్ గడ్కరీతో కిషన్‌రెడ్డి భేటీ

## తెలంగాణ ప్రాజెక్టులపై చర్చ

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారి మంత్రి నితిన్ గడ్కరితో భేటీ అయ్యారు. గురువారం ఢిల్లీలో గడ్కారిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో రహదారులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. రహదారుల అభివృద్ధిని నిధులు మంజూరు చేయాలని, కొత్త ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరారు.

# కేంద్ర ద్వంద్వ వైఖరితో సింగరేణి అస్తిత్వానికి ముప్పు

## కిషన్‌రెడ్డి పునరాలోచన చేయాలి: మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగ సంస్థలకు బొగ్గగనులు కేటాయిపులు జరగకుండా అడ్డుకొని ప్రవేటు కార్పొరేట్ సంస్థలకు లబ్దికలిగించేలా కేంద్రప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంభిస్తుందని శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆవేదన చెందారు.

గురువారం అసెంబ్లీలో సిఎల్‌పి ఆఫీసులో శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని కొత్తగనులను ప్రైవేటు వ్యక్తులకు ఇస్తామని చెప్పడం సరికాదని ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికూడా పునరాలోచన చేయాలని హితవు చెప్పారు. ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు పరం చేయడం తగదని తెలంగాణలో బొగ్గ ఉత్పత్తి ఇతర ఖనిజ నిక్షేపాల వెలికితీత ప్రభుత్వ రంగసంస్థల ద్వారానే జరుగాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ లాభాల్లో నడుస్తోందని కార్మికులు అధికారుల నైపుణ్యం వల్ల ప్రస్తుతం కంపెనీ బలంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ టిడిపిని అనుసరిస్తుందని ఆంధ్రప్రదేశ్‌ను చూసి నేర్చుకోవాల్సిన అవసం తమకు లేదని శ్రీధర్ అన్నారు. బిఆర్ఎస్ వలే అడ్డగోలు నిర్ణాయాలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోదని తెలంగాణ ప్రజలుఓటు వేస్తే మేం గెలిచామని వారి సంక్షేమం కోసం మాత్రమే మా పాలన సాగుతోందని బాబు తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి జాబ్‌క్యాలెండర్ విడుదలచేస్తామని శ్రీధర్‌బాబు ప్రకటించారు.

# దక్షిణ మధ్య రైల్వే జిఎంతో బిజెపి ఎంపి రఘునందన్‌రావు భేటీ

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** మెదక్ పార్లమెంటు పరిధిలో పలు రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని సత్వరమే పూర్తిచేయాలని దక్షిణ మధ్య రైల్వే జిఎం అరుణ్ కుమార్‌జైన్‌ను మెదక్ ఎంపి రఘునందన్‌రావు కోరారు. గురు వారం రైల్వే జిఎంతో ఎంపి రఘునందన్‌రావు ప్రత్యేకంగా సమావేశం అయ్యారారు. పటాన్‌చెరువు నుంచి మెదక్, అక్కడపేట వరకు, సిద్దిపేట నుంచి పెద్దపల్లి వరకు రైల్వేలైను పొడగించాలని, మెదక్, సిద్దిపేట నుంచి తిరుపతికి రైలు సర్వీసు ఏర్పాటు చేయాలని, అజంతా, రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లు వడియారం, అక్కన్నపేట రైల్వే స్టేషన్‌లో ఆగాలని, వడియారం, సిద్దిపేట రైల్వేస్టేషన్‌లలో ర్యాక్ పాయింట్‌లు నిర్మించాలన్నారు. వికారాబాద్ రైల్వేలైన్‌లోని ఎదునాగుపల్లి వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలన్నారు. ఈ విషయాలను సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టనున్నట్లు జిఎం హామి ఇచ్చారని, తన అభ్యర్థనను రైల్వే జిఎం సానుకూలంగా స్పందించినందుకు రఘునందన్ రావు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ శాఖలన్నింటిలో ఖాళీలు భర్తీ చేయాలి

## గ్రూప్ 1,2,3,4 పోస్టులు, టీచర్ పోస్టులు పెంచాలి
## జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య
## వేలాది నిరుద్యోగుల భారీ ప్రదర్శన, ధర్నా




ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వశాఖలలో గత పది సంవత్సరాలుగా పోస్టులు భర్తీ చేయకపోవటం వల్ల ఖాళీలు పెరిగిపోయాయని, వెంటనే అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్, అశోక్‌కుమార్, అన్వర్‌ల ఆధ్వర్యంలో వేలాదిమంది నిరుద్యోగులు గ్రూప్ 1,2,3,4 పోస్టులు పెంచాలని, టీచర్ పోస్టులు 25 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ భారీ ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గ్రూప్ 1 సర్వీస్ క్రింద గత పది సంవత్సరాలుగా పోస్టులు భర్తీ చేయలేదు, అదే విధంగా గ్రూప్ 2 సర్వీస్ కింద గత ఆరు సంవత్సరాలుగా నోటిఫికేషన్ లేదని, గతంలో నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ అది పూర్తిస్థాయి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా కింద భర్తీ చేయ కుండా నామమాత్రంగా భర్తీ చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ 23 జిల్లాలలో 40శాఖల జిల్లా ఆఫీసులు, తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయని, అదే విధంగా 131 మండ లాలలో 30 రెవెన్యూ డివిజనల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొ రేషన్లు, 25 డీఎస్పీ ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలీస్ కమీషనరేట్లు, 4,383 గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయని అన్నారు. తక్షణమే పోస్టులు మంజూరు చేయాలని, రిక్రూట్‌మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో లక్కించి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఖాళీగా ఉన్న గ్రూప్ 1,2,3,4 పోస్టులు, టీచర్ పోస్టులు అన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు జిల్లాపల్లి అంజి, అనంతయ్య, పగిళ్ల సతీష్, మోదీ రాందేవ్, హర్షిత, శ్రీనివాస్, కోటేశ్వరి, అనిత, సుకేష్, మిత్రా, నందగోపాల్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా శ్రీగణేష్ ప్రమాణస్వీకారం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 20:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్ ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చాంబర్‌లో శాసన సభ్యునిగా ప్రమాణం చేశారు. శ్రీగణేష్‌తో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు, ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం శ్రీగణేష్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్‌లు శుభాకాంక్షలు తెలిపారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతితో జరిగిన ఎన్నికల్లో ఆయన కుమార్తె లాస్య నందిత బిఆర్ఎస్ తరఫున పోటీ చేసి గెలిచింది. కాగా, కొన్ని నెలలకే సంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అమె మృతి చెందడంతో ఉప ఎన్నిక జరిగింది. ఈ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థిగా సాయన్న మరో కుమార్తె నివేదితపై 9,725 ఓట్లతో శ్రీగణేష్ విజయం సాధించారు. గురువారం ఆయన అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు.

# రూ.26.75 కోట్లతో బిలాస్‌పూర్ ఎయిమ్స్‌లో విశ్రాంతి భవనాలు

## 4 అంతస్తులు 250 పడకలు 2027లక్ష్యంగా నిర్మాణం
## దేశవ్యాప్తంగా రూ.1500 కోట్లతో పవర్‌గ్రిడ్ సిఎస్ఆర్ నిర్వహణ
## బిలాస్‌పూర్‌లో ఎయిమ్స్‌తో పవర్‌గ్రిడ్ కుదుర్చుకున్న ఎంఒయు

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** బిలాస్‌పూర్ ఏయిమ్స్‌లో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రూ.26.75 కోట్లరూపాయలు ఖర్చు చేసి 250 పడకలతో విశ్రమ్‌సదన్ (విశ్రాంతిభవనాలు) నిర్మించడానికి ఆసుపత్రి సేవలు మెరుగు పరుచడానికి రెండు రకాల అవగాహన ఒప్పందాలను గురువారం చేసుకొంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటి కింద మొదటి అవగాహన ఒప్పందం ప్రకారం 4,641చదరపు మీటర్లలో నాలుగు అంతస్తులు నిర్మాణలు చేపట్టడానికి పవర్‌గ్రిడ్ హెచ్ఆర్ జనరల్‌మేనేజర్ వినోద్ పిబక్సాల్లా,ఎయిమ్స్ పరిపాలన డిప్యూటీ డైరెక్టర్ లెఫ్టినెంట్ కల్నల్ ఎంహరియన్, హాస్పిటల్ సర్వీస్ కన్సల్టెన్సీ కార్పొరేషన్ ఎస్ హెచ్ పవన్‌కుమార్ భాటియా ఒప్పొందం చేసుకున్నారు. ఈ ఒప్పందం పవర్‌గ్రిడ్ ఎన్ఆర్‌టిఎస్-2 ఇడి రాజేశ్‌కుమార్, హాస్పిటల్‌సర్వీస్ కన్సల్టెన్సీ ఇంజనీర్ డైరెక్టర్ రవిరంజ్ పవర్ గ్రిడ్ ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో జరిగింది. విశ్రాంతిసదన్‌లో వెయిటింగ్‌హాల్ పలహారశాల, పూర్తిగా వసతులతో కూడిన గదులు, డార్మటెరీలు నిర్మిస్తారు. రోగులతో వచ్చేవారికి ముఖ్యంగా మారుమూల ప్రాంతాలనుంచి వచ్చేవారికి అన్ని వసుతులు కల్పించడానికి ఈ నిర్మాణాలు 2027నాటికి అందుబాటులో తేవాలని పవర్‌గ్రిడ్ సంస్థ సంకల్పంపెట్టుకొంది. బిలాస్‌పూర్ ఏయిమ్స్‌లో వసతులు కల్పించడం వల్ల హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, జమ్మూకశ్మీర్ వంటి మారుమూల ప్రాంతాల నుంచివచ్చే రోగుల బంధువులకు వసతిఆశ్రయం కల్పించడానికి ఉపయోగపడుతుంది. సుమారు 75లక్షల మంది జనాభాకు పవర్‌గ్రిడ్ సిఎస్ఆర్ కారణంగా వసతులు కల్పించే అవకాశం ఏర్పడుతుంది. ఉత్తరభారతంలో ఇది మొదటి నిర్మాణం ఇప్పటికి 14 దశలలో విశ్రామ్‌సదన్‌లు నిర్మించారు. విశ్రామ్‌సదన్ ద్వారా ఏయిమ్స్‌లో ఇప్పటికే 14 విడుతల్లో 3000పడకలు రోగుల బంధువులకు అందుబాటులో తెచ్చారు. పవర్ గ్రిడ్ ఉత్తర ప్రాంతం జమ్ము ప్రధాన కార్యాలయం ఉంది పంజాబ్,హిమాచల్ ప్రదేశ్,హర్యానా లడఖ్ చండీగఢ్, జమ్మురాశ్మీర్ విస్తరించి ఉంది.పవర్ గ్రిడ్‌కు 177790 సిసిఎం ట్రాన్సిమిషన్ లైన్‌లు 278 సబ్‌స్టేషన్లు 527946ఎవిఏ కంటే ఎక్కువ ట్రాన్సిమిషన్ కెపాసిటి ఉందని జనరల్‌మేనేజర్ వినోద్ పిబక్సాల్లా,ఇడిరాజేష్‌కుమార్ తెలిపారు. న్యూఢిల్లీ, లక్నో, పాట్నా,దర్భంగా గౌహతి, వడోదర, బెంగూళూర్లలో ఇప్పటికే విశ్రాంతిభనాలు నిర్మించిరోగులకు వారి బంధువులకు ఆశ్రయం కలిగిస్తున్నది. ఇంతేకాదు 1500వేల కోట్ల రూపాయలు వెచ్చిందచి విద్య, నైపుణ్య అభివృద్ది గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, తాగు నీటిసంరక్షణ,పారిశుద్ధ్యం వంటి రంగాలలో సామాజిక బాధ్యత కోసం పవర్‌గ్రిడ్ పనిచేస్తున్నది.




# ఎన్‌టిఎను రద్దు చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్

## సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
## నీట్‌లో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** జాతీయ స్థాయి పరీక్షలను నిర్వహించడంలో జాతీయ పరీక్షల మండలి(ఎన్‌టీఏ) విఫలమైందని.. కాబట్టి ఎన్‌టీఏని రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీలు డిమాండ్ చేశాయి. జాతీయ పరీక్షలను నిర్వహించడంలో ఎన్‌టీఏ మరియు విద్యా మంత్రిత్వ శాఖ యొక్క అత్యంత బాధ్యతా రాహిత్యాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు తెలిపారు. ఎన్‌టీఏ ప్రారంభం నుంచి విద్యా వ్యవస్థను అపహాస్యం చేస్తోందని మండిపడ్డారు.

పరీక్షల నిర్వహణలో ఎన్‌టీఏ పూర్తిగా అసమర్థంగా ఉందన్నారు. నీట్‌లో పేపరల్ లీక్, సీయూఈటీ పరీక్షలో పొరపాట్లు, తాజాగా యూజీసీ నెట్-2024 పరీక్ష సమగ్రంగా నిర్వహించడంలో వైఫల్యం.. ఎన్‌టీఏ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమ న్నారు. రాజీ ధోరణికి నిదర్శనమన్నారు. యూజీసీ నెట్ రద్దు అనే నిర్ణయం.. ఇప్పటికే సెంట్రల్ యూనివర్సిటీల ప్రవేశ పరీక్ష సీయూఈటీ పొరపాట్లు, ఇటీవల నీట్ పరీక్ష లీకేజీ దానిచుట్టూ కొనసాగుతున్న వివాదాల తరువాత యూజీసీ నెట్ పరీక్ష రద్దు జరిగిందని వారు గుర్తు చేశారు. తక్షణమే విద్యా శాఖ మంత్రి పదవి బాధ్యతల నుంచి తప్పుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎన్‌టీఏని రద్దు చేయాలని మూర్తి, నాగరాజు డిమాండ్ చేశారు.

మొన్న నీట్ పరీక్ష లీక్, నిన్న యూజీసీ-నెట్ పరీక్ష రద్దు చేస్తూ విద్యార్థుల భవి ష్యత్తుతో చెలగాటం ఆడుతున్న ఎన్‌టీఏపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ అశోక్ స్టాలిన్ డిమాండ్ చేశారు.

# కల్కి ఎక్స్‌పీరియన్స్‌ని ఎప్పటికీ మర్చిపోలేను..

**అమితాబ్‌బచ్చన్**

నాగ్ అశ్విన్ ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్. కల్కిని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ఉలగ నాయగన్ కమల్ హాసన్ అమితాబ్ బచ్చన్ సర్, కమల్ సర్ లాంటి గ్రేటెస్ట్ లెజెండ్స్‌తో వర్క్ చేయడం ఇట్స్ బిగ్గర్ దెన్ డ్రీం : రెబల్ స్టార్ ప్రభాస్ కల్కి వండర్ ఫుల్ ఎక్స్‌పీరియన్స్. కంప్లీట్ న్యూ వరల్డ్. డైరెక్టర్ నాగ్ అశ్విన్ క్రియేట్ చేసిన మ్యాజిక్ ఇది : హీరోయిన్ దీపికా పదుకొణె. మోస్ట్ ఎవైటెడ్ అప్ కమింగ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ఎడి', విజనరీ ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేసిన ఈ విజువల్ వండర్‌లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్‌స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్,ప్రభాస్, దీపికా పదుకొణె, దిశాపటానీ నటిస్తున్నారు. వైజయంతీ మూవీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఫెంటాస్టిక్ ప్రమోషనల్ కంటెంట్‌తో గ్లోబల్‌వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్స్‌కి గ్రాండ్ బ్రేకింగ్ రెస్పాన్స్ వచ్చింది. 'భైరవ అంథమ్' ఇండియన్స్ బిగ్గెస్ట్ సాంగ్ ఆఫ్ ది ఇయర్‌గా టాప్ చార్ట్‌లో వుంది. ఈ మల్టీలింగ్వెల్, మైథాలజీ - ఇన్‌స్పైర్డ్ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్ జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ముంబైలో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో కల్కిటీంతో హ్యాండ్సమ్ హంక్ రానా దగ్గుబాటి ఇంటరాక్షన్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో బాలీవుడ్ మెగా స్టార్ అమితాబ్ బచ్చన్ మాట్లాడుతూ, 'కల్కి 2898 ఎడి' లో పార్ట్ అవ్వడం గ్రేట్ హానర్. ట్రూలీ వండర్ ఫుల్ ఎక్స్‌పీరియన్స్. ఇది ఓ కొత్త ప్రపంచం. ఇలాంటి సినిమా గతంలో ఎప్పుడూ చేయలేదు. ఇలాంటి సినిమాని ఆలోచించిన నాగ్ అశ్విన్‌కి, టీం అందరికీ అభినందనలు. నాగి ఈ కథ చెప్పినపుడు చాలా ఆశ్చర్యపోయాను. అసలు ఏం డ్రింక్ చేస్తే ఇలాంటి కథని ఆలోచించగలిగాడని పించింది. ఇందులో వున్న విజువల్స్ అన్‌బిలివబుల్. ఇలాంటి ఫ్యూచరిస్టిక్ ప్రాజెక్ట్‌ని తీయడం మహా అద్భుతం. తను అనుకున్న విజన్‌ని వండర్‌ఫుల్‌గా స్క్రీన్ పై ప్రజెంట్ చేశారు. కల్కి ఎక్స్‌పీరియన్స్‌ని ఎప్పటికీ మర్చిపోలేను అన్నారు. ఉలనాయగన్ కమల్‌హాసన్ మాట్లాడుతూ, నాగ్ అశ్విన్ మా గురువుగారు బాలచందర్‌లా ఆర్డినరీగా కనిపించే ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్. తన ఐడియాని అద్భుతంగా ప్రజెంట్ చేసే నేర్పు నాగ్ అశ్విన్‌కి వుంది. ఇందులో బ్యాడ్ మ్యాన్‌గా ప్లే చేస్తా. ఇట్స్ గోయింగ్ టుబి ఫన్. నాగ్ అశ్విన్ చాలాలా డిఫరెంట్‌గా ప్రజెంట్ చేశారు. నా ఫస్ట్‌లుక్ చూసి సర్‌ప్రైజ్ అయినట్లే సినిమా చూసి చాలా సర్‌ప్రైజ్ అవుతారు అన్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ మాట్లాడుతూ, గ్రేటెస్ట్ లెజెండ్స్ తో వర్క్ చేసే అవకాశం ఇచ్చిన దత్తు, నాగాకి థాంక్‌యూ. ఇట్స్ బిగ్గర్ దెన్ డ్రీం. అమితాబ్ కంట్రీ మొత్తం రీచ్ అయిన ఫస్ట్ యాక్టర్. కమల్‌సార్ సాగరసంగమం చూసి కమల్ హాసన్ లాంటి డ్రెస్ కావాలని మా అమ్మని అడిగాను. అలాగే ఇంద్రుడు చంద్రుడు చూసి కడుపులో క్లాత్ చుట్టుకొని యాక్ట్‌చేసేవాడిని, అలాంటి లెజెండ్స్‌తో యాక్ట్ చేయడం అన్‌బిలివబుల్. అలాగే దీపిక ఇంటర్నేషనల్ లెవల్‌కి రీచ్ అయిన స్టార్. దీపికతో నటించడం బ్యూటీఫుల్ ఎక్స్‌పీరియన్స్. అందరికీ థాంక్‌యూ అన్నారు. హీరోయిన్ దీపికా పదుకొణె మాట్లాడుతూ, కల్కి వండర్ ఫుల్ ఎక్స్‌పీరియన్స్. కంప్లీట్ న్యూ వరల్డ్. డైరెక్టర్ నాగీ క్రియేట్ చేసిన మ్యాజిక్ ఇది. యాక్టర్‌గా ప్రొఫెషనల్‌గా ఇది అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్. నాగీ జీనియస్. తన విజన్ చాలా క్లియర్‌గా వుంటుంది. సినిమాని అద్భుతంగా తీశారు అన్నారు.





సురభి పురాణిక్ నయా లుక్

# ఎస్‌కె30 షూటింగ్ ప్రారంభం

సందీప్ కిషన్ తన ల్యాండ్‌మార్క్ 30వ మూవీ .. ఎస్‌కె30 కోసం 'ధమాక' డైరెక్టర్ త్రినాధ రావు నక్కినతో జతకట్టారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్యమూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రాజేష్‌దండా ఈ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ని ప్రొడ్యూస్ చేస్తున్నారు. బాలాజీగుత్తా సహ నిర్మాత. ఇటీవలే గ్రాండ్ లాంచ్ అయిన ఈ సినిమా ఇప్పుడు హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ఈ మూవీ హ్యూజ్ స్కేల్‌లో రూపొందుతోంది. లవ్ అండ్ ఎమోషన్‌తో నిండిన హార్ట్ వార్మింగ్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌గా తెరకెక్కిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ ఎంటర్‌టైనర్‌లను తీసుకురావడంలో పేరు పొందిన త్రినాధరావు నక్కిన, సందీప్ కిషన్‌ని కంప్లీట్ డిఫరెంట్ అవతార్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. అతని క్యారెక్టరైజేషన్ కంప్లీట్ రిఫ్రెషింగా వుంటుంది. త్రినాధరావు నక్కినతో సక్సెస్‌ఫుల్ పార్ట్నర్‌షిప్ వున్న రైటర్ ప్రసన్నకుమార్ బెజవాడ కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్‌లను రాశారు. ఈ మూవీ వారి కాంబో నుంచి సిగ్నేచర్ ఎంటర్టైనర్ అవుతుంది. యంగ్ అండ్ ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పనిచేస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు. నిజార్‌షఫీ డీవోపీ కాగా, చోటా కె ప్రసాద్ ఎడిటర్. బ్రహ్మకడలి ఆర్ట్ డైరెక్టర్, నటీనటులు: సందీప్ కిషన్‌రావు, రావు రమేష్. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: త్రినాధరావు నక్కిన, బ్యానర్లు: ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్యమూవీస్, జీ స్టూడియోస్, నిర్మాత: రాజేష్ దండా, కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్: ప్రసన్నకుమార్ బెజవాడ, సహ నిర్మాత: బాలాజీగుత్తా, సంగీతం: లియోన్ జేమ్స్, డీవోపీ: నిజార్‌షఫీ. ఎడిటర్: ఛోటా కె ప్రసాద్, ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మకడలి, పీఆర్వో: వంశీ -శేఖర్, డిజిటల్: హాష్‌ట్యాగ్ మీడియా తదితరులు.



# 'శివం భజే' పవర్‌ఫుల్ టీజర్

గంగా ఎంటర్టైన్మంట్స్ మహేశ్వర్‌రెడ్డి మూలి నిర్మాణంలో తెరకెక్కుతున్న తొలి చిత్రం 'శివం భజే'. ఇది వరకే టైటిల్, ఫస్ట్‌లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ చిత్ర టీజర్ విడుదలై అమాంతం అంచనాలను పెంచేసింది. అప్సర్ దర్శకత్వంలో న్యూ ఏజ్ కథతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సస్పెన్స్, యాక్షన్, థ్రిల్ ఎలిమెంట్స్‌తో పాటు డివోషన్ కూడా ఉన్నట్లు టీజర్ తెలుస్తుంది. హీరో అశ్విన్‌కి ఏదో మానసిక సమస్య ఉన్నట్టు బ్రహ్మాజీ, హైపర్ ఆది లతో చెప్పడం, ఇన్వెస్టిగేషన్‌లో బాలీవుడ్ నటుడు అర్బాజ్‌ఖాన్, మురళీశర్మ, సాయిధీన వంటి పలువురు నటులు నిమగ్నమై ఉండడం, అయ్యప్ప శర్మ ద్వారా వీటన్నిటి వెనక దైవం ఉందని తెలియజేయడం, అశ్విన్‌బాబు రౌద్ర రూపంలో రౌడీలను శూలంతో ఎత్తి పడేయడం.. అన్నింటినీ మించి చివరగా అదిరిపోయే సీజీ విజువల్స్‌లో దాచిన శివుడి దర్శనం, దానికి వికాస్ బడిస బ్యాగ్రౌండ్ స్కోర్ గూస్ బంప్స్ ఇస్తాయి. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 'వైవిధ్యమైన కథలో మా సంస్థ గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణంలో తెరకెక్కుతున్న చిత్రం 'శివం భజే'. కొత్త కథ, కథనాలకి తగ్గట్టుగా నటులు, సాంకేతిక విలువలు సమకూర్చుకున్నాము. టైటిల్, ఫస్ట్‌లుక్‌కి మించిన స్పందన ఇప్పుడు టీజర్‌కి రావడం చాలా ధైర్యాన్నిస్తుంది. మా హీరో అశ్విన్ బాబు, దర్శకుడు అప్సర్ కూడా ఈ చిత్ర విజయంపై పూర్తి విశ్వాసంతో ఉన్నారు. అర్బాజ్‌ఖాన్, సాయిధీనా, హైదర్ ఆది, మురళీశర్మ, బ్రహ్మాజీ, తులసి వంటి నటులు, మేటి సాంకేతిక నిపుణుల సహకారంతో ఎక్కడా తగ్గకుండా వినూత్నంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం నిర్మాణాంతర కార్యక్రమాలు వేగంగా పూర్తి చేసుకుని జులైలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సిద్ధమవుతున్నాం. శివస్మరణతో మొదలై మా చిత్రానికి ఆయన ఆశీస్సులతో అద్భుత స్పందన లభించడం చాలా సంతోషంగా ఉంది. చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడిస్తాం' అని అన్నారు. దర్శకుడు అప్సర్ మాట్లాడుతూ, 'శివం భజే' టైటిల్‌తోనే అందరి దృష్టి ఆకర్షించిన మా చిత్ర టీజర్‌కి అన్ని భాషల ప్రేక్షకులు, వీక్షకుల నుండి అనూహ్య మైన స్పందన రావడం చాలా సంతోషంగా ఉంది. మా నటీనటులు, సాంకేతిక నిపుణులు, నిర్మాత మహేశ్వర రెడ్డి పూర్తి సహకారంతో ఈ చిత్రం అద్భుతంగా రూపొందింది. మాటలు, ట్రైలర్, విడుదల తేదీ గురించి మరిన్ని వివరాలు త్వరలోనే తెలియ జేస్తాం' అన్నారు. హీరో అశ్విన్ బాబు మాట్లా డుతూ, 'మా 'శివం భజే' టీజర్‌కి వచ్చే అనూహ్య స్పందనకి అందరికీ ధన్య వాదాలు. అన్ని వర్గాలు ప్రేక్షకులని అలరించే విధంగా సస్పెన్స్, కామెడీ, యాక్షన్, ఎమోషన్‌తో పాటు డివోషన్ కూడా ఈ చిత్రంలో ఉంటుంది. మా దర్శకుడు అప్సర్, నిర్మాత మహేశ్వర రెడ్డి ఈ చిత్రాన్ని ఊహించిన దానికంటే అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. ఆ శివుని అనుగ్రహంతోపాటు మీఅందరి ఆశీర్వాదంతో త్వరలోనే మా చిత్రాన్ని మీ ముందుకు తెస్తాం' అన్నారు. నటీనటులు : అశ్విన్‌బాబు, అర్బాజ్‌ఖాన్, దిగంగనా సూర్యవంశీ, హైపర్ ఆది, మురళీశర్మ, సాయిధీన, బ్రహ్మాజీ, తులసి, దేవి ప్రసాద్, అయ్యప్పశర్మ శకల శంకర్, కాశీవిశ్వనాధ్, ఇనాక సుల్తాన తదితరులు. ఎడిటర్ : చోటా కె.ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: సాహి సురేష్, మ్యూజిక్ డైరెక్టర్: వికాస్ బడిస, ఫైట్ మాస్టర్: పృథ్వి, రామకృష్ణ పిఆర్ఒ: నాయుడు సురేంద్ర కుమార్-ఫణికందుకూరి మార్కెటింగ్: టాక్ స్కూప్.



# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఒఎమ్‌జి (ఓ మంచి ఘోస్ట్)

వెన్నెల కిషోర్, నందితా శ్వేత, నవమి గాయక్, షకలక శంకర్, రజత్ రాఘవ్, నవిన్ నేని, రఘుబాబు ప్రధాన పాత్రల్లో నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ ఒఎమ్‌జి (ఓ మంచి ఘోస్ట్). మార్క్‌సెట్ నెట్‌వర్క్స్ బ్యానర్ మీద డా.అబినికా ఇనాబతుని నిర్మించిన ఈ చిత్రానికి శంకర్ మార్తాండ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం నేడు రాబోతోంది. ఈ సందర్భంగా.. దర్శకుడు శంకర్ మార్తాండ్ మాట్లాడుతూ, ఈ మూవీ స్క్రిప్ట్, డైలాగ్స్ సహాయం చేసిన నా డైరెక్షన్ టీంకి, మత్తు వదలరా డైరెక్టర్ రితీజ్ రానా గారికి థ్యాంక్స్. మా నిర్మాత ఫాదర్ రాధాకృష్ణకి థ్యాంక్స్. అనూప్ రూబెన్స్‌గారి వల్లే ఈ సినిమా నిర్మించారు. సెట్స్ మీద మేం ఏం అడిగినా ఇచ్చారు. అలాంటి నిర్మాతలు ఇంకా ఎన్నో సినిమాలు తీయాలి. అనూప్ ఆర్ఆర్ ఇచ్చిన తరువాత సినిమా నెక్స్ట్ లెవెల్‌కు వెళ్లింది. మా ఆర్టిస్టులంతా కూడా అద్భుతంగా నటించారు. ఆండ్రూ కెమెరా వర్క్ బాగుంటుంది. ఫైట్ మాస్టర్ తక్కువ టైంలోనే మాకు కావల్సిన అవుట్‌ఫుట్ ఇచ్చారు. ఆర్ట్‌వర్క్ కూడా బాగుంటుంది. మా సినిమాను రిలీజ్ చేస్తున్న ఏసియన్ ఫిల్మ్స్, బాలాజీ ఫిల్మ్స్‌కి థ్యాంక్స్. మా చిత్రం నేడు రాబోతోంది అందరూ చూడండి' అని అన్నారు. నిర్మాత డా. అబినికా ఇనాబతుని మాట్లాడుతూ, నిర్మాత ఇది మాకు మొదటి చిత్రం. శంకర్ గారు ఎంతబాగా కథ చెప్పారో.. అంతకు మించి అనేలా సినిమా తీశారు. అందరూ చూడదగ్గ చిత్రమిది. సినిమా చూసి ఎలా ఉందో చెప్పండి అని అన్నారు. అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ, కరోనా టైంలో శంకర్ నాకు ఈ కథను చెప్పారు. అప్పుడు చిన్నగా అనుకున్నారు. కానీ ఇప్పుడు పెద్ద ఆర్టిస్టులతో సినిమా అద్భుతంగా వచ్చింది. వెన్నెలకిషోర్, నందిత, షకలక శంకర్ మధ్య సీన్లు బాగా వచ్చాయి. హారర్, కామెడీ మిక్స్ చేసి బాగా తీశారు. ఈ సినిమా అందరికీ నచ్చుతుంది అని అన్నారు. నందితా శ్వేత మాట్లాడుతూ, నాకు కామెడీ అంటే చాలా ఇష్టం. శంకర్ గారు నాకు చెప్పినప్పటి నుంచి షూటింగ్ కోసం ఎంతో ఎగ్జైటెడ్‌గా ఉన్నాను. స్టోరీ నెరేట్ చేస్తూ ఉంటే నవ్వుతూనే ఉన్నాను. హారర్, కామెడీ జానర్లతో రాబోతోన్న ఈ మూవీ కుటుంబ సమేతంగా చూడొచ్చు. అందర్నీ నవ్వించేలా మా సినిమా ఉంటుంది. నాకు ఇంతమంచి పాత్రను ఇచ్చిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్. ఓ మంచి ఘోస్ట్ సినిమా షూటింగ్‌ను మేం అంతా సరదాగా చేశాం. ఈ మూవీ అవుట్ పుట్ కూడా అలాగే వచ్చింది. అందరికీ నచ్చేలానే ఈ సినిమా ఉంటుంది అని అన్నారు. నవమి గాయక్ మాట్లాడుతూ, నాకు మంచి పాత్రను దర్శక నిర్మాతలకు థాంక్స్. అండ్రూ సర్ మా అందరినీ బాగా చూపించారు. అనూప్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. టీం అందరితో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. నందిత నాకెంతో సపోర్ట్ ఇచ్చారు. అందరూ చూడండి మా చిత్రం అని అన్నారు.



# 'ఆహో! విక్రమార్క' టీజర్ రిలీజ్

బ్లాక్ బస్టర్'మగధీర' సహ పలు దక్షిణ భారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో దేవ్ గిల్ అందరినీ ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఆయన నేతృత్వంలో దేవ్ గిల్ ప్రొడక్షన్స్ నుంచి 'ఆహో! విక్రమార్క' అనే మొదటి ప్రాజెకు రాబోతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబందించిన టీజర్ రిలీజ్ చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. దేవ్‌గిల్ మాట్లాడుతూ, మగధీర నుంచి నామీద ప్రేమను కురిపిస్తూనే ఉన్నారు. పూణెలో మా తల్లి దండ్రులు జన్మనిచ్చి ఉండొచ్చు. కానీ హైదరాబాద్‌లో రాజమౌళి నాకుపేరు ఇచ్చారు. రమా నాకు తల్లిలా సపోర్ట్ ఇచ్చారు. వారి వల్లే ఈ రోజు 'ఆహో విక్రమార్క' అనే చిత్రాన్ని నిర్మించగలిగాను. మీటీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. త్వరలోనే పాటలు రిలీజ్ చేస్తాం. మా సినిమా మీద ఆడియోన్స్ ప్రేమను కురిపించి, ఆదరించాలని కోరకుంటున్నాను అని అన్నారు. యువరాజ్ మాట్లాడుతూ,నేను ప్రొడక్షన్ టీంలో పనిచేశారు.తెలుగు ప్రజలంతా ఈ సినిమాను ఆదరిస్తారని కోరుకుంటున్నాను. దేవ్‌గిల్ భార్య,నిర్మాత ఆర్తి మాట్లాడుతూ, మా కల నేరవేరబోతోంది. ఇదేమాకు మొదటి చిత్రం రాబోతోంది. తెలుగు ప్రేక్షకుల మాపై ఇప్పటి వరకు ప్రేమను కురిపిస్తూనే వచ్చారు. ఈచిత్రం కొత్తగా ఉండబోతోంది. టెక్నికల్‌గా ఈ సినిమా అద్భుతంగా ఉంటుంది. అందరూ మా సినిమాను ఆదరించండి. నటి చిత్రా శుక్లా మాట్లాడుతూ, ఈ చిత్రంలో ఎంతో స్ట్రాంగ్ కంటెంట్ ఉంది. త్రికోటితో పని చేసినందుకు ఆనందంగా ఉంది.

# 'ధూం ధాం' లిరికల్ సాంగ్ విడుదల

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూంధాం' సాయి గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్‌రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. 'ధూం ధాం' సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.'దూం ధాం' సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ సక్సెస్‌ఫుల్‌గా సాగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన 'మల్లెపూల టాక్సీ.. 'పాట చాట్ బస్టర్ అయ్యింది. మంగ్లీ పాడిన ఈ పాట ప్రేక్షకులకు బాగా రీచ్‌అయ్యింది. తాజాగా 'ధూం ధాం' సినిమా నుంచి సెకండ్ సింగిల్ 'మాయా సుందరి' .. విడుదల చేశారు. ఈ పాటకు సరస్వతీ పుత్ర రామ జోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా.. గోపీ సుందర్ మంచి బీట్‌తో కంపో జ్ చేశారు. అనురాగ్ కులకర్ణి పాడారు. 'మాయా సుందరి. హే మాయా సుందరి.. నా మాయా సుందరి.. ఎక్కడున్నావో మరి.. గుప్పెడు గుండెను నువ్వే పట్టుకుపోయావే, నా రెప్పల నిద్దురంతా ఎత్తుకు పోయావే' అంటూ సాగుతుందీ పాట.



# ఎస్‌డిజిఎమ్ గ్రాండ్‌గా లాంచ్

బాలీవుడ్ స్టార్ సన్నీడియోల్ 2023లో బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచిన తన లాస్ట్ ఔటింగ్ 'గదర్2'తో స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇచ్చారు. నాలుగు దశాబ్దాలకు పైగా కెరీర్‌లో 100 సినిమాల దిశగా దూసుకుపోతున్న సన్నీడియోల్ యాంగ్రీ యాక్షన్ హీరోగా అలరిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, నవీన్ యెర్నేని, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టిజి విశ్వప్రసాద్ సంయుక్తంగా, గ్రాండ్‌గా నిర్మించే స్ట్రెయిట్ హిందీ సినిమా కోసం బ్లాక్ బస్టర్ మెషిన్ గోపీచంద్ మలినేనితో చేతులు కలిపారు సన్నీడియోల్. క్రాక్, వీరసింహా రెడ్డి వంటి రెండువరుస బ్లాక్‌బస్టర్‌లను అందించిన దర్శ కుడు గోపీచంద్ మలినేని అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ కూడిన సక్సెస్‌ఫుల్ స్క్రిప్ట్‌తో ఎస్‌డిజిఎమ్ చిత్రాన్ని మ్యాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించనున్నారు. ఇది గోపీచంద్ మలినేని మేడిన్ హిందీ మూవీ. మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో హీరోని ప్రెజెంట్ చేయనున్నారు.సౌత్ దర్శకులతో బాలీవుడ్ స్టార్ల సినిమాలపై నార్త్ ప్రేక్షకులు కూడా ప్రత్యేక ఆసక్తి కనబరుస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా స్టార్‌లతో హై - బడ్జెట్ సినిమా తీయడంలో ప్రసిద్ధి చెందాయి. రెండు నిర్మాణ సంస్థలు, డైరెక్టర్ సరైన సమయంలో సరైన మూవీతో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. ఎస్‌డిజిఎమ్ హై ప్రొడక్షన్,టెక్నికల్ వాల్యూస్ బిగ్ కాన్వాస్‌పై రూపొందనుంది. గురువారం హైదరాబాద్‌లో కోర్‌టీమ్, ప్రత్యేక అతిథులతో సినిమా గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. సయామీ ఖేర్, రెజీనా కసాండ్రా ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించనున్నారు.



# 'షార్వా 37' నుంచి సాక్షి వైద్య పరిచయం

చార్మింగ్ స్టార్ శర్వానంద్ కొన్ని క్రేజీ ప్రాజెక్ట్స్‌ని లైన్ అప్‌లో ఉంచారు. ఇటీవల 'మనమే'తో అలరించిన శర్వా ఇపుడు తన నెక్స్ట్ 37వ సినిమా షూటింగ్‌లో బిజీగా వున్నారు. సెన్సేషనల్ హిట్ సామజవరగమన ని అందించిన రామ్ అబ్బరాజు ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రామబ్రహ్మం సుంకర ఈ ఎంటర్టైనింగ్ మూవీని నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈ రోజు వెరీ ట్యాలెంటెడ్ హీరోయిన్ సాక్షి వైద్యను బోర్డులోకి స్వాగతించారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా ఆమెను నిత్యగా పరిచయం చేశారు. ఈ చిత్రంలో ఆమె ఆర్కిటెక్ట్స్‌గా కనిపిస్తుంది. శర్వాతో జతకడుతోంది. పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. టాప్ టెక్నిషియన్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా, జ్ఞానశేఖర్ వీఎస్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు. భాను బోగవరపు కథ అందించగా, నందు సవిరిగాన డైలాగ్స్ రాస్తున్నారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్, అజయ్‌సుంకర సహ నిర్మాత కాగా కిషోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. నటీనటుల మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో ఎనౌన్స్ చేస్తారు. తారాగణం: శర్వానంద్, సాక్షి వైద్య సాంకేతిక విభాగం: స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రామ్ అబ్బరాజు. నిర్మాతలు: అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర. బ్యానర్లు: ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, అడ్వెం చర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్. కథ: భాను బోగవరపు. డైలాగ్స్: నందు సవిరిగాన. సహ నిర్మాత: అజయ్ సుంకర ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిషోర్ గరికిపాటి పీఆర్వో: వంశీ శేఖర్ తదితరులు.



# ప్రశాంతతకు యోగబలం




మానవాళికి పతంజలి ప్రసాదించిన అద్భుత వరం యోగ విజ్ఞానం. మనిషిలో రుగ్మతలు తొలగించి ఆనందతీరాలకు చేర్చే అత్యుత్తమ మార్గం యోగ మార్గం. యోగాభ్యాస అంతిమ లక్ష్యం మనసుపైనే కాదు శరీరంపై పట్టుసాధించటం. ఆధ్యాత్మిక పురోగతి కూడా యోగఫలమేనని ఎందరో సాధకులు నిరూపించారు. దేహం, మనసు, భావోద్వేగాలను సమన్వయపరచటమే యోగ లక్ష్యం. అది పారమార్థిక ఉన్నతికి కూడా తోడ్పడుతుంది. పంతజలి ప్రతి పాదించిన అష్టాంగ యోగంలో యమం, నియమం, ఆసనం, ప్రాణాయామం, ప్రత్యాహారం, ధారణ, ధ్యానం, సమాధి అనేవి ప్రధాన అంశాలు. ఇది ఆహార, విహార నియమాలతో, ఇంద్రియ నిగ్రహంతో సాగించాల్సిన సాధన. అలాగే ఆనంద పారవశ్య రహస్యమంతా యోగంలోనే ఉందని యోగ సాధకులు నిర్ధరించారు. 'యోగంతో మనోదోషాలను, వ్యాకరణంతో శబ్దదోషాలను, ఆయుర్వేదంలో శరీరదోషాలను తొలగించిన మునిపుంగవుడైన పతంజలికి అంజలి ఘటిస్తున్నాను అంటూ మహర్షికి వందనాలు చెల్లించుకుంటారు. యమనియమాల ద్వారా చెడు ఆలోచనలు, ప్రేరణలను నియంత్రించటం, సదాలోచనల దిశగా మనసును మరలించటం, మంచి అలవాట్లను అలవరచుకోవటం సాధ్యపడుతుంది. ఆపైన, ప్రాణాయామాల ద్వారా దీర్ఘకాల ధ్యానానికి కావలసిన భంగిమలు, లయబద్ధమైన శ్వాసక్రియను లభ్యసించవచ్చు. ప్రత్యాహార ధారణల ద్వారా విషయ లోలత్వం కలిగించే వస్తువులపై నుంచి ఇంద్రియాలను మరల్చి ఏకాగ్రతను పెంచుకోవచ్చు. నిరంతర ధ్యానంతో మనసును ఆత్మలో లయం చేయటం సాధ్యమవుతుంది.

**ఇది అనాది యోగం...** వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత యోగవాశిష్టం, పతంజలి యోగసూత్రాలు, పురాణాలు ఇతిహాసాల్లో 'యోగ' ప్రస్తావన కనిపిస్తుంది. క్రీ.పూ. 3000 నాటి సింధులోయ నాగరికతలో యోగ సంప్రదాయానికి చెందిన ఆనవాళ్లు లభించాయంటారు. భగవద్గీతలో యోగ సంప్రదాయంపై సాధికారిక వ్యాఖ్యానాలున్నాయి. స్వామి వివేకానంద 1893లో అమెరికా పర్యటన సందర్భంగా వెలువరించిన ప్రసంగాల్లో యోగవిద్య ప్రాధాన్యాన్ని ప్రస్తావించారు. వీరోచితకార్యం, తొణికిసలాడే జీవకళ, ఆశావహ దృక్పథం, ఆరోగ్యలక్షణాలు, సద్గుణ ప్రకాశం ఇవన్నీ శక్తికి సంకేతాలు. అందుకే మనం ఉన్నంత వరకూ దేహం, మనసు దృఢంగా ఉండాలి అన్నారాయన. ఇలాంటి ప్రసంగాలతో ఆయా దేశాల్లో యోగసాధనల పట్ల ఆసక్తి పెరిగింది. ఆ తర్వాత పరమహంస యోగానంద వంటి ఆధ్యాత్మిక గురువులు విదేశాల్లో యోగాను విస్తృతంగా ప్రచారం చేశారు.

**శ్వాశ్వత స్వస్థత:** యోగం అంటే సంస్కృతంలో లయం అని అర్థం. అంటే భగవంతుడిలో లయమవ్వాలి. అది యోగ సాధనల లక్ష్యమని పతంజలి మహర్షి ఉద్ఘాటించారు. అందుకే యోగాభ్యాసం శరీరంతో ఆరంభమై మనసుతో కొనసాగి, చివరికి ఆత్మలో.. అంటే భగవంతుడితో అంతం కావాలి. జ్ఞానార్జనకూ దోహదం.. జ్ఞానాన్ని ఆర్జించటంలో యోగాభ్యాసం ఎంతో ఉపకరిస్తుంది. విద్యార్థి దశలో ఆరోగ్యం, చురుకుదనమే కాకుండా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. యువతీయువకుల్లో వ్యక్తిగతంగా, వృత్తి పరంగా ఎదురయ్యే మానసిక, శారీరక సమస్యలకు యోగసాధన తరణోపాయాన్ని చూపుతుంది. అయితే మనలో చాలామంది ఆసనాలు మాత్రమే యోగాభ్యాసమని భ్రమ పడుతుంటారు. నిజానికి నియమాలను పాటించడం, క్రమశిక్షణ, మనసును ఆలోచనలు లేని స్థితికి తీసుకెళ్లడం, ఏకాగ్రత-ఇవన్నీ యోగాలో భాగమే. యోగ సాధకులు మూడు రకాలుగా ఉంటారని మహర్షులు నిర్ధరించారు. అత్యున్నత ఆధ్యాత్మిక ఫలాల కోసం యోగమార్గాన్ని అనుసరించేవారు మొదటిరకం. వీరి లక్ష్యం మోక్షప్రాప్తి. రెండో రకం వారికి శారీరక, మానసిక ఆరోగ్యాలను పరిరక్షించుకోవటమే ప్రధానం. ఇక మూడో రకం వారు మానసికశారీరక రోగ నివారణ కోసం యోగా సనాలు వేస్తారు. తాత్కాలిక బాధల నుంచి ఉపశమనం పొందటమే వీరి లక్ష్యం.

**మానసిక ప్రశాంతత..** మనలోని అంతర్గత శక్తి స్రవంతులను, అతీంద్రియ కేంద్రాలను తెరవగలిగే శారీరక భంగిమలే ఆసనాలు. ఇవి శారీరక, మానసిక స్థితిని తెలియజేస్తాయి. వీటివల్ల బాధ, ఒత్తిడి, ఆందోళనలను అధిగమించే అవకాశం కలుగుతుంది. మనసునుశాంతపరిచి సమతుల్యత సాధించటానికి యోగాభ్యాసం ఉపకరిస్తుంది.



# పిల్లల చర్మ సమస్యల కోసం..

పిల్లల చర్మం చాలా సున్నితం. వాళ్లకు వాడే ఉత్పత్తుల్లో రసాయనాలుండొద్దు. రంగులూ, పరిమళాలున్న వాటినీ వీలైనంత మేరకు దూరంగా ఉంచాలి. అన్న సలహాలు ఎక్కువగా వింటుంటాం. కానీ అలాంటివెక్కడ దొరకు తాయి? ఇదే సమస్య పూజా దురగర్‌కి ఎదురైంది. ఆ సమస్య తీర్చడానికి 'ఎల్లో నేచురల్స్'ను ప్రారంభించింది. ఆమె మనోగతమిదీ..

పిల్లల ఆరోగ్యం కోసం ప్రతి తల్లిదండ్రులూ తపన పడుతుంటారు. వాళ్లకు వాడే ఉత్పత్తుల విషయంలో డాక్టర్ సలహా లేనిదే కొత్తవాటి జోలికి పోనివారూ ఎక్కువే. కొన్నిసార్లు వాళ్ల సిఫారసు చేసినవీ దద్దుర్లు, దురదలు లాంటి చర్మ సమస్యలకు కారణమవుతుంటాయి. నా కూతురి విషయంలో నాకూ ఇలాంటి చేదు అనుభవమైంది. తనది సెన్సిటివ్ స్కిన్. ఏ కాస్త రసాయన ఉత్పత్తి తగిలినా వెంటనే అలర్జీలు వచ్చేవి. ఎంతమంది డాక్టర్లని మార్చినా, ఖరీదైన ఉత్పత్తులు వాడినా లాభం లేక పోయింది. కారణం ఆ ఉత్పత్తుల్లో ఎంతో కొంత రసాయనాలు ఉండటమే! అందుకే పిల్లలకి సహజ పదార్థాలతో సబ్బులూ, క్రీములూ తయారు చేసే సంస్థను ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందా అన్న ఆలోచన మొదలైంది. మాది గుడ్ గావ్. 12 ఏళ్ల కాస్మెటిక్స్ మార్కెటింగ్ రంగంలో పని చేశాను. ఆ అనుభవంతో రసాయనరహిత ఉత్పత్తులు తయారు చేయడమే లక్ష్యంగా 2023లో ఎల్లో నేచురల్స్‌ను ఏర్పాటు చేశా.

**పాతకాలం చిట్కాలే..** సహజ పద్ధతుల్లో ఉత్పత్తులను తయారు చేయాలన్న ఆలోచన వచ్చినప్పుడు ఇంటర్నెట్‌లో వెతకడం మొదలుపెట్టాను. ఒక సర్వేనూ చేశా. అమ్మలూ, అమ్మమ్మలూ, నాయనమ్మల చిట్కాలను తెలుసుకోవడంతో పాటు మూలికలకు సంబంధించిన అవగాహననూ పెంచుకున్నా. ఆపై తొమ్మిది మంది బృందంతో హిమాచల్‌ప్రదేశ్‌లో పనులు ప్రారంభించా. వారిలో టాక్సికాలజిస్టులూ, డెర్మటాలజిస్టులూ ఉన్నారు. తొమ్మిది నెలలు కష్టపడి మూడు ప్రొడక్ట్స్ తయారు చేశాం. వెన్న, అవకాడో, సహజ నూనెలు, పసుపు, కుంకుమపువ్వు, బియ్యప్పిండి లాంటివి ఉపయోగించి వీటిని తీర్చిదిద్దాం. మొత్తం ఐదు దశల్లో తయారైన వీటిని మొదట మా అమ్మాయికే వినియోగించా. ఫలితం బాగుంది. ఆ తర్వాతే మార్కెట్లోకి విడుదల చేశాం. ఎల్లో నేచురల్స్‌కి ప్రస్తుతం 3 వేల మందికిపైగా వినియోగదార్లు ఉన్నారు. ప్యాకింగ్‌లో వినియోగించేవీ పర్యావరణ హితమైనవే. వచ్చే మూడేళ్లలో ఈ బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తం చేయాలన్నది నా లక్ష్యం.

# విశ్వభాష సంగీతం




సంగీతానికి ప్రత్యేకంగా ఓ రోజు ఎందుకు కేటాయించారో తెలుసా? సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, ఇలా లలిత కళలు ఐదు. కానీ మిగతా వాటికి భిన్నమైన దారి సంగీతానిది. సంగీతానిది ఎలాంటి ఎల్లలూ, హద్దులూ లేవని విశ్వభాష. సంగీతం మనసుకు హాయిని కలిగిస్తుంది కొన్ని రకాల అనారోగ్యాలను తొలగిస్తుంది.

ముఖ్యంగా మానసిక ఆరోగ్యానికి సంగీతంతో చికిత్స చేయవచ్చు. జూన్ 21న ప్రపంచ సంగీతం దినోత్సవం. ఈ సందర్భంగా సంగీతం మనిషి జీవితంతో ఎంతగా పెనవేసుకుని పోయిందో, అన్ని రోజులూ మన వీనులకు విందుగావించే సంగీతానికే ప్రత్యేకంగా ఓ రోజుంటూ కేటాయించారు. మనకు నచ్చిన పాట లేదా మనకు హత్తుకునే సంగీతం విన్నప్పుడు మనకు తెలీకుండానే ఒక రకమైన తన్మయత్వం కలుగుతుంది. ఎప్పుడైనా కాస్త డీలా పడినట్లు, ఒత్తిడికి లోనైనట్లు అనిపించినప్పుడు ఒక మంచిపాట, వీనుల విందైన సంగీతం వింటే ఒత్తిడి మొత్తం ఎగిరిపోతుంది. ఎంతో సాంత్వన లభిస్తుంది. నూతనోత్తేజం కలుగుతుంది. ఇక సంతోష సమయాలలో ఐతే చెప్పనక్కరేల్లదు. పెళ్లి వేడుకలు, ఇతర కార్యక్రమాల్లో ఉరకలెత్తించే, హుషారు కలిగించే సంగీతం, పాటలు వాతావరనాన్ని మరింత సందడిగా ఆహ్లాదంగా మారుస్తాయి. మొత్తంగా సంగీతాన్ని ఇష్టపడని సంగీతానికి పరవశించని వారంటూ ఉండరంటే అతిశయోక్తి కాదేమో!

**సంగీతం.. సార్వజనీయం....** పొత్తిళ్లలోని పాపాయి ఉంగా ఉంగా అని చేసి శబ్దంలో ఉంది సంగీతం. తల్లి తన బిడ్డను ఊయలలూపుతూ పాడే లాలిపాటల్లో ఉంది సంగీతం, ఏడుస్తున్న పసిబిడ్డ ఆ ఏడుపు ఆపి హాయిగా కేరింతలు కొట్టేట్లు చేయగల అమ్మలు, బామ్మల జోలపాటల్లో ఉంది సంగీతం, శ్రమైక జీవులు తమకు అలుపు తెలీకుండా పాడుకునే పాటల్లో ఉంది సంగీతం. ఇవన్నీ కూడా ఎలాంటి శాస్త్రీయ పద్ధతిని పాటించక పోయినప్పటికీ ఒక సొగసైన తాళం, రమ్యమైన లయతో సాగుతుంటాయి. మనషులే కాదు ఇతర ప్రాణులకూ ఉంది సంగీత జ్ఞానం. నాగస్వరం విన్న సర్పాలు సొగసుగా నాట్యమాడటం, చైత్రమాసాన లేత మామిడి చివుళ్ల తిన్న కొయిలమ్మ కుహుకుహు రాగమాలపించటం, సంగీతం వింటూ ఆవులు పాలు సమృద్ధిగా ఇవ్వడం మనకు తెలిసిందే. అందుగలడిందులేడని అన్న చందాన ప్రపంచ మంతటా నిండి ఉంది సంగీతం. అందుకే అన్నారు శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగాన రసం ఫణిః అని.

**ఐక్యరాజ్యసమితి ప్రకటన ...** ప్రజల మనస్సుల్లో, ఆలోచనల్లో సంగీతాన్ని నిత్యనూతనంగా ఉంచాలన్న ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21ని ప్రపంచ సంగీత దినోత్సవంగా నిర్వహించాలని ప్రతిపాదించింది. దీని ప్రకారం ప్రతి ఏడాది ప్రపంచమంతటా జూన్ 21ని వరల్డ్ మ్యూజిక్ డేగా పాటించాలని ప్రకటించింది. ఇది క్రమంగా అన్ని దేశాలకు, నగరాలకు వ్యాపించి వరల్డ్‌మ్యూజిక్ డేకు ప్రాచుర్యం లభించింది. ప్రపంచ సంగీత దినోత్సవాన్ని 'ఫెటె డే లా మ్యూజిక్' అని 'మేక్ మ్యూజిక్ డే' అని కూడా పిలుస్తారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 120 దేశాల్లో, 1000 వరల్డ్ మ్యూజిక్ డే సంబరాలను జరుపు కుంటున్నారు.

## చెలి చిట్కా

తులసి ఆకు రసం కొంచెం ఉప్పు మెత్తనిది కలిపి రాత్రి పడుకోబోయే ముందు ముఖానికి రాసుకొని ఉదయం గోరువెచ్చని నీటితో ముఖం కడగండి. ఇలాచేస్తే మొటిమలు పోతాయి.

# ఆహారం ఇలా తీసుకోండి..



ఆరోగ్యమే మహాభాగ్యం అని వినే ఉంటారుగా. ఆఫీస్‌కి ఆలస్యమవుతుందనో.. వేరే ఏదైనా కారణాలతోను సలువుగా అవుతుందనో వేపుళ్లు, ప్యాకేజ్డ్ ఫుడ్ తీసుకుంటుంటారు. అదీ కాకపోతే భోజనం బయట చేయడానికే మొగ్గు చూపుతుంటారు. ఊబకాయం, మధు మేహం లాంటివి అధిక మవ్వడానికి ముఖ్య కారణం మన తీసుకుంటున్న ఆహారమే. ప్రస్తుతం తృణధాన్యాలను ఎక్కువగా తీసుకుంటున్నాం. దాన్ని తగ్గించి ప్రొటీన్ ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించింది. భారత వైద్య పరిశోధన మండలి (ఐసిఎమ్‌ార్). ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ఎలాంటి భోజనం చేయాలనే దానిపై కొత్త గైడ్‌లైన్స్‌నూ తీసుకువచ్చింది.

**ప్రాసెస్ట్ ఫుడ్స్ వద్దు:** చిప్స్, ఐస్క్రీమ్, నూడుల్స్, సూప్ మిశ్రమాలు, కేకులు, ఈ కాలంలో ఇవన్నీ చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకూ ప్రతి ఒక్కరి ఫేవరెట్స్‌లో ఫస్ట్ ఉంటాయి కదూ! ఇలా అల్ట్రా ప్రాసెస్ చేస్తూ ఆహారానికి ఎంత దూరంగా ఉంటే ఆరోగ్యానికి అంత మంచిది. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల బరువు పెరగడం గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం లాంటి సమస్యలు ఎక్కువగా తలెత్తుతాయి. అంతేకాదు ఇటీవల ఇన్‌స్టంట్ ఫుడ్‌కీ ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇవి చూడగానే నోరూరుంచేలా ఉండొచ్చు కానీ ఆరోగ్యానికి ముప్పు తెచ్చి పెడతాయి. కాబట్టి వీటికి వీలైనంత దూరంగా ఉండాలి. తప్పక తినాలి... ఫోన్ చూసుకుంటూ దాంట్లోనే మునిగిపోయి ఏం తింటున్నామో ఎంత తింటూన్నామో కూడా తెలియదు. కానీ దీని వల్ల భవష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రతిరోజు మన భోజనంలో 190-370 గ్రా. తృణధాన్యాలు, 200గ్రా. కూరగాయలు, 100గ్రా. ఆకుకూరాలు 100గ్రా దుంపలు, 300నగ్రా. పాలు లేదా పెరుగు, దాంతోపాటు 100నగ్రా. పండ్లు 60-120 గ్రా. చిరుధాన్యాలు 90 గ్రా. చొప్పున గుడ్లు, మాంసంలేదా పప్పులు లాంటివి తీసుకుంటూ ఉండాలి. చక్కెర, ఉప్పు, కొవ్వులను పరిమితిలో తీసుకోవాలి. హైడ్రేటెడ్‌గా ఉండటానికి మంచినీళ్లు తాగుతూ ఉండాలి.

**వంటనూనె కొంచమే...** పిల్లలు ఇష్టపడుతున్నారనో, సులువవుతుందనో వేపుళ్లు చేడానికే ప్రయత్నిస్తుంటారు చాలామంది. దీనవల్ల పిల్లల్లో కొవ్వు పెరిగి పోతుంటుంది. ఇది అదుపులో ఉండాలంటే వంటల్లో పరిమితిని మించి నూనె వాడకూడదు. నట్స్, గుమ్మడి, చియా, అవిసె గింజలు నుంచి తీసిన నూనెని వాడటం మంచిది. ఇది ప్రతి రోజూ నాలుగైదు టీస్పూన్స్ మించకుండా చూసుకోవాలి. నూనెకు బదులు ఇంట్లో చేసిన నెయ్యి వెన్నని తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది.

# రోజువారీ అలవాట్లలో అందం




కొంతమంది ముఖంపై ఎంత వెతికినా ఒక్క మొటిమైనా కనిపించదు. ఇక నల్లమచ్చల జాడే దొరకదు. మేకప్ మాయజాలం లేకుండానే న్యాచురల్ బ్యూటీస్‌గా కనిపించేస్తుంటారు. ఇలాంటి వాళ్లను చూడగానే.. అందం కోసం ఎన్నెన్ని సౌందర్య చికిత్సలు తీసుకుంటారో అనిపిస్తుంటుంది. నిజానికి ఈ మహిమంతా చికిత్సలు, చిట్కాల్లో కాదు. వారు పాటించే రోజువారీ అలవాట్లలో ఉంటుందంటున్నారు నిపుణులు. మరి, అవేంటో తెలుసుకొని మనమూ పాటించేద్దామా!

✦. ఉదయం నిద్ర లేచిన వెంటనే, రాత్రి పడుకునే ముందు ఈ రెండు సందర్భాల్లో ముఖం శుభ్రపరచుకునేవారు చాలా తక్కువమంది. ముఖంపై మొటిమలు రావడానికి ఈ నిర్లక్ష్యమూ ఓ కారణమే అంటున్నారు నిపుణులు. అందుకే ఈ రెండు సందర్భాలతో పాటు.. చెమట ఎక్కువగా వచ్చినప్పుడు తప్పని సరిగా ముఖం శుభ్రం చేసుకోవాలంటున్నారు. ఫలితంగా ముఖంపై దుమ్ము, జిడ్డుదనం తొలగిపోయి చర్మ రంధ్రాలు మూసుకుపోవు. తద్వారా మొటిమలూ ఏర్పడవు. అయితే ఈ క్రమంలో చర్మతత్వానికి సరిపడే ఫేస్‌వాష్‌ను ఎంచుకోవడమూ ముఖ్యమే.



✦. పబ్లిక్ టాయిలెట్ కంటే మొబైల్ స్క్రీన్ ఎక్కువ అపరిశుభ్రంగా ఉంటుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఫోన్ మాట్లాడేటప్పుడు, మొబైల్‌ను తాకిన చేతులతోనే ముఖాన్ని తడుముకోవడం వల్ల ఈ క్రిములు ముఖం పైకి చేరి మొటిమలకు కారణమవుతాయి. ఈ సమస్య దరిచేరకుండా.. ఫోన్ స్క్రీన్‌ను ఎప్పటికప్పుడు శానిటైజర్‌తో శుభ్రం చేసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు

✦ చేతుల్ని పదే పదే ముఖానికి తాకించే అలవాటు కొంతమందికి ఉంటుంది. ఫలితంగా చేతులకున్న నక్రిములు, మురికి ముఖం పైకి చేరి మొటిమలకు కారణమవుతాయి. అందుకే ముఖం కడుక్కునేటప్పుడు తప్ప అసలు చేతుల్ని ముఖానికి తాకించకుండా జాగ్రత్తపడమంటున్నారు నిపుణులు.



✦ రోజూ వాడే క్రమంలో మన చర్మం, జుట్టు కుదుళ్లలో ఉన్న జిడ్డు దిండు కవర్ల పైకి చేరుతుంది. అది వాతావరణంలోని దుమ్మును ఆకర్షిస్తుంది. ఈ అపరిశుభ్రమైన దిండ్లనే వారాల తరబడి వాడడం, ఇతరులు వీటిని ఉపయోగించడం వల్ల ముఖంపై మొటిమ లొస్తాయి. కాబట్టి వారానికోసారైనా దిండ్ల కవర్లను మార్చుకోవడం, ఎవరి దిండు వారే వాడుకోవడం మంచిదం టున్నారు నిపుణులు.

✦ మొటిమల బెడద లేని వారు. రోజువారీ తీసుకునే ఆహారం విషయంలోనూ కచ్చితంగా వ్యవహరిస్తారట. ఈ నక్రమంలో కాయగూరలు, ఆలివ్ నూనె, తృన ధాన్యాలు, తక్కువ మొత్తంలో మాంసం వంటివి తీసుకుంటారట! వీటి ద్వారా చర్మానికి కావాల్సిన పోషకాలన్నీ అందుతాయంటున్నారు నిపుణులు.

✦. అధిక బరువూ మొటిమల సమస్యకు దారితీస్తుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వీరి శరీరంలో ఆండ్రోజెన్లు, ఇన్సులిన్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. ఇవి మొటిమలు రావడానికి కారణమవుతాయి. కాబట్టి బరువును అదుపులో ఉంచుకోవడం వల్ల ఆరోగ్యమే కాదు అందం కూడా.

# క్షమించే గుణం ఉండాలి



**తెలిసో, తెలియకో మన వల్ల ఇతరులు, ఇతరులు వల్ల మనం 'హర్ట్' అయ్యే అవకాశాలు చాలానే ఉంటాయి. అలాగని ఒకసారి 'హర్ట్' అయ్యాం అని ఆ బంధాన్నే తెంచేసుకోలేం కదా.. ఇలాంటప్పుడే పశ్చాత్తాపంతో నిజాయితీగా క్షమాపణ అడగగలిగితే అటు బంధం వీగిపోకుండా ఉంటుంది. ఇటు మనసులోని భారమూ దిగినట్లవుతుంది.**

అయితే క్షమించమని అడగడం మన చేతులోనే ఉంది కాబట్టి, ఎంత పెద్ద పొరపాటైనా చేసేయొచ్చు. తర్వాత సింపుల్‌గా సారీ అంటే సరిపోతుందనుకుంటే అది మన మూర్ఖత్వమే అవుతుంది. క్షమించమని అడగమంటే జస్ట్ సారీ చెప్పి వెళ్లిపోవడం కాదు. క్షమాపణ కోరడంలోనూ వివిధ దశలుంటాయి. మనం చేసే తప్పు తీవ్రతపై అవి ఆధారపడి ఉంటాయి.

◆ ముందుగా చేసిన పొరపాటుకు మనం ఫీలవుతున్నా మన్న భావన ఎదుటివారికి తెలిసేలా సారీ చెప్పాలి.

◆. రెండో దశలో జరిగిన పొరపాటుకు మనదే బాధ్యత అని తెలియజేయడం ముఖ్యం. ఇంకోసారి ఈ పొరపాటు జరగన్వివమనే హామీ మన మాటల ద్వారా వారికి అర్థం కావాలి.

◆. మూడో దశలో.. మనం చేసిన పొరపాటు ఏ పరిస్థితుల్లో జరిగిందో వారికి వివరించే ప్రయత్నం చేయాలి. ఈ సందర్భంలో జరిగిన దాంట్లో మన తప్పు లేదని చెప్పే ప్రయత్నం చేయకూడదు. మన తప్పును ఒప్పుకుంటూనే దానికి దారితీసిన కారణాలను వివరించాలి.

◆. ఇవి మూడూ చేసిన తర్వాత వారిని క్షమాపణ అడగగలిగితే వారు తప్పక క్షమిస్తారు. ◆ ఆ తర్వాత దశలో మనం చేసిన తప్పును ఒప్పుకుంటున్నామన్న భావనను వీలైతే స్పర్శ ద్వారా తెలియజేయాలి. చేతులు పట్టుకోవడం, మరీ దగ్గరివారైతే కౌగిలించుకోవడం ద్వారా మన మనసులోని భావాలను వ్యక్తం చేయచ్చు. పొరపాటు చేసినప్పుడు ఎదుటివారిని క్షమాభిక్ష అడగడమే కాదు.

ఎదుటివారు క్షమాపణ చెప్పినప్పుడు వారిని మన్నించగలిగే మనస్తత్వమూ ఉండాలి. వాళ్ల తప్పులను క్షమించడం వాళ్లకెంత అవసరమో మనకూ అంతే అవసరం. లేకపోతే దానికి సంబంధించిన ఆలోచనలు మన మనసులో ఉండిపోతాయి. వాళ్లు చెప్పే కారణాలు నిజాయతీగా అనిపిస్తే మనసారా వాళ్లను క్షమించండి. మిమ్మల్ని మీరు వాళ్ల పరిస్థితిలో ఊహించుకొని ఆలోచించండి. ఓసారి క్షమించిన తర్వాత మళ్లీ వారి తప్పును గుర్తు చేసుకోకండి.

# బాధ్యతల నడుమ భగవద్భక్తి

ఆధ్యాత్మికం



ఒకసారి రామకృష్ణ పరమహంస వద్దకు ఉన్నతోద్యోగి అయిన ఓ గృహస్థ భక్తుడు వచ్చాడు. అతడు గురువర్యా! నాకు కార్యాలయ ఒత్తిళ్ళ, కుటుంబ బాధ్యతలు పెరిగిపోయాయి. ఆధ్యాత్మిక సాధన కొనసాగించలేకపోతున్నాను. సంసార కర్తవ్యం నిర్వర్తిస్తున్నప్పుడు భగవంతుడిపై ధ్యాస ఉండటం లేదు. ఆధ్యాత్మిక కార్యకలాపాల కారణంగా ఇంటి విషయాల్లో సరైన నిర్ణయాలు తీసుకోలేక పోతున్నాను. రెంటికీ సమన్వయం కుదర్చటం ఎలా? అనడిగాడు. అది విన్న రామకృష్ణ పరమహంస 'నాయనా! అదంత కష్టమైనదేం కాదు. మనసులో దేనికెంత చోటు ఇవ్వాలో తెలిస్తే.. అయోమయం, అలజడులు ఉండవు. ఉదాహరణకు వడ్లు దంచే స్త్రీలనే చూడు. ధాన్యం దంచుతుంటారు. రోట్లో గింజల్ని కదిలిస్తుంటారు. నలిగిన గింజల్ని పైకి తోడుతుంటారు. మరోవైపు పక్కన్ను చంటిబిడ్డని లాలిస్తుంటారు. అదే సమయంలో అటుగా వచ్చిన కొనుగోలుదారుల తో బేరసారాలు సాగిస్తుంటారు. ఇన్ని పనులు చేస్తున్నా రోకలి పోటుకు చేయి ఎక్కడ నలిగి పోతుం దోనని మనసును ముప్పావు శాతం వేళ్ల మీద ఉంచుతారు. అలాగే గృహస్థులు నాలుగోవంతు మనసుతో సంసార విధులు నిర్వహించాలి. మిగిలిన మూడొంతులూ భగవంతుడి మీదుంచాలి అంటూ హితవు పలికారు.

# సులువుగా చేసేయొచ్చు !



**కజ్జికాయలు పేరు ఒకటే కానీ..** అందులో స్టఫింగ్‌ను బట్టి.. రకరకాల రుచులను ఆస్వాదిస్తాం. వీటి కోసం ఒక అచ్చు ఉండటం తెలిసిందే. సాంకేతికత పెరిగాక. వేగంగా, తేలిగ్గా చేసే డంప్లింగ్ మేకర్‌లను రూపొందిస్తున్నారు. మనకు అనుకూలంగా అనిపించేది కొనుక్కుంటే సరిపోతుంది. ఇవి ప్లాస్టిక్‌తో తయారైనందున తుప్పు పట్టవు. ఈ పరికరం ఉంటే పని సులువైపోతుంది. ఇందులో చిన్న రొట్టెను, దాని మధ్యలో స్టఫింగ్‌ను ఉంచితే చక్కటి ఆకృతిలో కజ్జికాయ సిద్ధమవుతుంది. అన్నీ అయ్యాక కాగుతున్న నూనెలో వేయించుకోవాలి.

# సూపర్-8లో ఇంగ్లండ్ విక్టరీ





## 8 వికెట్ల తేడాతో ఘన విజయం

## టి 20లో ఆతిథ్య విండీస్‌కు గట్టి షాక్

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 సూపర్-8 స్టేజ్ 2లో తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయంతో శుభారంభం చేసింది. ఆతిథ్య వెస్టిండీస్‌ను కోలుకోలేని దెబ్బతీసింది. విండీస్ నిర్దేశించిన 181 పరుగుల భారీ లక్ష్యాన్ని 2 వికెట్లు కోల్పోయి 17.3 ఓవర్లలోనే ఊదిపారేసిన ఇంగ్లండ్ జట్టు గ్రాండ్ విక్టరీ కొట్టింది. సెయింట్ లూసియా వేదికగా వెస్టిండీస్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ సూపర్-8లో తొలి విజయాన్ని నమోదు చేసింది. 181 పరుగుల భారీ లక్ష్య ఛేదనను డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ ఘనంగా ఆరంభించింది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ ఆరంభం నుండే బౌండరీలతో విరుచుకుపడ్డాడు.

మరోవైపు బట్లర్ భారీ షాట్లకు పోకుండా కాసేపు సాల్ట్‌కు సహకారం అందించాడు. 7.4 ఓవర్ల వద్ద బట్లర్ ఎల్‌బీడబ్ల్యూగా ఔటయ్యాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 67 పరుగులు జోడించారు. సాల్ట్ 47 బంతుల్లో 87 పరుగులు, 7 ఫోర్లు, 5 సిక్స్‌లతో ధనాధనమనిపించాడు. అలాగే జాని బెయిర్ స్టో 26 బంతుల్లో 48 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో నాటౌట్‌గా మెరుపు ఇన్నింగ్స్‌తో అదరగొట్టారు. బట్లర్ 22 బంతుల్లో 25 పరుగులు, 2 ఫోర్లు చేశాడు. ఇక వన్‌డౌన్‌లో వచ్చిన మొయిన్ అలీ 10 బంతుల్లో 13 పరుగులు, 2 ఫోర్లు కొట్టి ఫర్వాలేదనిపించినా, విండీస్ బౌలర్ చేతిలో అతడు పెవిలియన్ చేరాడు. అప్పటికి ఇంగ్లండ్ 10.1 ఓవర్లకు 84/2తో ఉంది. ఆ సమయంలో క్రీజులోకి వచ్చిన బెయిర్ స్టో, సాల్ట్‌తో కలిసి స్కోరు బోర్డునుపరుగులు పెట్టించాడు బెయిర్ స్టో, సాల్ట్‌కు సహకారం అందిస్తూ బౌండరీల మోత మోగించాడు. అటు 16 ఓవర్లలో సాల్ట్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. రోమిరాయో షెపర్డ్ వేసిన ఆ ఓవర్లో సాల్ 4, 6, 4, 6, 6, 4 తో 30 పరుగులు పిండుకున్నాడు. దీంతో సమీకరణం 24 బంతుల్లో 10 పరుగలుగా మారింది. ఒక్క ఓవర్‌తోనే మ్యాచ్ స్వరూపం మారిపోయింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్, రస్సెల్ చెరో ఒక వికెట్ తీసుకున్నారు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. జాన్సన్ ఛార్లెస్ 34 బంతుల్లో 38 పరుగులు. 4 ఫోర్లు, 1 సిక్స్, రోవ్‌మాన్ పావెల్ 17 బంతుల్లో 36 పరుగులు, 5 సిక్స్‌లు, నిక్లోస్ పూరన్ 32 బంతుల్లో 36 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్, బ్రాండన్ కింగ్ 13 బంతుల్లో 23 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, షర్ఫేన్ రూథర్‌ఫర్డ్ 15 బంతుల్లో 28 పరుగులు, 1 ఫోర్లు, 2 సిక్సులు చేసి రాణించడంతో 4 వికెట్ల నష్టానికి 20 ఓవర్లలో 180 పరుగులు చేసింది. అయితే విండీస్‌కు దక్కిన ఆరంభం చూస్తే, స్కోర్ 200 దాటేలా కనిపించింది. విండీస్ 10 ఓవర్లకు 82/0తో పటిష్టంగా నిలిచింది. కానీ ఆ తర్వాత ఇంగ్లండ్ పుంజుకుంది. కట్టుదిట్టంగా బంతులేస్తూ విండీస్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్, జోఫ్రా ఆర్చర్, మొయిన్ అలీ, లియామ్ లివింగ్ స్టోన్ తలో వికెట్ దక్కించుకున్నారు.



# భారత్ టెస్ట్ సిరీస్, టి20లు ఖరారు

## మూడు దేశాలతో మ్యాచ్‌లు

## అక్టోబరు 12న హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో ఢీ

## టీమిండియా హోమ్ సీజన్ షెడ్యూల్ విడుదల

**ఢిల్లీ:** వివిధ దేశాలతో స్వదేశంలో టీమిండియా ఆడే మ్యాచ్‌లు ఖరారయ్యాయి. ప్రస్తుత 2024-25 సంవత్సరానికి సంబంధించి టీమిండియా స్వదేశంలో 3 దేశాలతో మ్యాచ్‌లు ఆడనుంది. వీటిల్లో బంగ్లాదేశ్‌తో అక్టోబరు 12న మూడో టీ 20 హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరగనుంది. ఈ మేరకు వీటికి సంబంధించిన షెడ్యూల్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు గురువారం విడుదల చేసింది. ఈ అంతర్జాతీయ హోమ్ సీజన్ ఈ ఏడాది సెప్టెంబరు నుండి ప్రారంభం కానుంది. ఈ సీజనులో బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లతో టీమిండియా తలపడనుంది. బంగ్లాదేశ్‌తో 2 టెస్టులు, 3 టీ 20లు ఆడనుంది.

తొలి టెస్టు సెప్టెంబరు 19 నుండి 23 వరకూ చెన్నైలో, రెండో టెస్టు 27వ తేదీ నుండి అక్టోబరు 1వ తేదీ వరకూ కాన్పూర్‌లో, తొలి టీ 20 అక్టోబరు 6న ధర్మశాలలో, రెంటో టీ 20 9న ఢిల్లీలో, మూడో టీ 20 అక్టోబరు 12వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్నాయి. అలాగే న్యూజిలాండ్ సిరీస్ కింద 3 టెస్టులు జరుగుతాయి. తొలి టెస్టు అక్టోబరు 16 నుండి 20 వరకూ బెంగుళూరులో, రెండో టెస్టు 24 నుండి 28 వరకూ పుణెలో, మూడో టెస్టు నవంబరు 1వ తేదీ నుండి 5వ తేదీ వరకూ ముంబయిలో నిర్వహిస్తారు. ఇక ఇంగ్లండ్ సిరీస్‌లో భాగంగా 5 టీ 20లు, 3 వన్డేలు జరగనున్నాయి. తొలి టీ20 2025 జనవరి 22న చెన్నైలో, రెండో టీ 20 25న కోల్‌కతాలో, మూడో టీ 20 28న రాజ్‌కోట్‌లో, నాలుగో టీ 20 31న పుణెలో, ఐదో టీ 20 ఫిబ్రవరి 2న ముంబయిలో జరుగుతాయి. ఇక తొలి వన్డే ఫిబ్రరి 6న నాగపూర్‌లో, రెండో వన్డే 9న కటక్‌లో, మూడో వన్డే 12న అహ్మదాబాద్‌లో జరుగనున్నాయి. ఈ షెడ్యూల్‌లో అన్ని టెస్ట్ మ్యాచ్‌లు ఉదయం 9.30 గంటలకు, వన్డేలు మధ్యాహ్నం 1.30 గంటలకు, టీ 20లు రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతాయి.

# యూరో కప్‌లో రోనాల్డో తొలి విజయం

**ఢిల్లీ:** యూరో కప్-2024లో ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో దిగ్గజ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రోనాల్డో జట్టు బోణీ కొట్టింది. గ్రూప్-ఎఫ్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో పోర్చుగల్ జట్టు చెక్ రిపబ్లిక్‌పై 2-1 గోల్స్ తేడాతో విజయం సాధించింది. అద్యాంతం ఆసక్తికరంగా సాగిన ఈ మ్యాచ్‌లో తొలి అర్ధ భాగంలో ఇరు జట్లు ఒక్క గోల్ కూడా



సాదించలేదు. ద్వితీయార్థంలో తొలుత చెక్ రిపబ్లిక్‌కు చెందిన లుకాస్ ప్రొవోద్ 62 నిముషాలు, ఆ తర్వాత పోర్చుగల్‌కు చెందిన రాబిన్ హ్రెనాక్ 69 నిముషాల సమయంలో గోల్స్ చేయడంతో స్కోర్లు సమం అయ్యాయి. అయితే నిర్ణీత సమయం ముగిశాక 92వ నిముషంలో ఫ్రాన్సిస్కో అద్భుతమైన గోల్ చేయడంతో పోర్చుగల్ 2-1 తేడాతో విజయం సాధించింది. కాగా చెక్ రిపబ్లిక్‌తో మ్యాచ్‌లో బరిలోకి దిగడం ద్వారా పోర్చుగల్ స్టార్ ఆటగాడు క్రిస్టియానో రోనాల్డో చరిత్ర సృష్టించాడు. రోనాల్డో ఆరు యూరో కప్‌లు ఆడిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. రోనాల్డో 2004, 2008, 2012, 2016, 2020, 2024 ఎడిషన్లలో పాల్గొన్నాడు. రోనాల్డో తర్వాత క్రొయేషియా ఆటగాడు లూకా మోడ్రిక్, పోర్చుగల్ ఆటగాడు పెపె అత్యధికంగా ఐదు యూరో కప్‌లు ఆడాడు.



# స్విమ్మింగ్ రేస్‌లో స్మిత్ ప్రపంచ రికార్డు

**ఢిల్లీ:** అమెరిక్ స్విమ్మర్ రేగన్ స్మిత్ ప్రపంచ రికార్డు సృష్టించింది. యూఎస్ ఒలింపిక్స్ ట్రయల్స్‌లో భాగంగా జరిగిన ఈవెంట్‌లో 22 ఏండ్ల మహిళా స్విమ్మర్ రేగన్ 57.13 సెకన్లలోనే గమ్యాన్ని చేరుకుంది. తద్వారా ఏడాది క్రితం ఆస్ట్రేలియా స్విమ్మర్ కైలీ మెకెకియోన్ నెలకొల్పిన 57.33 సెకన్ల ప్రపంచ రికార్డు కనుమరుగైంది.

# జింబాబ్వే టూర్‌కు యువ ఆటగాళ్లు



**ఢిల్లీ:** త్వరలో జరగబోయే జింబాబ్వే టూర్‌కు టీమిండియా జట్టులో యువ ఆటగాళ్లకు స్థానం కల్పించింది. వీరిలో అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, మయాంక్ యాదవ్, హర్షిత్ రాణా, నితీష్‌రెడ్డి, విజయ్‌కుమార్ వైషాక్, యశ్ దయాల్, వెంకటేశ్ అయ్యర్ ఈ జట్టులో ఉన్నారు.

ఈ జింబాబ్వే టూర్‌లో భాగంగా భారత్ మొత్తం 5 టీ 20 మ్యాచ్‌లు ఆడుతుంది. జూలై 6వ తేదీ నుండి 14వ తేదీ వరకూ ఈ సిరీస్ జరుగుతుంది. మొత్తం 5 టీ20లు హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో నిర్వహించనున్నారు.

ఈ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ లేదా రాహుల్‌లో ఒకరు కెప్టెన్సీ చేసే అవకాశం ఉంది. 8 ఏళ్ల తర్వాత జింబాబ్వేలో భారత్ పర్యటించడం ఇదే తొలిసారి. చివరి సారిగా 2016లో సిరీస్ ఆడింది. ఇందులో భారత్ 2-0 తేడాతో సిరీస్‌ను గెలిచింది. ప్రస్తుతం జరుగుతున్న ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024 తర్వాత టీమిండియాలోని సీనియర్ ప్లేయర్లు విశ్రాంతి తీసుకోనున్న నేపథ్యంలో జింబాబ్వేతో జరిగే మ్యాచ్‌లో ఈ యూత్‌తో కూడిన టీమిండియా పాల్గొననుంది. వీరంతా ఇటీవల జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024లో అదరగొట్టారు.

దీంతో ఈ యువ క్రికెటర్లకు సెలక్టర్లు జాతీయ జట్టులో స్థానం కల్పిస్తున్నారు. కాగా టీమిండియా ప్రస్తుతం టీ 20 వరల్డ్ కప్ ఆడుతూ బిజీగా ఉంది. ఈ మెగా లీగ్ తర్వాత భారత్ క్రికెట్ జట్టు జింబాబ్వేలో అడుగు పెట్టనుంది.

# వాణిజ్యం

## ఆటోమొబైల్ పరిశ్రమ రూ.10.22 లక్షల కోట్లు

**ముంబై, జూన్ 20:** ఆర్థిక సంవత్సరం 2024లో భారత ఆటోమొబైల్ పరిశ్రమ 19శాతం వృద్ధి చెంది రూ.10.22 లక్షల కోట్లకు చేరుకుందని ఒక నివేదిక తెలిపింది. కన్సల్టింగ్ సంస్థ ప్రైమస్ పార్ట్‌నర్స్ డేటా ప్రకారం, యువి (యుటిలిటీ), ఎస్‌యువి (స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్) సెగ్మెంట్‌లో బలమైన వృద్ధి కారణంగా ఎఫ్‌వై 24లో వాహన పరిశ్రమ ఆదాయం పెరిగింది. ఈ రెండు విభాగాల్లో గత యేడాదితో పోలిస్తే వాల్యూమ్ 23శాతం, ధర 16 శాతం పెరగ్గా, మొత్తం విలువ 39శాతం పెరిగిందని నివేదిక పేర్కొంది. చాలా మంది వినియోగదారుల హైబ్రిడ్, ఆటోమేటిక్‌కు మారడం, సన్‌రూఫ్‌కు ఆదరణ, ఎలక్ట్రిక్ వాహనాలకు మారడం వల్ల ఈ సెగ్మెంట్‌లో ధర పెరిగింది. యువి, ఎస్‌యువి విభాగాలు చాలా మంది భారతీయ వినియోగదారులకు మొదటి ప్రాధాన్య ఎంపికగా మారుతున్నాయి.



ఇవే సెగ్మెంట్లలో అధిక, ఖరీదైన మోడళ్లను కూడా ఇష్టపడుతున్నారు. దీంతో డిమాండ్ మేరకు వాహనాల సగటు ధర పెరుగుతోందని నివేదిక పేర్కొంది. మరోవైపు ప్యాసింజర్ వెహికల్ విభాగంలో స్వల్పంగా ధర పెరుగుదల కారణంగా పరిమాణంలో 9శాతం క్షీణత కనిపించింది. ఫలితంగా మొత్తం విలువలో 4శాతం తగ్గింది. నివేదిక ప్రకారం, ద్విచక్ర వాహనాల విభాగంలో, భారతదేశం పరిమాణంలో 10శాతం, విలువలో 13శాతం పెరిగింది. త్రీ వీలర్ సెగ్మెంట్ పరిమాణంలో 16శాతం, విలువలో 24శాతం పెరిగింది. వాణిజ్య వాహనాల విభాగం పరిమాణంలో 3శాతం, విలువలో 7శాతం పెరిగింది. రిజిస్టర్డ్ వాహనాల విషయంలో చైనా, అమెరికా తర్వాత భారత్ మూడో స్థానంలో ఉండగా, విలువ పరంగా జపాన్, జర్మనీ వంటి దేశాల కంటే వెనుకబడి ఉందని నివేదిక పేర్కొంది. అలాగే అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారత్‌లో వాహనాల సగటు ధర ఎక్కువగా ఉంది.

# సుజ్లాన్ షేరు అప్పర్ సర్క్యూట్‌లో లాక్..

**ముంబై, జూన్ 20:** రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో చాలా మంది ఇన్వెస్టర్ల ప్రియమైన స్టాక్ సుజ్లాన్. చాలా కాలంగా ఈ కంపెనీ షేర్లలో ర్యాలీ కొన సాగుతోంది. తాజాగా గురువారం కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్‌కి చేయడం మరోసారి మార్కెట్లో అందరి దృష్టి కంపెనీ షేర్లపై పడింది. కొంత కాలం తర్వాత కంపెనీ షేరు ధర రూ.50 మార్క్‌ను అధిగమించింది. ఈ పెరుగుదలలో కంపెనీ మార్కెట్ విలువ రూ.70వేల కోట్లకు చేరుకుంది. 2024 ప్రారంభం నుంచి ఇప్పటి వరకు స్టాక్ దాదాపు 35శాతం పెరుగుదలను నమోదు చేసింది. అలాగే గత నెలలో స్టాక్ తన ఇన్వెస్టర్లకు 18శాతం రాబడిని అందించింది. మేలో మ్యూచువల్ ఫండ్ సంస్థలు సుజ్లాన్ కంపెనీకి చెందిన కోటి కంటే ఎక్కువ ఈక్విటీ షేర్లను కొనుగోలు చేశాయి. ఆసక్తికరంగా స్టాక్ పెట్టుబడిదారులకు రెండంకెల రాబడిని అందించింది. మే



2024 నాటికి కంపెనీలో మ్యూచువల్ ఫండ్స్ రూ.2,172 కోట్ల విలువైన కంపెనీలో వాటాను కలిగఇవ ఉన్నాయి. గ్రీన్ ఎనర్జీని పెంచడానికి కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలతో దలాల్ స్ట్రీట్‌లోని హాట్ ఇన్వెస్ట్‌మెంట్ థీమ్‌లలో పునరుత్పాదక ఇంధన కంపెనీలు ఆకర్షణీయంగా మారాయి. 2030 నాటికి 500 జిడబ్ల్యూ పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని సాధించాలనే ప్రభుత్వ లక్ష్యం ఈ పరిశ్రమ పట్ల మార్కెట్‌ను సానుకూలంగా మార్చింది. భారతదేశ పునరుత్పాదక ఇంధన రంగం రూ.20.8 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించనుందని కొన్ని నివేదికలు తెలిపాయి. సుజ్లాన్ ఎనర్జీ షేర్లు ఇంట్రాడేలో 5శాతం అప్పర్ సర్క్యూట్ ధర రూ.51.34కి చేరి లాక్ అయ్యాయి.

# ప్రధాని మోడీ 3.0 బడ్జెట్ ప్లాన్!

**న్యూఢిల్లీ, జూన్ 20:** ఇటీవల కేంద్రంలో కొలువుతీరిన కొత్త ప్రభుత్వం 2024-25 బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఇప్పుడు ప్రజలందరి దృష్టి త్వరలో ప్రవేశ పెట్టనున్న బడ్జెట్ మీదనే ఉన్నాయి. కాబట్టి త్వరలో నిర్మలా సీతారామన్ పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 2024-25 బడ్జెట్ పేద ప్రజలకు, వేతన జీవులకు ఊరట కల్పించనున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. సంవత్సరానికి రూ.15 లక్షల నుంచి రూ.17 లక్షల మధ్య సంపాదించే వ్యక్తులకు ఆదాయ పన్ను రేట్లను తగ్గించనున్నట్లు సమాచారం. మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించడానికి కేంద్రం ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. కొత్త పన్ను విధానంలో రూ.3 లక్షల వరకు ఎలాంటి టాక్స్ ఉండదని తెలుస్తోంది. రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు 5 శాతం పన్ను ఉంటుందని తెలిసింది. అయితే ఈ పన్ను మినహాయింపు రూ.5 లక్షల వరకు ఉంటే



బాగుంటుందని, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ వచ్చే నెలలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. రాబోయే బడ్జెట్ మోడీ 3.0 ప్రభుత్వ ఆర్థిక ఎజెండాను వివరిస్తుంది. సంకీర్ణ ప్రభుత్వ కట్టుబాట్లకు తగిన విధంగా వనరులను పొందుతూనే సీతారామన్ ద్రవ్యోల్బణం పెరగకుండా వృద్ధిని ప్రేరేపించాల్సిన అవసరం ఉంది. ఈ ఎజెండా భారతదేశాన్ని 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడం, 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్నారు. వ్యవసాయ సవాళ్లను పరిష్కరించడం, ఉద్యోగాల కల్పన, మూలధన వ్యయాలను నిలబెట్టుకోవడం, ఆర్థిక ఏకీకరణను కొనసాగించడానికి ఆదాయ వృద్ధిని పెంచడం రాబోయే బడ్జెట్‌లో కీలక అంశాలుగా ఉన్నాయి. మొత్తం మీద ఓ వైపు ప్రజలకు అనుకూలమైన విధి విధానాలను రూపొందించడమే కాకుండా, 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా అడుగులు వేయనున్నారు.

# ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒకు సెబి గ్రీన్ సిగ్నల్..



**న్యూఢిల్లీ, జూన్ 20:** విద్యుత్తు ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒకు సెబి ఆమోదం తెలిపింది. డిసెంబర్‌లో ఈ కంపెనీ పబ్లిక్ ఇష్యూ కోసం ప్రాథమిక పత్రాలు సమర్పించింది. సెబి నుంచి ఐపిఒ కోసం అనుమతి పొందిన తొలి ఈవీ స్టార్టప్ ఇదే కావడం విశేషం. ఐపిఒ ద్వారా మొత్తం రూ.7,250 కోట్లు సమీకరించాలని ఓలా ఎలక్ట్రిక్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. కొత్త షేర్ల జారీ ద్వారా రూ.5,500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ కింద 9,52 కోట్ల షేర్లను విక్రయించనుంది. ఓలా ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు భవీశ్ అగర్వాల్ 47.3 మిలియన్ షేర్లను, సంస్థ ప్రారంభంలో పెట్టుబడులు పెటివ్టన ఆల్ఫావేవ్, ఆల్పైన్, మ్యాట్రిక్‌నస 47.89 మిలియన్ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయించను న్నారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను మూలధన వ్యయం, రుణ చెల్లింపులు, పరిశోధన-అభివృద్ధి సహా కంపెనీ విస్తరణ, సాధారణ కార్పొరేట్ అవసరాలకు

# ఏఐ కంపెనీని స్థాపించిన చాట్‌జిపిటి కోఫౌండర్

**న్యూఢిల్లీ, జూన్ 20:** ఓపెన్‌ఏఐ ఆధ్వర్యంలోని చాట్‌జిపిటి సహ వ్యవస్థాపకుడు, మాజీ చీఫ్ సైంటిస్ట్ ఇల్యా సబ్‌స్కేవర్ కొత్త ఏఐ కంపెనీని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'జనరేటివ్ ఏఐకు భవిష్యత్తులో భారీ డిమాండ్ ఉంటుంది. కొన్ని పెద్ద కంపెనీలే ఈ రంగంలో ఆధిపత్యం చలాయిస్తున్నాయి. నేను స్థాపించిన కొత్త కంపెనీ 'సేఫ్ సూపర్ ఇంటెలిజెన్స్' సురక్షితమైన ఏఐ వాతావరణాన్ని సృష్టిస్తుంది. అమెరికాలోని పాలో ఆల్టో, టెల్ అవీవ్‌ల్లో సంస్థ కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాం. మా వ్యాపారనమూనా సేఫ్టీ, సెక్యూరిటీ, పురోగతి వంటి కీలక అంశాలపై ఆధారపడుతుంది' అన్నారు. గత యేడాది నవంబర్‌లో ఓపెన్‌ఏఐ సిఇఒ సామ్ ఆల్ట్‌మాన్‌తో పాటు సట్స్‌కేవర్‌ను కూడా ఉద్యోగం నుంచి తొలగించారు. సామ్ ను తొలగిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత ఆయన మైక్రోసాఫ్ట్‌తో చర్చలు జరిపారు. కానీ నాటకీయ పరిణామాల తర్వాత తిరిగి ఓపెన్‌ఏఐలోని కొనసాగుతున్నట్లు ప్రకటనలు వెలువడ్డాయి. కానీ సామ్‌తో పాటు ఉద్యోగం నుంచి తొలగించబడిన సట్స్‌కేవర్‌ను తిరిగి బోర్డులో చేర్చుకోలేదు. దాంతో ఆయన కొత్త కంపెనీ పనులు ప్రారంభించారు. ఇటీవల



అందుకు సంబంధించిన ప్రకటన చేశారు. సట్‌స్కేవర్‌తో పాటు మాజీ ఓపెన్‌ఏఐ సైంటిస్ట్ డేనియల్ లెవీ, 'క్యూ' కంపెనీ సహ వ్యవస్థాపకుడు, ఆపిల్‌లో మాజీ ఏఐ లీడ్‌గా వ్యవహరించిన డేనియల్ గ్రాస్ సేఫ్ సూపర్ ఇంటెలిజెన్స్ కో-ఫౌండర్‌లుగా చేరారు.

# లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, జూన్ 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల పరుగు కొనసాగుతోంది. తీవ్ర ఒడుదుడుకులు ఉన్నప్పటికీ వరుసగా ఆరో రోజూ సెన్సెక్స్ లాభాలను దక్కించుకుంది. క్రితం సెషన్‌లో గరిష్టాల నుంచి వెనక్కి వచ్చిన నిఫ్టీ గురువారం మళ్లీ పుంజుకుంది. ఉదయం సూచీలు ఉత్సాహంగానే ప్రారంభమైనప్పటికీ, దేశీయంగా, అంతర్జాతీయంగా మార్కెట్‌పై ప్రభావం చూపే పరిమాణాలు పెద్దగా లేకపోవడంతో ఆ తర్వాత ట్రేడింగ్‌ను స్తబ్దుగా సాగించాయి. చివరికి సెన్సెక్స్ 141.34 పాయింట్లు పెరిగి 77,478.93 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 51 పాయింట్లు పెరిగి 23,567 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.64 వద్ద ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. ప్రభుత్వ రంగ



బ్యాంకింగ్, ఆటోమొబైల్, ఫార్మా రంగాల్లో అమ్మకాలు జరగ్గా, మెటల్, కేపిటల్ గూడ్స్, రియాల్టీ, చమురు రంగ షేర్లలో కొనుగోళ్లు జరిగాయి. నిఫ్టీలో గ్రాసిమ్ఇండియా, హిండాల్కో, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, భారత్ పెట్రోలియం వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హీరోమోటార్స్, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.